UNIVERSAL LIBRARY
OU_206082
UNIVERSAL LIBRARY

కలాభివర్ధనీ గ్రంథమాల. ౪

# పాణిగృహీతా శ్రవణానంద శృంఖల.

భారతి బుక్ డిపో,
బుక్ సెల్లర్స్ & పబ్లిషర్స్,
మార్కెట్ వీధి,
సికింద్రాబాద్, దక్కన్.

ఇది

శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి ప్రణీతము.

మొదటి కూర్పు.

ఆర్షపుస్తకాలయము,

రాజమహేంద్రవరము.
రా య వ ర ము.

శ్రీ భారతీతిలక ముద్రాక్షరశాల యందు నల్లమిల్లి సత్తిరెడ్డి గారిచే
ముద్రింపబడి గ్రంథకర్త గారిచే బ్రకటింపబడెను.

౧౯౧౩.

[కాపీరయిట్] వెల రు ౦-౧౨-౦ లు

శ్రీరస్తు.

అద్వితీయ వైద్య విద్యా విశారదులు

ఆంధ్రభాషాభిమానులు

సన్మిత్ర సత్తములును

శ్రీమద్యోగ మార్గ ప్రతిష్ఠాపనాచార్యోభయ వేదాంత ప్రవర్తకులు

నగు

శ్రీమాన్

# అంగర వేంకటాచార్యులు

అయ్యవార్లం గారికి

గౌరవ పూర్వకముగ

నీ గ్రంథము

సంకితము సేయుచున్నాడను.

ఇట్లు,

గ్రంథకర్త.

రాజమహేంద్రవరము.

# పీఠిక.

జ్ఞానాభివృద్ధికి విమర్శనము లత్యావశ్యకములు. విమర్శ గ్రంథము లనేకము లున్నయపుడే భాషాభివృద్ధి యైనదని చెప్పనొప్పును. ప్రసంగము వచ్చినపుడు మాత్రమే దోషాదోషములను దెలుపు టీకలకంటె విమర్శ గ్రంథములు విద్యార్థుల కధిక జ్ఞానప్రదములగును.

నేను పీఠికాపురమున రామకృష్ణుల తోడ విద్య నభ్యసించునపుడు నచటివారితో నీ పాణిగృహీతా శ్రవణానందముల ప్రసక్తి రాఁ దొడఁగ నంతఁ జదివి యన్నివిధముల భ్రష్టములై యుండుటచే వానిపై నే నీ విమర్శ గ్రంథమును ౬-౯-౧౯౧౧ తేదీ రాత్రి ౮ గంటలకు వ్రాయనారంభించితి. కాని గ్రంథనామ విమర్శనవఱకు మాత్రము వ్రాసి యప్పటికి నాపు చేసితిని. వ్రాసినంత వఱకు నొక బందరు వాస్తవ్యునకు వినిపింపఁ గలిగితి. ఇది యంతయుఁ బిఠాపురమున జరిగినది. పిదప నేను స్వగ్రామమునకు వచ్చి బహుళవ్యాపార ప్రవృత్తుఁడను గావలసి వచ్చుటచే ౨౦-౪-౧౯౧౨ వ తేదీ రాత్రి ౯ గంటల వఱకు మఱలఁ బ్రారంభింప వీలు కాదయ్యె. తరువాత స్వల్పాటంకములు గలుగుచున్నను సమయ మైనప్పుడెల్ల శ్రద్ధ వహించి ౨౪-౬-౧౯౧౨ వ తేదీ రాత్రి ౧౧ గంటలకు ముగింపఁ గలిగితిని.

కాని యది నేటి వఱకును బ్రకటింప వీలు పడదయ్యె. కొందఱు మిత్రులు బలవంత పెట్టుటచే నేటికి దైవానుగ్రహమున నీ గ్రంథమును బ్రకటింపఁ గలిగితిని.

## తిరుపతి వేంకట కవుల జాబు.

ఈ గ్రంథము ప్రకటన పత్రికలను మేము కవితా పత్రికలోఁ బ్రచురము చేయించితిమి. ఆ పత్రికల నరసి వేంకటశాస్త్రిగారు మాకీ క్రింది జాబు వ్రాసినారు.

"తేది. 28-2-1936.

అయ్యా!

పిఠాపురమునుండి వచ్చు కవితా పత్రికలో నిమిడ్చి పంపిన [illegible] ము, తమరో యిత్తఱులోఁ బ్రకటింపనున్న 'శృంఖల' గ్రంథమునకు నీ క్రింది వేయ

లను మొదటి చందాదారులుగాఁ జేర్చికొని తయారైన వెంటనే వి. పీ. చేయుదురని తెలుప్చుచున్నారము.

ఇట్లు
తిరుపతి వేంకటేశ్వరులు.

## శృంఖలా బంధనము.

ఇయ్యది జూలై నెలాఖరులోఁగాఁ బ్రకటింపఁబడును. ఇందు జ్ఞానలవదుర్విదగ్ధులగు మా శ్రవణానంద, పాణిగృహీతల యందుఁ జూపెడి వెట్టి మొట్టి కుశంకలు సహేతుకముగాఁ ద్రుణీకరింపఁ బడుచుండును. వెల ముందుగాని చెప్పఁజాలము. జూలైలోఁగా నార్డర్లు పంపువారికి సగము వెల మాత్రమె.

ఇట్లు
కింకవీంద్ర ఘటాపంచాననులు
తిరుపతి వేంకటేశ్వరులు
బందరు, లేక కాకినాడ.

పైని వ్రాసిన నోటీసును దమ ప్రస్తుతనందే 500ల ప్రతులు సామాన్యమైన కాగితములమీదనే ముద్రించి దానికయిన వెలకు వి. పీ. చేయ గోరితిమి. న్యాయమైన వెలకే ముద్రింతురని నమ్మెదము. ఇక్కడ తీరిక లేక వ్రాసికొన్నందుల కన్యథా తలఁపక తప్పక యీ పని సానుకూలము చేయ వేడెదము.

ఇట్లు
చెళ్లపిళ్ల వెంకట శాస్త్రి, శతావధాని.,,

మా గ్రంథమును వారు చూచి యుండ లేదు. అయినను మా ప్రకటన పత్రికం గాంచి నంత మాత్రమున నెంత గోపావిష్టులైరో మీరు పరికీలింతురు గాత.

దీనికి మా గ్రంథమాలా వ్యవస్థాపకుఁ డిట్లు ప్రత్యుత్తర మిచ్చినాఁడు.

"5-3-1913.
రాయవరము.

అయ్యా!

మీరు వ్రాసిన జాబు 4-8-1913 తేదీ నందినది. మా గ్రంథమాలలోఁ బ్రకటింపఁబడనున్న 'శృంఖలా' గ్రంథమున కింతకుఁ బూర్వమే పెక్కు దరఖాస్తులు వచ్చియుండుటచే నాయా దరఖాస్తుదారులను గ్రమముగా రిజష్టరు చేసికొని యున్నారము. కావున మీరు వ్రాసిన ప్రకారము మిమ్ములను మొదటి చందాదారులుగాఁ జేర్చుకొన వీలయినది కాదని వ్రాయుటకు విచారించుచున్నాఁడను.

"మీ దరఖాస్తులో "అయ్యా! ...... తమరో యితరులోఁ బ్రకటింపనున్న 'శృంఖలా గ్రంథమునకు" అని వ్రాయించినారు. శృంఖలను రచియించు వారెవ్వరో నిర్ణయింపఁ దెలియక పోవచ్చును గాని ప్రకటించు వారు మేమో యితరులో తెలియనప్పుడు దరఖాస్తు మా పేర నెట్లుపంపితిరి? పంపవలయువారు "మా నేజరు, కళాభివర్ధని, రాయవరము, కోట రామచంద్రపురం పోష్టు, గోదావరి జిల్లా. (అని వ్రాయవలెను)" అని విస్పష్టముగ మా నోటీసు నందుండ మీకీ "వెఱ్ఱి మొఱ్ఱి కుశంక" లెట్లు పొడమెను? మఱియు "ఈ క్రింది పేరులను మొదటి చందాదారులుగాఁ జేర్చికొని" అని వ్రాయించినారు. క్రింది పేరులను జందాదారులుగాఁ జేర్చికొనవలయునా? క్రింది పేరుగలవారిని జందాదారులుగాఁ జేర్చికొనవలయునా? ఆ సంగతి వెంటనే తెలియఁ జేయుదురుగాక! మీ తృణీకరణము నోటీసుల ముద్రణము విషయమై మా యూరి భారతీతిలక ముద్రాక్షరశాల వారి నడుగఁగా "500 (అయిదు వందలు) నోటీసులకును రు 1-0-0 (ఒక రూపాయి) చార్జీ యగు ననియుఁ, బోష్టేజివారే భరింపవలయు ననియు, నా సొమ్మును ముందుగా మాకంపఁగిన నోటీసుల ముద్రించి సంపుదు" మనియును జెప్పినారు. కావున నీ సంగతులు తెలియ వ్రాసితిని.

M. SATTIREDDY,
Manager, "**Kalabhivardhani**"

ఇందుఁ దిరుపతి వేంకట కవుల జాబు నందలి కొన్ని దోసములు మాత్ర ముదాహృతము లైనవి. మిగిలిన వానిఁ జదువరుల వినోదార్థ మిటఁ బ్రదర్శించు చున్నాఁడను. అందు "తమరో యితరులోఁ బ్రకటింప నున్న" అని యున్నది. "ఇతరులో" అనుచో నరసున్న వేసినారు. అది యెట్లు వచ్చినదో? "ఇతరులో" యనుచో నుండుటకును "తమరో" యనుచో లేక పోవుటకును హేతువేమో? వారి తృణీకరణము ప్రకటనమున "ఇయ్యది జూలై నెలాఖరు లోఁగాఁ బ్రకటింపఁ బడును. ఇందు జ్ఞానలవదుర్విదగ్ధులు మా శ్రవణానంద, పాణిగృహీతల యందుఁ జూపెడి వెఱ్ఱి మొఱ్ఱి కుశంకలు సహేతుకముగాఁ దృణీకరింపఁ బడుచున్నదును" అని యున్నది. ప్రకటింపఁబడు నన గ్రంథరూపమున నని యర్థము. తృణీకరింపఁబడుచున్నదు ననఁ బత్రికా రూపమున నని యర్థము. ఈ రెండింటి నెట్లు సంధర్భింతురో? ఇవి ముఖ్య దోసములు.

తరువాత వా రిట్లు మఱలఁ బ్రత్యుత్తర మిచ్చిరి.

"బందరు ... వై॥ ప్రస్తు

అయ్యా. తమ యుత్తర మందినది. దానియందలి విశేషము నాంధ్ర ప్రకటింపఁగో

ధృష్ట్యంగీకారముగనంటే విమర్శించి చూపగలము. నోటీసులను గూర్చి రు 1-0-0 అగు ననుటకు అంగీకారమే. వారు అట్లు, వి. పీ. చేయువట్లువారితో హక్కు తాము తెలుప వలెను. తిరుగ నిశ్చయమే హో అనితాము అనుమానించినట్లున్నారు. అట్లు జరుగు నను కొనుట యుక్తముకాదు. అట్లైన రు 1-0-0 రూపాయికి రు 10-0-0 ఎంతైన నిచ్చుకొనుటకిందుమూలకముగా తెల్పుకొనుచున్నాను*. చిత్తగింపుడు. మేము మొదటిచందాదారులలో గాన్నన్ను తుది చందాదారులలో చేని రిజష్టరు చేసికొని 'శృంఖల' వి. పీ. చేయగోరెదము. తరువాత తమ చిత్తము. నోటీసులు జరూరు. జవాబు గ్రహింప వలెదను" † పోష్టు తేదీ 20-3-1913.

ముద్రాక్షరశాలాధికారితోఁ జెప్పఁగా "రూపాయి ముందిచ్చినఁ గాని ప్రథమ పత్రికల నచ్చు వేయింప" నని చెప్పెను. వారు రూపాయి పంప కుండుటచే మే మచ్చు వేయించి పంప లేక పోయితిమి. ఆ యుత్తరమునకు జవాబు వ్రాయవలసిన పని లేదని మానివేసితిమి. వ్రాసినఁ బరస్పర ప్రత్యుత్తర పరంపర కంతమే యుండదని తలంచితిమి.

దోషములు లేని వా రెవ్వరు నుండరు. నేను తిరుపతి వేంకట కవుల కవిత్వములోఁ దప్పులు పట్టినను నా కవిత్వములోఁ గూడఁ దప్పులుండక పోవు.

విమర్శ యన గుణ దోష ప్రదర్శనమే యైనను నా గ్రంథముల యందు గుణములు స్వల్పముగను దోషము లనంతముగ నుండుటచే నీ గ్రంథమున నా గ్రంథముల యందలి దోషములు మాత్రమే ప్రదర్శింపఁ బడినవి.

ఈ నా గ్రంథ మాంధ్ర విద్యార్థులకును గవీశ్వరులకును జాల నుపకారియై యుండునని నా తలంపు. ఈ యూహ న్యాయమైనదై ఫలించినచో నప్పుడు నా శ్రమ తీరిన దగును. అప్పుడే నా యానంద సముద్ర ముచ్ఛలిత మగును.

౧-౫-౧౯౧౩. ఇట్లు,
పాలమూరు, గోదావరి జిల్లా. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి.

---

* ఈ వాక్యమునకు నన్వయము లేదు. † ఈ జాబున స్వల్ప దోషములు చాలనున్నవి.

# విన్నపము.

మేమీ గ్రంథమాలను ౧౯౦౯ వ సంవత్సరమునఁ బ్రారంభించితిమి. ఇందుఁ బ్రథమ పుష్పముగా వెలువడిన గ్రంథము వారకాంత యను నాటకము. కొన్ని యనివార్య కారణములచే నేఁటి వఱకు మఱిల గ్రంథములను బ్రకటింపఁ జాలకపోయితిమి. పరమేశ్వరుని యనుగ్రహము వలనఁ జిక్కులు తొలఁగి పోవుటచే నీ సంవత్సరమున రామదేవ విజయము, సాహసికరాజ పుత్త్రము నను రెండు నాటకములను ద్వితీయ తృతీయ కుసుమములుగాఁ బ్రకటింపఁ గలిగితిమి. మా గ్రంథమాల చందాదారుల పద్ధతి నేర్పాటు గాఁబడినదికాదు. కాని చతుర్థ కుసుమ మగు నీ గ్రంథము నచ్చు వేయించు నపుడు కొందఱు మిత్త్రులు కోరుటచేఁ జందాదారుల పద్ధతికి మార్చితిమి. అట్లు మార్చుటలోఁ బంచమ కుసుమముగాఁ బ్రకటింపఁ దలఁచిన గుణమంజరి యను గ్రంథము చిన్న దగుటచే నద్దానిని సైతమీ గ్రంథ పరిమాణమునందే ముద్రింపించుటకును ముందుఁ బెద్ద గ్రంథములను బ్రకటింప సూహ గలుగుటచే రాయలు పరిమాణమునందుఁ బ్రకటించుటకును నేర్పాటు గావించికొంటిమి. డెమ్మీ పరిమాణపు గ్రంథములను దపాలా కూలి మేమే భరించి నూరు పుటల కాఱణాల వంతునను రాయలు పరిమాణపు గ్రంథములను దపాలు కూలితోఁ జందాదారులకు నూరు పుటలకు నెనిమిదణాల వంతునను నితరులకుఁ దపాలా కూలి గాక పదణాల చొప్పునను నొసఁగుదుము. ౨, ౩, ౪, ౫ గ్రంథములు మొత్తము మీఁదఁ దపాలా కూలి మేమే భరించి చందాదారులకు రూపాయకే యిచ్చెదము. ప్రవేశ రుసుము ౦-౮-౦. ఇంకను మా గ్రంథమాలా నియమముల నెఱుంగఁ గోరువారీ గ్రంథాంతమునఁ గల మా ప్రకటనమును జూచుకొనవలెను. కొలఁది దినములలో మిథునానురాగ మను నవలను బ్రకటింతుము. ఇంగ్లండు దేశ చరిత్రమును భూగోళశాస్త్రమును వ్రాయించుచున్నారము.

కావున నాంధ్ర సోదరు లెల్లఱు మాయందు దయయుంచి వివిధ విధముల ధన సహాయ మొసంగి మా ప్రయత్నమును గొనసాగింతురని నమ్ముచున్నారము.

ఇట్లు,

ముల్లిడి సత్తిరెడ్డి,

వ్యవస్థాపకుఁడు.

# తప్పొప్పుల పట్టిక.

| పుట. | బంతి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|
| ౧ | ౧౪ | దృక్పథ నుండి | దృక్పథము నుండి |
| ౯ | ౩ | ర్తకులు | వర్తకులు |
| ,, | ౫ | లాఘుమే | లాఘువమే |
| ౧౩ | ౩ | విరహితలకు | విరహితులకు |
| ౧౪ | ౨౦ | నూరకొనక | నూరకుండక |
| ౧౬ | ౬ | నొక్కడ | నొక్కెడ |
| ౧౮ | ౧౬ | దారపుకత్తెల | దారుపుఁ గత్తెల |
| ౧౯ | ౧ | వేంటేశ్వర కవులు | వేంకటేశ్వర కవులు |
| ,, | ౯ | వ్రాతను | వ్రాఁతను |
| ౨౭ | ౧౮ | ఏకారణము | ఏక్కారణము |
| ౩౨ | ౨౨ | తాఁటి | తాటి |
| ౩౩ | ౬ | కాల మహిమమ్మొ | కాల మహిమమ్ము |
| ౩౫ | ౩ | మునుపెదన్నయమయ్యె | మునుపెఁ దన్నయమయ్యె |
| ౩౭ | ౨౩ | వికార మేమిటి? | వికార మేమి? |
| ౩౮ | ౧౦ | మేనును | మేనునఁ |
| ౪౫ | ౧౩ | బూర్వాపర | బూర్వ్యాపర |
| ,, | ౨౧ | సమకూరు | సమకూర్చు |
| ,, | ౨౩ | | ౧ అ ౧౦౫ శ్రవ. |
| ౪౬ | ౨ | నేడేరును | నీడేరును |
| ౪౭ | ౧౫ | వీ రిట్లు | వీ రిట్ల |

| | | | |
|---|---|---|---|
| ౪౯ | ౧౦ | కమ్ములు | కమ్మలు |
| ౫౮ | ౨౨ | పెంపొంద | పెంపొందు |
| ౬౩ | ౧౪ | ప్రసంగమని | ప్రసంగ భంగ మని |
| ౬౪ | ౫ | నశస్థి | వశస్థితి |
| ,, | ౯ | యచ్చలల | యచ్చటుల |
| ,, | ౨౦ | తుంపరు | తుంపురు |
| ౬౫ | ౨ | కేకూతంబై | కేకుంతఁబై |
| ౬౮ | ౪ | యుబ్బ గుబ్బ | గబ్బి గుబ్బ |
| ౭౧ | ౨౨ | నష్టపుణ్యా | నష్టపుణ్యా |
| ౭౩ | ౨ | ప్రోవలె | ఁ బోవలె |
| ౮౭ | ౧౩ | యుబ్బ గుబ్బ | గబ్బి గుబ్బ |
| ౧౦౩ | ౧౬ | విరుదాంశ | విరుద్ధాంశ |
| ౧౦౬ | ౧౬ | వేడుక కాఁడటంచు | వేడుక కాఁడఁటంచు |
| ౧౧౮ | ౧౪ | పలుకులకునై | పల్కులకునై |
| ౧౨౦ | ౪ | వలయునని | వలయునను |
| ౧౨౧ | ౪ | గించిన యుపమయినది | గింప వలసిన యుపమ యిది |
| ౧౨౪ | ౨౪ | పల్తొత్త | పల్లొత్త |

ఇంక నిట్టి యక్షర స్ఖాలిత్యములు గొన్ని యున్నచో వానిని సవరించుకొనఁ జదువరులను బ్రార్థించుచున్నారము.

# విషయ సూచిక.


| | | పుట. |
|---|---|---|
| ౧. | ఉపక్రమణిక | ౧ |
| ౨. | గ్రంథ నామములు | ౪ |
| ౩. | దుర్నీతి | ౯ |
| ౪. | అంకిత ప్రశంస | ౧౮ |
| ౫. | అసందర్భములు | ౨౨ |
| ౬. | అన్వయాభాసములు | ౬౭ |
| ౭. | వ్యాకరణ భ్రంశములు | ౭౮ |
| ౮. | రస భంగములు | ౮౫ |
| ౯. | అపార్థములు | ౧౦౫ |
| ౧౦. | పునరుక్తులు | ౧౧౦ |
| ౧౧. | పడికట్టు రాళ్లు | ౧౧౨ |
| ౧౨. | అసభ్యములు | ౧౧౬ |
| ౧౩. | ఔచిత్య భంగము | ౧౨౦ |
| ౧౪. | పరిశిష్టము | ౧౨౬ |

శ్రీ ర స్తు.

# పాణిగృహీతా శ్రవణానంద శృంఖల.

## ఉపక్రమణిక.

" విశ్వశ్రేయః కావ్యమ్ "

ఈ జగమ్మున నేవస్తువును జిరకాల మప్రతిహతమ్మై యుండుట లేదు. నేఁడు సకలజన నేత్రాహ్లాదకరమ్మై వెలుంగునది యేదో, మఱియొక నాఁడో యఖండమగు మహాకాల ప్రవాహమునం బడి కొట్టుకొని పోవు చున్నది. నిఖిల లోక యాత్రా సాక్షి భూతములును సౌరభ గౌరవ వంతములునై ప్రతి ప్రాతః కాలముల యందును మనకు మనో మోహనములగు సుకుమార కుసుమ జాలములు సాయంతనము బంధన శిథిలములై భూతల ప్రాప్తములై సంస్మరణీయ శోభా వంతములై పోవుచున్నవి. భగవంతుండగు తేజోనిధియు నహ్నో నిశా ముఖము దనుక సకల భువనముల నంధకారము వలనఁ బరిరక్షించి సాయంకాలమున నస్త శిఖరము నధిరోహించి మన దృక్పథ నుండి నిర్గమించు చున్నాఁడు. తమ తమ జీవిత కాలముల యందెందఱు శ్రీమంతులు ధీమంతులు ధీరులు శూరులు నుదారులు నుత్తములు నగు పురుషు లీ విశాల భూమండలము నలంకరించి యుండలేదు? కాని వారిలోఁ గొందఱి కథలు సైతము మన శ్రవణ పథముల ననుగమించుట లేదు. అయిన నీ ప్రపంచమునఁ గాల ప్రవాహమునం బడి యిటుల మన దృక్పథమునం బడకుండఁ గొట్టుకొని పోని వస్తు

వొక్కటియు లేదా? కలదు. సుఖమయ మగు శబ్ద ప్రపంచము నకు స్రష్ట యగు కవిరాజు మీా మనః ఫలకములం జిత్రింపఁ బడి యుండ లేదా?

ఎట్టి వస్తువున కైన వినాశ మున్నది గాని కవికి మాత్రము వినాశము లేదు కాల క్రమమున నభి వృద్ధి నందు తేజః కాయముచే సుఖమయ మగు వాఙ్మయ ప్రపంచమున విజ్ఞాన చంద్రికలను వెదచల్లుచుఁ గళా నిధి వలె నాతఁడు తేజరిల్లుచునే యుండును. జగ మంతయు నొక్కమ్మడి లయమందు మహా ప్రళయ కాలమునఁ గూడ నాతఁడు వినాశము లేక వెలుంగు చుండును.

అయినఁ గవులని పేరు పెట్టుకొనిన వారెల్లరు వినాశ రహితులు లేనా యను ప్రశ్నమునకు మేము ప్రత్యుత్తర మీయవలసి యున్నది. కాని యీ ప్రశ్నమునకుఁ బ్రత్యుత్తర మిచ్చుట కష్టము గాదు. కవులని పేరు పెట్టుకొనిన వారెల్లరు వినాశ రహితులు కాఁజాలరు. నిఘంట్వాదికముల గు సాహాయ్యములచేఁ గొన్ని శబ్దములను ఛందో బద్ధముగావించి కలుకు వారెల్లరుఁ గవులే యయ్యెదరా?

అట్లైనఁ గవులన నెవ్వరు? ఇతరులకంటె వారికిఁ గల విలక్షణ ప్రజ్ఞ యేమి? వారికిఁ గల విలక్షణ ప్రజ్ఞ భావనా శక్తియును దన్మయీ భవన యోగ్యతయును. భావనా శక్తి విషయ స్వరూప నిరూపణము గావించును. సామాన్య విషయమునఁ గూడ విశేషార్థమును వివరించును. ఈశ్వర సృష్టికిఁ బ్రతి సృష్టిఁ గావించును. తన్మయీ భవన యోగ్యతయో; పాఠకులకుఁ దాదాత్మ్యమును గలిగించును. కావున నెతఁ డీ రెండు శక్తులను గలిగి యుండునో యాతఁడే కవి యనిపించుకొనును. అంతియ గాని మాటలను ఛందో బద్ధము గావింపఁగల శక్తి గలిగి నంత మాత్రమున నెవ్వఁడును గవి శబ్ద వాచ్యుఁడు కాఁడు. కవిత్వమునకు ఛందస్సుతోఁ బని లేదు. ఛందము కేవలము శ్రవణేంద్రియ వికాసకము. కవిత్వ

ము మనో వికాసము గలిగింప వలసినది. అది ఛందో బద్ధము గూడ నైనచో మనస్సును శ్రుతి పుటమును గూడఁ దనియించును. ఈ విషయము నెఱుఁగని కొందఱ అజ్ఞానులు వచన కవిత్వమును నిరసింతురు. భావనా బలమ్మును దన్మయీభవన యోగ్యతయుఁ గలవారు గద్య పద్య విభేదమెన్నక చక్కఁగ విషయ స్వరూపమును వివరించి పాఠకులను దన్మయత్వము గలిగించి కీలు బొమ్మల వలె నాడించెదరు. అట్టి వారే కవులు. వారే యెల్లప్పుడు వినాశ రహితులై వెలుంగు వారు.

పాఠకు లెల్లరుఁ గవి చేతిలోని కీలు బొమ్మలని చెప్పి యుంటిమి. కవి యింతటి యమానుష ప్రజ్ఞా వంతుఁడగుటచే సౌశీల్యాది సద్గుణ గరిష్ఠుండై యుండ వలయును. కాకున్న నాతని భావనలు దుర్నీతి దూషితములై లోకము నగాధమగు పాప సముద్రమున ముంచి వేయును.

అమానుష ప్రజ్ఞా శాలి యగు కవి సద్గుణ గరిష్ఠుండు కాకుండునా యని ప్రశ్నించుట కవకాశము లేదు. కవీంద్రుని యమానుష ప్రజ్ఞకును సుగుణ దుర్గుణములకును సంబంధ మెంత మాత్రము లేదు. ఆతని యమానుష ప్రజ్ఞ సత్కర్మాచరణముచే వృద్ధి క్షయముల నందు పుణ్యము వలె సుగుణ దుర్గుణ సంపర్కముచే వృద్ధి క్షయముల నందు నది గాదు. కాని పుణ్య పాపముల వలె నది లోకులకు సుఖ దుఃఖములను గట్టి కుడుపును.

కవి భావమే కావ్యము. అది యమానుష ప్రజ్ఞా సంజనితము. కావ్యము లోకమున కాదర్శము. అగుట వలననే తత్కర్త యగు కవి సౌశీల్యాది సద్గుణ గరిష్ఠుండై యుండ వలయు నంటిమి. కాకున్నఁ గావ్యము దుర్నీతి బోధకమై వెలయును. కావ్యము కాంతా సమ్మిత మగుటచే దానివలన ననేకు లపాయముల పాలయ్యెదరు. అట్టి కావ్యము తత్కర్తల వంటి వారికిఁ బ్రియమైనదే యైనను సత్పురుషులకుఁ జింతా ప్రదమగును.

కావున నట్టిది బహిష్కరణీయము. సంఘ క్షేమాభిలాషు లగు నాయకుల కది యవశ్యాచరణీయ మగు విధి కృత్యము.

మన భాషలో నిట్టిట్టి గ్రంథము లెవ్వియైన నున్నవా యను ప్రశ్నమునకు మన వారిలో ననేకులు ‘‘ తారా శశాంక విజయ ’’ మున్న దని ప్రత్యుత్తర మిత్తురు. కాని దాని కంటెను దుర్నీతి దాయకములై యాంధ్రుల కవమానమును నష్టమును గలిగించు నవి మఱియొక రెండు గ్రంథములు కలవు. అవి యాంగ్లేయ భాషా సంపర్కముచే నాగరికత వృద్ధి యగుచున్న యిక్కాలముననే విరచితములైన వని చెప్పుటకుఁ జింత వొడము చున్నది. అవి రెండును దిరుపతి వేంకట కవుల పాణిగృహీతయు శ్రవణానందము ననునవి. కావున వీనియం దెంత దుర్నీతి బోధయున్నదో యొక్కింత మా యాంధ్ర సోదరులకు వివరించి చూపెదము.

## గ్రంథ నామములు.

శా. భావం బెక్కడ లేక వృత్తనియ మోపాయంబుఁ జింతింప కెం
దే వర్తించి పరార్థ వంచనలచే దీపించి మూర్ఖాళి సం
భావింపం గుకవి ప్రణీత కృతి సామాన్యాకృతిం బూని పై
పై వన్నెల్ప్రచరింప దానిఁ దిలకింపం గోరు ధీరోత్తముల్.

రామరాజ భూషణుఁడు.

పాణిగృహీతా శ్రవణానందముల యందలి దుర్నీతి బోధనమును వివరించి చూపెద మని యుపక్రమణికలో వ్రాసి యుంటిమి. కాని దుర్నీతిని జూపుటకు ముందు గ్రంథ నామములను గుఱించి యొకింత వ్రాయ వలసి యుండుటచే నీ రెండవ ప్రకరణమున దుర్నీతిని వివరింప మాని

తేమి. కాని యీ గ్రంథముల పేరులు సైతము చేరనైనంత వఱకు దుర్నీతిని బోధించుటకే పాటుపడు చుండుటచే నీ గ్రంథ నామ విమర్శనము వ్యర్థము గాదని తలంచు చున్నారము.

“ నీవు కోతివని నీ మొగమే తెలుపు చున్న ” దనున ట్లీ గ్రంథముల నామములాగ్రముగఁ బరిశీలింప నక్కఱ లేకుండఁగనే గ్రంథముల యందలి కథ లెట్టివో, నీతి బోధకములో దుర్నీతి ప్రచారకములో మున్నగు విషయములను గ్రంథ నామములే విస్పష్టము గావించు చున్నవి. ఇందలి యొక గ్రంథము పేరు

“ పాణిగృహీతి ”

అనఁగా “ లంజె ” యని యర్థము! “ పాణిగృహీతీ భార్యాయాం, పాణిగృహీతాన్యా ” యని విఖ్యాత వైయాకరణ కేసరి యగు భట్టోజీ దీక్షితుఁడు వ్రాసెను. పాణిగృహీతి యన భార్యయుఁ బాణిగృహీత యన లంజెయు నని యీ సూత్రమున కర్థము. ఈ విషయమున భట్టోజీ దీక్షితుఁడు చెప్పెననిగూడ మన మననక్కఱ లేదు. పాణిగృహీతా శబ్దార్థమును గ్రంథకర్తలే విశదీకరించిరి.

ఉ. పాణిగృహీతి యందురు వివాహితయైన సతిన్, దనంతఁదాఁ
బాణిగ్రహించి యుంచుకొను బాసిన తొల్తను శాబ్దికాగ్రణుల్
పాణిగృహీత యందు రొక వర్ణమునందునె కాక యెన్నియో
పాణిగృహీతికిన్ గలవు పాణిగృహీతకునున్ బ్రభేదముల్.

౧ ఆ. ౪౩ పాణిగృహీత.

పూర్వ మధ్యాధునిక కవులలో నెవ్వరు నిట్టి కర్ణ కఠోరమును జుగుప్సా కరమునగు పేరును దమ కావ్యకన్యకలకుఁ బెట్టుకొని యుండ లేదు. ఈ సరస తిరుపతి వేంకటేశ్వరులే క్రొత్త మార్గమును బట్టి తమ కవితా కన్యను బాణిగృహీతను జేసినారు. వీరు క్రొత్త దారిని ద్రొక్కుట కంగీక

రింపని వారు. పూర్వ పంథను విడనాడి క్రొత్త మార్గము ననుసరించువారిని గూర్చి వీరిట్లు వ్రాసినారు.

ఉ. కైత యొకండు గాదపుడు కాలము సర్వము మాఱె న్వ్యర్థపుం
జాతురి పెంచ్చె సల్పుమగు సాహితితోఁ బెన పెద్ద పొత్తముల్
చూతురు తప్పు దిద్దుదురు శూరత చప్పఁ గవీంద్రులందు నీ
మూతులు గట్టివైచి కొనఁ బోలదె సత్కృపులైన వారికిన్.

౧ ౬ ౮ పాణిగృహీత.

చెప్పినట్లు చేయుట కష్టము. అయినను గ్రొత్త దారిఁ ద్రొక్కుటలో రవ్వంత మంచియుఁ జెడ్డయుఁ జూచుకొన నక్కఱ లేదా? ఎట్టి నికృష్టుఁడైనఁ దన కాన్య కన్యను లంజె యని పేరు పెట్టునా?

కాని వీరు తమ గ్రంథమునకీ పేరు పెట్టుటకుఁ గారణ మేమై యుండునో యొకింత యాలోచింతము. వీరు తమ యసామాన్య వ్యాకరణ వైదుష్యమును లోకమునకు వెల్లడి సేయఁ దలంచి ప్రౌఢముగ నుండునని "పాణిగృహీతాన్యా" యను సూత్రము ననుసరించి వీరీపేరు పెట్టి యుందురా? అట్లని తలంచుటకు వీలులేదు. వ్యాకరణ శాస్త్రమునఁ జక్కని వైదుష్యముగల వారిట్టి యసభ్య నామమును బెట్టుటకు సాహసింపఁ జాలరు. అట్టివారు పెట్టెడి పేరు కర్ణరసాయనముగనే యుండును.

ఇయ్యది కృతిభర్త్ర వాంఛితమైయుండునా? తమకీర్తిని భూలోకమున సుస్థిరముగ నిలిపి కొందమను కొండంత యాసతోడఁ దమ పేర నంకితముగాఁ గృతిఁ జెప్పించుకొను వారిట్టి కోరికఁ గోరుదురని తలంచుట తగదు. ఆచరణ మెట్టిదైనను విజ్ఞానవంతులు గాని వారు కృతి వలనఁ గలుగు మహోపకారమును గుఱుతెఱుఁగఁజాలరు. అట్టి వారిది యసభ్యమని తెలిసి కొనఁ జాలకపోరు. కావున నీ దోషమును గృతి పతులకంటఁ గట్టఁ జూచుట యన్యాయము.

అట్లుగాక యీగ్రంథమునందలి కథానాయిక లంజియ యగుటచే వీరీ పేరు పెట్టియుందురా? ఈ యూహగూడ సరియైనది గాదు. కథ లంజియది గావచ్చును గాని గ్రంథము లంజె కాఁగూడదు. అదియుఁగాక పరిణయము వర్ణింపఁ బడిన గ్రంథమునఁ బెండ్లికూఁతురు వచ్చును గావున నా గ్రంథమునకుఁ బెండ్లికూఁతురని పేరు పెట్టవచ్చునా?

ఎన్ని విధములఁ జూచినను వీరీ సొత్తమునకీ పేరు పెట్టుటకుఁ దగినకారణములు కన్పట్టవు ఇట్టి పేరు పెట్టిన సరసముగ నుండునని సరస తిరుపతి వేంకట కవులకుఁ దోఁచుట యొండె, లేక యిది యసభ్యమును జుగుప్సాకరమునని తెలియకపోవుట యొండె గావలయును. ఎట్లైనను నీ పేరు గ్రంథకర్తల భావనలు దుర్నీతి దూషితములని విస్పష్టముగఁ దెలుపుచు యశమ్మును గళంకితము సేయుచున్నది. వీరిట్టి వికారమునకు లోనుగాక కథా నాయిక జలజాక్షి యగుటచే నీ గ్రంథమునకు జలజాక్షి యని గాని యిందుదారుఁ డను వాని చరిత్రము వర్ణింపఁ బడుటచే నుదార చరిత్రమని గాని పేరు పెట్టిన సమంజసముగ నుండియుండును. కాని వీరికిఁ బాణిగృహీత యను శబ్దమెటుఁ బ్రత్యక్షమై యుండుటచే నీ సరస తిరుపతి వేంకటేశ్వర కవులా పాణిగృహీతను గ్రహించిరి. అక్కతన నింతటి కీడు మూఁడినది. ఇఁక రెండవ గ్రంథము పేరు

“ శ్రవణానందము ”

అఁట! అనఁ జెవుల కానందము. ఇది మొదటి గ్రంథ నామము వలెఁ గర్ణ కఠోరముగను లజ్జాకరముగను లేక శ్రావ్యముగనే యున్నది. కాని యయోమయముగ నున్నది. చెవుల కానందమా? ఎవరి చెవులకు? అనామకులకుఁ గాఁబోలు!

కాని యిట్టి వికారపుఁ బేరును సనాతన నాధునాతన కవులెవ్వరును దమ కావ్యముల కిడియుండలేదు, పూర్వపుఁ గవులలోఁ గవిజన రంజ

న మని యొక్కఁడును, గవి రాజ మనోరంజన మని యొక్కఁడును, రసిక జన మనోభిరామ మని మఱియొక్కఁడును, గవి కర్ణ రసాయన మని యింకొకఁడును, గవి చకోర చంద్రోదయ మని వేఱొకఁడును నిట్లే పలువురు బహు విధములఁ దమ ప్రబంధములకుఁ బేళ్లిడికొని యుండిరి.

మనకుఁ బూర్వకవుల నుదాహరణముగఁ దీసికొన వలసిన యవసరము లేదు. రసికానంద మని వీరు మఱియొక గ్రంథమును గూడ వ్రాసి యున్నారు. శ్రవణానంద మనుపేరు బాగుగ లేదని తలంచియే వీ రాయానందమును రసికులకు నిర్దేశించి యుందురు.

తప్పనియు బాగుగ లేదనియుఁ దెలిసిన నేమి లాభము? దిద్దుకొనుటకు వారు సాహసింప లేకపోయిరి. దిద్దుకొనినచోఁ గిం కవీంద్ర ఘటా పంచానన విద్వత్కవి బాల కలానిధి బాల సరస్వతీ శతావధానులకు గ్రంథములకుఁ బేరు పెట్టుకొనుటయే చేతఁగాదని లోకు లాక్షేపింపరా? ఇప్పుడు మాత్రము మా యోగము తప్పినదా? స్వర్గమునకుఁబోయినను సవతి పోరు తప్పలే దఁట!

వీరు స్వయముగ నీ పేరు సరసముగ లేదని యెఱింగియున్నను బరు లెవరైన నట్లనినచో నా పేరును సమర్థించుటకుఁ బ్రయత్నింతురు. వీరీ పేరును సమర్థించుట కిట్లు చెప్పవత్తురు. "రసికానందము కేవలము రసికుల కానంద దాయకము. ఇది యట్టిదిగాదు. అన్ని కక్ష్యలవారికి నీ శ్రవణానంద మానందమిడును. ఆ హేతువుచేఁ గక్ష్యానిర్దేశముఁ జేయుటకు వీలుగా లేదు"

ఈ వాద మెంతవఱకు సహేతుకమో చర్చింతము. రసికానందము కేవల రసికుల కానందప్రదమైన నగుఁగాక. శ్రవణానందము మాత్ర మెల్లతెగలవారికి నానందమిడఁజాలదు. ఇందు విటులను బ్రువ్వఁదిట్టిరి. ఇఁక విటుల కెట్లానంద మిడును? ఇందు శృంగార మెంత పచ్చిగా వర్ణిం

పేఁ బడియున్నను దుదకు రసాభాసమైనది. అగుటచే నిది రసికులకును నానందము గలిగింపఁజాలదు. దుర్నీతి ప్రచారక మగుటచే నీతిమార్గ ప్రవర్తకులు దీని దెసకే చూడరు. ఇఁకనిది యేరికి శ్రవణానందప్రదము? సదసద్విచార దక్షతలేని వారానందించిన నానందింతురుగాక. ఆకారణమున నీ గ్రంథమునకు లాఘవమే గలుగును గాని గౌరవము గలుగఁ జాలదు.

ఇఁక నొక విషయము. ఇందలి కథా నాయికయును లంజియయే. దీనికిఁ గూడ లంజె యని యేల పేరిడి నారు కారో! స్వైరిణీ పాంసుల మున్నగు కులటా పర్యాయ పదములకుఁ గొఱఁత లేదు.

ఇట్లెన్ని విధములఁ జూచినను గ్రంథ నామములు సమంజసములుగ లేవు. ఈ పుస్తకము లనేక విధముల భ్రష్టము లగుటయే మా విమర్శకుఁ గారణమైనది. మే మిప్పు డీ రెండు గ్రంథములను గలిపి విమర్శించుచుంటిమి. కావున నీ పేరుల నొక్క సమాసమునఁ గూర్ప వలసియున్నది. అట్లు గావించినఁ గథలు కలియకున్నను జక్కని పేరు మాత్రము నిష్పత్తి యగుచున్నది. కావున మే మిట్లు పేరు పెట్టితిమి.

“ పాణిగృహీతా శ్రవణానందము ”

అనఁగా ‘లంజియల చెవుల కానందము’ మా యీ గ్రంథము పాణిగృహీతా శ్రవణానందములకు విమర్శ గ్రంథ మగుటచేఁ

పాణిగృహీతా శ్రవణానంద శృంఖల

యను పేరున వ్యవహృత మగును.

## దుర్నీతి.

భావనా బల సంపన్నుఁ డగు కవిరాజు మానవుని మానసమునకు

క్షణములో వికారమును గలిగింపఁ గలఁడు. ఈ యర్థమునే సంకుసాల నృసింహ కవి యిట్లు వాక్రుచ్చినాఁడు.

గీ. యతి విటుఁడు గాక పోఁ గూడ దస్మదీయ
కావ్య శృంగార వర్ణ నాకర్ణనమున
విటుఁడు యతి గాక పోరాదు వెస మదీయ
కావ్య వైరాగ్య వర్ణ నాకర్ణనమున.

కావునఁ గావ్యము నీతి దాయకమై యుండ వలెను. నీతి దాయకము గాక పోయినఁ గాక పోవచ్చును. కాని దుర్నీతి ప్రదము మాత్రము కాఁ గూడదు. అట్టి దాని వలన సంఘము వినాశమై పోవును.

కృతి భర్తలు పాణిగృహీతా శ్రవణానందములు శృంగార రస ప్రధానములై నీతి బోధకములుగ నుండ వలె నని శాసించిరి. కాని తిరుపతి వేంకట కవులు కృతి పతుల కోర్కెలు నెఱవేర్పఁ బ్రయత్నించి నట్లింత మాత్రమును దోఁపదు. కథా నాయకులకు వారకాంతలతోఁ బ్రసంగము గలుగుటచేఁ దన్మయత్వమును గాంచి వీరావచ్చి శృంగార రస సముద్రమున మునిఁగి పోయి నీతిని మఱచి పోయిరి. ఆ శృంగారమైనను దుద కాభాసమై పోయినది.

---

## పాణిగృహీత.

ఇందలి కథా నాయకుఁ డుదారుఁ డను సంపన్న బ్రాహ్మణుఁడు. ఈ యుదారునకు జలజాక్షి యను వారకాంతతోఁ బొత్తు గలిగించి యనేక కష్టములను గలిగించి తద్ద్వారా లోకమునకు నీతిని బోధింప వలె నని వీరి యూహ. కాని యీ యూహ కలలోని ముచ్చటయై పోయినది.

" చ. అరసితి రే? యుదారు గతి, యక్కట! యెంతకు వచ్చె! ద్రవ్యమా?

నురిగ యశంబు గంగఁ బడెఁ జొక్కపు మేని పసం దడంగ దు
ర్భర మగు పాతకం బొకటి పైఁ బడె దుఃఖముతోడి పాటహో!
దురితపు నంత వార సతిలోఁ దగునే? తగు లాట మేరికిన్.

౬ ఆ ౧౩౭ పా.

అని యిన నొకఁడు రెండు పద్యములలో నుదారున కనేక కష్టము
లు వాటిల్లె నని చెప్పిరి. కాని వెంటనే,—

" ఉ. దాని ప్రసక్తి యెల్ల దిగఁ ద్రావి స్వకీయ పురమ్ము జేరి యా
పైని స్వ భార్య దాను నొక పాటి గృహస్థుల పోల్కె నుండి ర
జ్ఞాన మ డెల్లఁ బోయె భవసాగర మెందు నసార మంచు లో
లో నిటఁ గన్ మహాయ్యెడల లోలుఁడు గామియు దానఁ జేకుతెన్.

క. ఆ పయి వేశ్య లనఁగ ద
ద్వ్యాప్తి గల వార లనిన న త్యధి కాసూ
యా పర వశుఁడై చూచు స్వ
లోపము లన్ని యును దలఁచి లో లజ్జించున్.

చ. తన భయ మింత లేమిని యదాయదలొ సల యగ్రహారముల్
గనుఁగొని వానిపై ఋణము గల్గుటకున్ మది రోసి వాని సే
ల్లను వెసఁ దీర్చి తల్లి తన లక్షణముల్ గని సంతసింప నీ
తిని గని పెల్ల భంగుల నుదీర్ణ యశం బనిశంబు గన్నఁగన్.

అని చెప్పుటచే నీతి బోధ కేర్పాటు గాఁబడిన " అరసితిరే " యను ప
ద్యము ప్రతిహతమై పోయినది. అదియుఁ గాక, నాలి పుటల గ్రంథము
లో జఱ జాక్షి పొందుచే నుదారుఁ డానంద సముద్రమున నోలలాడె నని
శక్తి యున్నంత వఱకుఁ జదువరులకుఁ గామోద్రేకము గల్గు నట్లు వర్ణిం
చి వర్ణించి యెప్పుడో యొకటి రెండు నిస్సారములగు పద్యములచే నీతిని
బోధింపఁ బ్రయత్నించుట హాస్యాస్పదము.

ఇది యిట్లుండ జలజాక్షి బ్రాహ్మణ జాతి ననేక విధముల నిందించి నిందించి—

“ ఉ. కావున నేను నీ పిదప కాలము నందలి విప్ర జాతిలోఁ
బావనురాలనై మెలఁగ వచ్చును సంశయ మేల? భార్యగా
నీవు పరిగ్రహించుటకు నీతులు జాతులు నాన కట్టుకుఁ
గావలెఁ బూర్వ మం, దిపుడు గైకొను వారెవ రాప్రచారముల్.

౪. ఆ ౧౨౨ పాణి.

అని. నప్పుడుదారుఁడు దాని వాక్య చాతురికి కలరి “ నీ వని నట్లు బ్రాహ్మణ జాతిలో నిప్పుడనాచారము మెండైన ” దని చెప్పుచు—

గీ. అరయఁగా లేక మిము వెలయాండ్ర టంద్రు
గాని యీ యర్థ మది నేఁటి కాల మందు
ద్రవ్య మిడి పెండ్లి యాడిన ధన్యతముల
భార్యలకు నెల్లఁ జెల్లఁగా వచ్చుఁ గాదె?

౪ ఆ ౧౩౧ పాణి.

అని వారకాంతలను డబ్బిచ్చి పెండ్లి యాడిన వారి భార్యలతోఁ బోల్చినాఁడు. ఇంత కన్న దుర్నీతి యుండునా? ఈ గ్రంథమున దుర్నీతి యంతయు నీ సందర్భము నందే యున్నది.

వార కాంతలతో ధన మిచ్చి పెండ్లి యాడిన వారి సతులను బోల్చుటలో నీ నరస తిరుపతి వేంకటేశ్వరు లెంతమాత్రమును జంకి యుండలేదు. వీరి హృదయాంతరాళముల నెంత దుర్నీతి పాదుకొని యున్నదియు నీ యొక్క విషయమే విస్పష్టముగఁ దెలుపుచున్నది. వారకాంతలకును గన్యాశుల్క మిచ్చి పెండ్లి యాడిన వారి భార్యలకు నే విషయమున సామ్య మున్నదో యొకింత పరికింతము.

కన్యాశుల్క మిచ్చి పెండ్లి యాడిన వారి సతులు తమ్ముఁ దామే

విక్రయించు కొనిరా? అజ్ఞానాంధకారులును, ధనాశాపీడితులును దుచ్ఛలు నగు తలిదండ్రులచే ముక్కుపచ్చ లారని పసి ప్రాయమున నక్రమముగఁ బ్రజ్ఞా విరహితులకుఁ గట్టి పెట్టఁబడు చున్నారు. ప్రాయము వచ్చిన తరువాతఁ దమ భాగధేయమును నిందించుకొనుచు భర్తలతోఁ గూడి కాఁపురము సేయుచున్నారు. స్వయంవరమున భర్తలను వరించిన కాంతల వలెను బ్రాహ్మాద్యుత్తమ వివాహములు సేయఁబడిన కాంతల వలెను భర్తలకు స్వాధీనలై తమ తమ జీవితాంతముల వఱకు వారి పద సేవ సేయుచు గార్హస్థ్య ధర్మమును బరిపాలించు చున్నారు.

ఇఁక వారకాంతలో; ధనము కొఱకు కాశపడి సిగ్గు లేక స్వయముగ నెట్టి వానికైనను దేహముల నమ్ముకొనుచున్నారు. వాఁడు వీఁడను నియతి లేక ధన మిచ్చిన యెల్లఱ తోడను వ్యభిచరించు చున్నారు. ఎంతవఱకు ధన మిత్తురో యంత వఱకే విటులను జేర నిచ్చుచుఁ దరువాతఁ గాల్లకుక్కలఁ బోలు తమ తల్లులచేఁ గసరి కొట్టించి తఱిమించు చున్నారు. ధన మిచ్చి నంత కాలమైనను మన సీయక కృత్రిమ ప్రేమానురాగములం జూపుచు విటుల మానసములను దగ్ధము చేసి వేయు చున్నారు. అన్ని విధముల రసిక శేఖరుల మని విఱ్ఱవీఁగు విటుల జీవితములను విధ్వంసము సేసి వేయు చున్నారు.

ఇట్టి వారకాంతలకును ధనమిచ్చి పెండ్లియాడినవారి భార్యలకును నావంతైన సామ్యమున్నదా? మన సరస తిరుపతి వేంకటకవు లీయంతరువు నెఱుంగఁ జాలక పోయిరి. సదసత్తారతమ్య జ్ఞానము పై బైని గలదా?

ఇంక నీ గ్రంథమున విచ్చల విడిగ దుర్నీతిని బోధించు ప్రసంగము లనేకములు గలవు. కాని గ్రంథ విస్తర భీతిచే వానిని విమర్శింపమాని కేవల మొక్కసంగతిఁ జెప్పెదము. పాణిగృహీతయా నీతులుబోధించునది?

## శ్ర వ ణా నం ద ము.

పాణిగృహీత యింతగ నీతులు బోధించినది గదా? ఇఁక శ్రవణానంద మొకింత పరికింతము.

"వ్రతానా ముత్తమం వ్రత" మ్మనునట్లు నీతి విషయమున నీ రెండు గ్రంథములు నొకదాని కొకటి తీసిపోక ప్రతిఘటించి పని సేయుచు న్నవి. మన సరస తిరుపతి వేంకటేశ్వర కవులు పాణిగృహీతలో వార కాంత కన్యాశుల్క మిచ్చి పెండ్లి యాడిన వారి భార్య వంటిదని మా త్రమే చెప్పినారు. శ్రవణానందములో నేజాతి వానిని గూడిన నా జాతిది యౌ యగునని నిశ్శంకగ వ్రాక్రుచ్చినారు. వెఱ్ఱి మధుసూదనుఁడు దానికిఁ బరిహారోక్తిఁ జెప్పఁజాలక పోయెను.

అంతటితోఁ గుదిర్చినారా? అనవరతము వారకాంతలకు దాసులై చరించిన కాళిదాసాది కవుల కేమి కష్టనష్టములు వాటిల్లెనని వేశ్య మాత యడుగఁగా నాచార్యుఁడు "వారికిని మాకును జాల యంతరువున్న ది. వారు చేసిన మంచి పనులనే గాని చెడ్డ పనులను జేయరా" దని యొక యసందర్భపు సమాధానము నొసంగెను. వారకాంతా సంపర్క ముచేఁ గాళిదాసాది కవులకుఁ గలిగిన కష్టనష్టముల నుదాహరింపఁ జాల క వారకాంతా సమాగమము చెడ్డపని యనినంత మాత్రమున నీతిని బోధించి నట్లగునా? అయిన నింత గ్రంథమును వ్రాయ వలసిన యనవస ర మేమైనఁ గలదా? వారకాంతలతోఁ గూడఁ దగదని కర పత్రములను వ్రాసి పంచిపెట్టినఁ జాలదా?

అంతటితో నూరకొనక వేశ్యమాత "మీ వైష్ణవ కులజుఁడో కఁడు మా వెల పడఁతి నుంచుకొన లేదా? ఆతనికి మీ వారందఱు బ్ర హ్మరథము పట్టలేదా" యని యడుగ దానికి సమాధానమే లేదు.

పయిఁ బయి దాని చాతుర్యోక్తులకు సమాధానము నొసంగఁ జాలక యింటికిఁ బోయి మధుసూదనుఁడు వారకాంతల నంచుకొని వాఁడు చెడలేదా వీఁడు చెడలేదా యని తనలోఁ దా నేమో వితర్కించు కొననే గాని వేశ్యమాత చాతి వా యెత్తలేక పోయెను. ఇంటి చెంత వితర్కించు కొనినను వేశ్యమాత ప్రశ్నములను గుఱించి కాదు. "కొండమాచార్య పుత్రుఁడు చెడిపో లేదా" యనినఁ గాళిదాసుఁడు చెడిపోయెనా యను ప్రశ్నమునకుఁ బ్రత్యుత్తర మగునా? కానప్పుడు గ్రంథ విస్తర మొక్కటియు గాక యావితర్కము వలన లాభమేమి? కాళిదాసాదులు చెడిపో లేదా యను ప్రశ్నమునకుఁ బ్రత్యుత్తరము చెప్ప లేనప్పుడు నీతి బోధన కుద్దేశింపఁ బడిన యీ గ్రంథమునఁ గాళిదాసాదుల ప్రసంగమునే యెత్తికొనఁ గూడదు. అయినను వీరప్పుడు వేశ్య మాతతోఁ దాదాత్మ్యము నందుటచే నిట్టి విషమ ప్రశ్నములను వేయఁ గల్గిరి. కాని తరువాత వెట్టి మధుసూదనునితోఁ దాదాత్మ్యమునంది "మటు మాయలమారి ముండ" యను వేశ్యమాతకుఁ బ్రత్యుత్తరము నీయలేక పోయిరి. తా మిది వఱలో మధుసూదనుని వర్ణించిన వర్ణనమును ధ్వంసము సేసిరి. అప్రతి హతములగు వేశ్యమాత ప్రశ్నములు దుర్నీతిని వ్యాపింప జేయు సామర్థ్యమును గలిగి యుండలేదా?

కథను ముగించు నప్పుడైనను వీరు నీతిని బోధింపఁ గలుగు నట్లు కథా రచనము గావింప లేకపోయిరి. బాలామణి మధుసూదనాచార్యునితోడనే గాక వేఱొక్క విటునితోఁ గూడఁ బోవుచున్న దని తెలిసి యాచార్యునకును బాలామణికిని వియోగము గలిగించి యతికియు నతకని రెండు నీతులను జెప్పి కథను ముగించిరి. ఇచ్చటి సందర్భమును జూడ వీరు నాయికా నాయకులను విప్రలంభమును గలిగించి యేడ్పించుటతోఁ గథ ముగింపఁ దలంచి నట్లు తప్పక తోఁచును.

మధుసూదనుఁడు బాలామణిని విడుటకు బాలామణి వేఱొక విటునితోఁ బోవుట యను నెపమొక్కటియె గాని వేఱొక కారణము లేదు. ఆ సందర్భమునం దైనను

" ఉ. అక్కమలాక్షి యాతఁడును నగ్గలమై తనదారు పేర్మి పెం
పెక్కఁగఁ గొంతకాలము యథేష్ట సుఖమ్ములఁ దేలుచుండఁగా
నొక్కెడ నత్తలోదరియు నొక్క యయోగ్యతఁ జేసెఁ గంబళిన్
మెక్కుచు వెండ్రుకల్ విడుక మేకొనుచోఁ గలవాన యేరికిన్.

అని సామాన్యముగ " బాలామణియొక యయోగ్యతఁ జేసె " నని చెప్పిరి గాని పాఠకుల కేవగలుగు నట్లు వర్ణింప లేకపోయిరి.

వీరు పంచమాశ్వాసారంభమున వ్రాసిన " ధనమూ పోవును మానమూ చెడును " మున్నగు నకార ప్రాసగల పద్యములును దుసఁగల నాలుగైదు పద్యములును నీతిని బోధింపఁ జాలునని యూహించిరి. కాని వీరి యూహ యజ్ఞాన విలసితము. ఈ గ్రంథమునఁ గల యాభాసమును దుర్లలితము నగు శృంగార రస వారిధిలో నా చప్పని నీతు లడుగంట మునిఁగి పోయినవి అదియుఁగాక

సీ. తలిదండ్రు లింటి పెత్తన మొకించుక లోటు
జరుగ కుండఁ జేసి రీతిఁ జక్కఁ బెట్ట
ననుకూల మగు రీతిఁ దనకాంత తనకెంత
యును వస్త్ర వాసి నార్జనము సేయ
నతిభక్తిగల శిష్యతతు లెల్లవేళలఁ
దనుగొల్చి బుద్ధిమత్తను భజింప
లక్ష్మి సరస్వతుల్ దమ పరస్పర వైర
ముల వీడి తన గృహమ్మున వసింప
గీ. బాంధవ శ్రేణు లెల్ల సెబా సనంగ

సకల దిగ్దేశ రాజన్య సభల యందుఁ
దన యశమ్ము నిరంకుశత్వము వహింప
సుఖముగా నుండె నమ్మధుసూదనుండు.

అని మధుసూదనుఁడు బాలామణిని విడిచి పెట్టిన తరువాత సకల సంప త్సౌఖ్యములతోఁ దులతూఁగు చుండెనని చెప్పుటచేఁ దుది నీతులు సైతము ఝంఝామారుత విక్షేపముచే దూది పింజల వలె నెగిరి పోయినవి.

ఇంక నింను నీతి బోధయను పేరున దుర్నీతి బోధనము గావించు ప్రసంగము లనేకములు గలవు కాని చదువరులకు విసుగుఁ బుట్టించిన వారమగుదు మని గ్రంథ విస్తర భయముచే విరమింప నెంచి యొక్క సంగతిని మాత్రము చెప్ప చున్నారము.

భోగము వాం డ్రొక్కనితోఁ గాక ధన మిచ్చినచో వారు వీరన క యెల్లఱ తోడను వ్యభిచరింతురు గావున వారకాంతలను గూడఁ గూడదని చెప్పుట నీతి బోధ యనిపించుకొనదు.

ధన మంతయు వమ్మయి పోవలెను. సుఖ వ్యాధులచే శరీర మంతయుఁ జెడి పోవలెను. ధన మీయక పోవుటచే నుంచి కొనిన వేశ్య మఱియు నితర విటులతో వ్యభిచరింప వలెను. వేశ్యమాత ముందు వెనుక లరయక కసరు కొనవలెను. నిందింప వలెను. తిట్ట వలెను. ఇంటికి వచ్చినఁ దలుపు వేసి గెంట వలెను. అప్పుడు సరివారు చూచి నవ్వ వలెను. సంఘము వలన ననేక బాధలు సంభవింప వలెను. కుటుంబ కలహములు ప్రాప్తింప వలెను. తినఁ దిండియుఁ గట్ట గుడ్డయు లేకపోవలెను. ఎచ్చట కేగినను దిరస్కరింపఁ బడ వలెను. ఇంక నిట్టి కష్టము లనేకములు ప్రాప్తింప వలెను. ఇట్టి యిక్కట్టులు తటస్థించి నప్డు డేడ్చుచు విటుఁడు నీతులు చెప్పినచోఁ జదువరుల మనస్సులు కరఁగును. ఎప్పుడైన విటునకు వారకాంతా సంయోగముచే నవంత సుఖము గలిగె నని వర్ణింప వలసిన ప్ర



అర్ణపు స్కరాలయము,

సంగము వచ్చిన యెడలఁ జదువరుల కా విటుని ప్రవర్తనము నందును వానికిఁ గలిగిన సౌఖ్యము నెడలను బది రెట్లసహ్యము గలుగు నట్లు వర్ణింప వలెను.

అంతియ కాని నీతిని జెప్పవలసి వచ్చినప్పుడు మూకత్వమును వహించి శృంగార రసమును వర్ణింప వలసిన ప్రసంగము వచ్చినపుడు వెనుక ముందు లరయక సభ్యా సభ్య రచనా వివేకము లేక విచ్చల విడిగ మనసునఁ దోఁచినట్లు కలము పోయినట్లు కావ్యములను వ్రాయుట సుకవి లక్షణమా?

దుష్ప్రవర్తనములో దింపుట నిముసము. నీతిని గల్గించుట మాటలు గాదు. కొలఁది మాటలతో వ్యభిచార వృత్తిలో దింపవచ్చును గాని వ్యభిచార వృత్తినుండి మఱలించుట చాలఁ గష్టము. దుష్కార్యమునఁ దర్వరగఁ బ్రవేశ మగును గాని సత్కార్యమునఁ బ్రవేశము గలుగుట చాలఁ బ్రయాసము. కాని సరస తిరుపతి వేంకట కవులు మాత్రము నీతిని బోధించు టెంత యనుకొనిరి కాఁబోలు!

నిష్పక్షపాత బుద్ధితో నీ రెండు గ్రంథములను బరికించు వారికివి నీతి బోధకములుగఁ గాక వ్యభిచార వృత్తిలోఁ బ్రవేశ పెట్టుటకుఁ దారపుకత్తెల వలెఁ బని చేయుచున్నట్లు కాన్పింపక పోవు.

---

## అంకిత ప్రశంస.

---

### పాణిగృహీత.

---

ఈ కల్పిత ప్రబంధము పుచ్చా సీతారామయ్యగారి కంకిత మీఁబడినది. వేయి నూటపదియారుల కాశించి (శ్రీ) పోలవరము జమీందారు వారి

యాస్థాన విద్వాంసులగు నీ తిరుపతి వేంకటేశ్వర కవులు సీతారామయ్య
గారి కంకితముగా నీకృతి రచించిరి.

ఒక భూపాలుని యాస్థాన కవులుగా నుండి వేఱొక సరసు నకుఁ
దమ కృతి కన్య నొసంగుట యేటి న్యాయమో మాకు బోధ పడుట లేదు.
ఇద్దిరిపో! కృతి కర్తల కోరిక లీడేరినవా? కృతి భర్త చెప్పిన బహుమా
నము సేయలేదు. ఈ బహుమానింపమిని వీరు సీతారామయ్యగారి యెు
డల నెంతయు నగౌరవ భజన మగు వ్రాఁతను వ్రాసిరి. ధనమున కా
శించి తమ ప్రభుని మఱచి వేఱొక సరసునకుఁ గృతి నంకిత మీయ సా
హసించిన వీరట్టి వ్రాతను వ్రాయుటలో నాశ్చర్య మేమి గలదు?
కాని తమ తప్పిదమును సైతము యొరులపై నారోపింపఁజూచుట కేవలమ
సంభావ్యము. "ఇట్టి వారి కంకితముగాఁ గృతిఁ జెప్పుట మా లోపమే"
యని వీరు సీతారామయ్య గారికి లాఘవమును గలిగింపఁ జూచిరి గాని
కేవల ధన సంపాదనమే జన్మ పరమావధిగాఁ గల యిట్టి వారిచేఁ గృతి
నంద నభిలషించుట సీతారామయ్య గారి లోపమే యని లోకము నకుఁ
దెలియక పోదు.

సీతారామయ్యగారు తమ వాగ్దత్త ప్రకారము వీరికి వేయి న్నూ
ట పదార్లను బహుమతి సేయ కునికిఁ గారణము లేకపోదు. వీరు గ్రహిం
ప లేకపోయినఁ బోవచ్చును. పరేంగిత జ్ఞాన ధౌరేయులే సామాన్యముగ
నలవడు నదియా?

ఉ. ఋతువుల్ పర్వతముల్ సముద్రములు నీరేజాకరమ్ముల్ శత
క్రతు ముఖ్యామర సంఘముల్ తఱచుగాఁ గబ్బమ్ములం దెల్లెడన్
శ్రుతులందన్పుచు నుంటఁజేసి యిఁక నేఁజోద్యమ్ముగా నూత్నపుం
గృతినిర్మింపఁగఁ గోరెదన్ నయమునన్ శృంగారమున్ మీఱఁగన్

చ. మనుజున కెద్దియో యొకతె మానిని యుండుట యొప్పునో? కుల

మ్మున కనుకూలమైన విరిబోణియెయ్యంచొక నేమమో? యిట్ట
మానమున నెంచిచూడ నెటమంచి యిహమ్ముఁ బరమ్ము వాయదో
వినవలె దీని కెంతయును వీలగుగాథ రచింపుఁ డొప్పుగన్.

౧ ఆ ౪౦, ౪౧. పాణి.

అని సీతారామయ్యగారు వీరిని కోరిరి. "అతని డెందమ్ము చందమ్ము గుఱుతెఱింగియు" నని వీరు వ్రాసిరి గాని సీతారామయ్యగారి యభిప్రాయమును మాత్ర మీడేర్ప లేకపోయిరి. ఇఁక వారి యభిప్రాయమును వీరెంత వఱకు గుఱుతెఱింగిరో చదువరులే యూహించుకొందురుగాత. పయిం బయి వీరు కృతి నాథుని యాశయమునకుఁ గేవల విరుద్ధముగఁ దమ కృతి కన్యను బాణిగృహీతగ వెలయించిరి.

పాణిగృహీత కేవల బాహ్య వేషముచే లోకమును మోహార్ణవమున ముంచివేయును. ఇది ప్రకృతి ధర్మము. దీని కెందును వ్యతిరేకమును వినము. కురూపిణికిఁ గూడఁ బాహ్య వేషముచే నొకింత యందము గలుగును. తిరుపతి వేంకట కవుల కృతి కన్య యగు పాణిగృహీత సహజముగఁ గురూపిణి. ఆపై వీరు తమ కృతికన్యకు బాహ్యవేషమైన మనోమోహనముగ వేయఁ జాలక పోయిరి. ఈ పాణిగృహీత కిట్టి యవస్థ తటస్థించుట కిది యొక హేతువు.

పాణిగృహీత సహజముగఁ గురూపిణి యెట్లైనదో యని చదువరులు సందియం పడ వచ్చును. వీరి యితర ప్రబంధములతో దీనిని బోల్చి చూచిన నీ సందియము విడి పోఁ గలదు. ప్రారంభమున ననేక పద్యములతోఁ గృతిపతి నాశీర్వదించు నలవాటు గల వీ రిం దొక్క పద్యము చేతనే సీతారామయ్యగారి నాశీర్వదించిరి. పయిం బయి వారి వంశ వర్ణనము నతి క్లుప్తముగ నప్రగల్భముగ వచనమునఁ గావించిరి. ఆశ్వాసాంతమునఁ గృతి పతి సంబోధనమును ద్యజించి వైచిరి.

కథా సందర్భము నందలి పద్యము లైనను భావ గాంభీర్య విహీనములై యున్నవి. ఈ హేతువులచేఁ సర్వాంగ సుందరి యగు కృతి కన్యను వాంఛించి యున్న సీతారామయ్యగారు వికృతాకార యగు సరస తిరుపతి వేంకట కవుల పాణిగృహీత నరసి యేవగించి వలదని ముఖాముఖగఁ జెప్ప నోడి కవులు పరేంగిత జ్ఞాన ధురీణులై యుందు రని తలంచి "యిదిగోఁ జేసెద నదిగోఁ జేసెద" నని తుదకు బహుమతి గావించుట మాని వైచిరి. కృతి కన్య నడిగి నప్పటి సీతారామయ్య గారి యింగితము నెఱుంగఁ జాలక పోవుటయే గాక యియ్యెడఁ గూడ గ్రహింపఁ జాలక వీరు వారిని గుఱించి యగౌరవపు వ్రాఁతలను వ్రాసిరి.

ఆ గౌరవపు వ్రాఁతలను వ్రాసిన వ్రాయుదురు గాక. సందర్భము నైనఁ జూచుకొన నక్కఱ లేదా? "ఇదిగో నిచ్చెద నదిగో నిచ్చెద" నని బహుమాన మీయకయే కొంత కాలమునకు సీతారామయ్య గారు మృతి నందుటచేఁ తమ కృతి కన్య యగు పాణిగృహీతకు వైధవ్యము చేకూఱిన దఁట! అది కేవల వైధవ్యము గాదు. బాల్య వైధవ్యము! పాణిగృహీతకు వైధవ్యము సంభవించుటయు నా వైధవ్యము బాల్య వైధవ్య మగుటయుఁ బ్రపంచాతీత విషయములు! ఈ ప్రపంచాతీత విషయములను వీరు లోకమునకుఁ బ్రసాదించిరి. ఇది "నూత్నపుం గృతి" నిర్మించు ఫక్కి!

వితంతూద్వాహ మంతగా నిషేధింపఁ బడు చుండని యిక్కాలమున వీరి కృతి కన్యకు వైధవ్య మనుభవింప వలసిన యవసరము లేక పోయినను నన్యథాకరించుటకు వీరి మన సొప్పినది కా దఁట! కాని సహగమనము చేయించుటకు మాత్రము బుద్ధి వొడమిన దఁట! ఇట్టి బుద్ధి వొడముటయే నిక్క మగు నెడల నది విపరీత బుద్ధి యనుటకు సందియ మక్కఱలేదు. ఏమన? వైధవ్య యోగమే లేని పాణిగృహీతకు వితంతూ

ద్వారా మన నేమి? సహగమన మన నేమి? ఇది వింత మాట. ఇట్టి విం
త మాటలచే వీరు తమ తప్పిదమును గప్పిపుచ్చి లోటంతయు సీతారా
మయ్య గారిదే యని లోకమును ప్రతారణము గావింపఁ దలఁచిరి. కాని
వంచనము జయింప నేరదని వీ రెఱుంగరు.

నవీన నాగరికత కనుగుణముగ సర్వాంగ సుందరి యగు కృతి క
న్యను గామించి యట్టిద చేకూఱు నని కొండంత యాసతో నెదురు చూ
చు చుండ వాంఛా భిన్నముగ నిట్టి వికృతాకార యగు పాణిగృహీత
చేర వచ్చి నప్పుడు తిరస్కరించుటలో సీతారామయ్య గారి లోపమైన
నున్నదియు లేనిదియు లోకమే నిర్ణయించును గాక. సరస తిరుపతి వేంక
టేశ్వరుల వ్రాఁత యందలి సారస్యమును గూడ లోకమే పరికించునుగాక.

---

## అ స ం ద ర్భ ము లు.

---

పాణిగృహీతా శ్రవణానందములు రెండు నసందర్భములతో నిండి
యున్నవి. ఈరెండు గ్రంథములే గాదు. వీరి కవిత్వమే యసందర్భములతో
నిండి యుండును. మా చదువరులు చక్కఁగఁ బరిశీలింతురు గాక.

౧ "చ. తగుదుమొ లేదొ యంచు మదిఁ దత్తరపాటొక యింతలేక మీ
దగు కయితమ్ము సూచితిమి యందది యిందిది యంచు బద్దెముల్
దగులుతు రందుకోనమె మొసల్ దమరంపుదు రిక్కవుల్ వృథా
యగుఁ గద వీరి నమ్రతలహో! తగు వారి కివేల కాల్పనే?"

౧ ఆ ౫ పాణి.

తత్తఱపాటు=సంభ్రమము. అని యర్థము. తగుదుమో లేదో
యని సంభ్రమము లేక యన నేమి సందర్భించినది? "తగుదుమో లేదో

యని సందియము లేక" అని గాని "యాలోచింపక" యని గాని ప్రయోగించిన నీ యసందర్భమున కవకాశము లేక పోవును. కాని వీ రన్వయము చెడు నను సందియము లేక నుంతయైన నాలోచింపక యతి కొఱకుఁ దత్తఱపాటును గాంచిరి. ఈ తత్తఱపాటు వలననే వీరు శకట రేఫమును మఱచి పోయిరి. కానిండు. వీ రంత తత్తఱపడుచున్నప్పుడు మన మింక విమర్శింపఁ గూడదు.

౨ "క. విధవ లనేకులు గల రా
విధవలలో మొట్ట మొదటి విధవ యెవఁడు నా
నధమపు వేశ్యలఁ గూడెడి
విధవయె నా యనుభవమున వినిచెదఁ జుండీ"   ౨ఆ ౧౫-పాణి.

చనిపోయిన భర్త గల స్త్రీ విధవ. కాని పురుషుని విధవ యనుట యవివేకము. లోకోక్తి కనుకరణ మను నెడల వెధవ యనవలెను. అయినను నిది శ్రవణానందము నందలి లోకోక్తి కనుకరణ మనిన "నా కళ్ల" వంటిది గాదు. అది శబ్దము చెడి పోయినది. కాని యర్థ మొకటే. ఇది యట్టిది గాదు. ఇది స్త్రీ వాచకము. వీరు స్త్రీ పురుష భేదము నెఱుంగఁ జాలక పోయిరి. అధము లనిన బాగుండును. కాని వీరా యధమత్వము వేశ్యలకుఁ గల్గించినారు. సందర్భ మన్న నిట్లుండవలయును.

౩ "గీ. అభినయ మ్మది చూచిన యట్టు లయ్యె
గాన మీ రీతి చక్కని కాంతి గలుగు
పలు వరుస గల కలికుల కొలయు టరుదె
కవన మీ రెంటి కన్నను గష్ట మగునె?   ౩ఆ ౨౭ పాణి.

చక్కని కాంతి గల పలు వరుస గల స్త్రీ లెల్లను గాన విద్యా విశారద లగుట యసంభవము. కవన మీ సంగీతాభినయముల కన్నఁ గష్టమైనదా యను ప్రశ్నమునకు వీరి కవిత్వము వంటి కవిత్వ మలవడుట క

ష్టము గాదని ప్రత్యుత్తరము నిస్సంశయముగ నీయ వచ్చును.

౮. మ. అన నచ్చేడియ భూషణ ధ్వనుల సొల్పవ్వారిగా నల్లఁ గ్ర
క్కునఁ గేళీ భవనమ్ము చెంతఁజని యానుల్ పోఁకలున్ దక్క గ
ల్గిన మేల్వస్తులు గూర్చి పళ్లెరమునన్ గీల్కొల్పి రాయుర్వర మె
ల్లను జూపెచను దెంచెనో! యనఁగ మెల్లన్ వచ్చి యచ్చేరువన్'
౩ ఆ ౫౦ పాణి.

అల్ల = ప్రసిద్ధిని దెలుపును. మంద మను నర్థము గూడఁ గలదు. గ్ర క్కున ననఁగా శీఘ్రముగ నని యర్థము. మందముగను శీఘ్రముగను న న సందర్భ మేమైనఁ గలదా? అల్ల యనఁగాఁ దిన్నగ నని వీ రర్థము చె ప్పెదరు కాఁబోలు! అల్లన నని గాని యా యర్థము రాదని తెలిసి కొందురు గాత. మఱియు ''నల్లఁ గ్రక్కున'' ననుచోట నున్న వేయిం చి నారు. దీనికిఁ గారణ మేమి? క్రక్కున యను శబ్దము లేదు. ఉన్నద నుకొని వీరు ద్రుతము పై సర ళాదేశము గావించిరి. గ్రక్కున యనియే శబ్ద స్వరూపము. అన్నా! భ్రాంతి యెంత పని చేసినది!

౫ ''గీ. గుబ్బల బెడంగు పిఱుఁదుల గొప్ప తనము
మేని తళతళలును మోము మిసమిసలును
గలికి యైనంత మాత్రన గల్గు నిక్క
తమున మెచ్చితి నంచెనఁ దలఁతు వేమొ'' ౩ ఆ ౫౧ పాణి.

సుందరములైన స్తనములును బృథుల నితంబమును దళతళ మను శ రీరమును మిసమిస లాడు మోమును స్త్రీ యైనంత మాత్రముననే (అనఁ గా నెల్ల స్త్రీలకును) గలుగు నఁట! ఇది ప్రకృతి ధర్మమా? వీరు గావిం చిన నియమమా? వీ శ్లోక వేళ ''కలికి'' యను శబ్దమును మేము కేవ ల స్త్రీ పర్యాయముగ వాడి యుండలేదు. కలికి యన సుందరి. కావు న సుందరియైన నిట్టివి గలుగు నని చెప్పవత్తు రేమో. అట్లే చెప్ప వత్తు

లేని నది పిచ్చియూహా. ఏమనఁ? సుందరి యైనంతనే యిట్టివి గలుగవు. సుందరి యెట్లగును? ఇట్టివి కలిగినఁ గాని సుందరి గానేరదు.

౭. ఉ. కలదు ధనమ్మనంతముగఁ గంటికి మింటికి నంటు మాడుగుల్
గలవు నమస్తమును గలదు గాని యెుకించుక లేని వారిలో
పల నొకరుండ నియ్యబలఁ బాణిగృహీతిగఁ జేయనేఁగో
ర్కుల కెంగాని సంపదలు కుంకుమ లేని కులాంగనా మణుల్. ॥
౩ ఆ ౭౧ పాణిగృహీత.

ఉనాయునకు నమస్తమును గలవఁట! కాని జలజాక్షిని బాణిగృహీతగఁ జేయఁగ పోయిన నేమియు లేని వాఁడయి పోవునఁట! పాణిగృహీత యన లంజె యని మా చదువరు లిదివఱకే యెఱుంగుదురు. లంజెను లంజెగాఁ జేయుట యన నేమో మాత్ర మెఱుంగరు. మేము నెఱుంగము. ఎవరు నెఱుంగరు. ఎవరు నెఱుంగనిది నరన తిరుపతి వేంకట కవులు మాత్రి మెఱుంగుదురు. తా మెఱింగినది వీ రెల్లఱకుఁ దెలియఁ జెప్పుదురు గాత.

౭ ఉ. అకటా! నే నటు తాళువాఁడ, నట నీవాకంబవుం జాటునఁ
వికచాబ్జమ్ము లిరుం గెలంకులను నావిర్భావముం జెంద ని
న్నక వీక్షించుము లజ్జ కొజ్జ వయి యానందింపఁ గాఁ జేయు నా
ప్రకృతిఁ లోనఁ దలంచినంత మది నీరంబౌ కురంగేక్షణా!
౩ ఆ ౭౭ పాణి.

ఇత్యాది యుదాతుని పరితాపము. వికచాబ్జమ్ము లన జలజాక్షి పోగ కన్నులు. అవి రెండును గంబమున కిరు గెలంకుల నున్నవఁట! ఇది యెట్లు సంఘటించును? కంబము చాటున నున్న రెండు కన్నులే గాక మొగము కూడఁ దిరోహితమై పోవును. కావున నొక ప్రక్క కొఱగిచూడవలెను. ఒఱగిన రెం డబ్జములు నొక్క దిక్కుననే యావిర్భవించును.

ఇఁక సిరు గెలంకుల నెట్లు సంభవించును?

౮ ॥గీ. తనదు చిత్తమ్ము నేనియుఁ దగిన సొగసు
గలుగు చెలి మిన్న కడ కంపఁ గరలి రాదు,
అట్టిచోఁ గేవలాన్యుల నంప నగునె?
దార్త్యమున కన్న సతి పొందు తప్పిదంబె?" ౩ ఆ ౮౩ పాణి.

సౌందర్య వతియగు కాంత చెంత కంపినచో (అనఁగా సుందరిని జూచినచో) నట నుండి మనసే తిరిగి రాదు. అట్టి యెడలఁ గేవలాన్యుల నంపఁ దగునా? ఇంతవఱకు సందర్భముగనే యున్నది. కాని తరువాత "దార్త్యమున కంటె సతి పొందు తప్పిదంబా" యనినారు. ఇది దేనితో సంబంధించునో సరస తిరుపతి వేంకట కవులే తెలిపెదరు గాక.

౯ ॥చ. అరమర లేక చిన్నతన మాదిగ నొక్కటిగ్గమై పరస్పర
స్మరణము దక్క వేరొక విచారము దూరముఁ జేసి విప్రలం
భరసము వెళ్లఁబుచ్చుచుఁ బ్రపంచ మెఱుంగనియట్టి యుగ్మముల్
విరహము పాలుసేయు నవివేకికి ధాతకు జన్మ మున్నదే?"
౪ ఆ ౬ పాణి.

ఈ పద్దు నాతఁడు దూతునిచే జలజాక్షి చెంత కంపఁ బడిన రాయబారి. మఱియు జలజాక్షికిఁ దోలి విటుఁడు. ఈ రాయబారియు జలజాక్షియుఁ జిన్నతనము మొదలు అరమర లేక యొక్కటియై యుండు వారఁట! మఱియుఁ బరస్పర స్మరణము దక్క వేఱొక విచారమే లేక విప్రలంభ రసము వెళ్లబుచ్చుచుఁ బ్రపంచ మన నెట్టిదో యెఱుంగక యుండు వారఁట! "అరమర లేక చిన్నతన మాదిగ నొక్కటియై" యన వియోగ మన నెట్టిదో యెఱుంగక యెల్లప్పుడు నొక్క చోటనే యుండి యని యర్థము. పరస్పర స్మరణము తక్క నితర విచార మెఱుంగక యన నెప్పుడును బరస్పర సమావేశ లాభము నొందక వియోగము ననుభవిం

చుచు నని యర్థము ఈ యర్థమునే ముందుగల "విప్రలంభ రసము వెళ్లఁ బుచ్చుచు" నను వాక్యము స్థిరీకరించు చున్నది. మొదట వియోగ మెట్టిదో యెఱుంగక యనినారు. ఇప్పుడో సమావేశ మెట్టిదో యెఱుంగక యెల్లప్పుడును వియోగమే యనుభవించుదు నని చెప్పినారు. ఇది యెంత సందర్భముగ నున్నదో చదువరులే యూహించుకొందురుగాత. అంతటితోఁ గుదుర లేదు. అట్లు విప్రలంభ రసమును వెళ్లఁబుచ్చుచుఁ (దుఃఖాతిశేకముచే) బ్రపంచ మన నెట్టిదో యెఱుఁగని వారిని విధాత విరహము పాలు చేసెనఁట! ఆహా! వివేక గరిమ! విప్రలంభ మన నేమో విరహ మన నేమో యరర మర యన నర్థమేమో యొక్కటియై యన నేమో వీరికిఁ దెలియదు. వీరికి విద్వత్కవి బాలకళానిధి బాల సరస్వతి యను బిరుదముల నిచ్చిన మహాత్ము లెవరో గదా!

౧౦ "మ. జడమీవయ్యు జగమ్ములెక్కతన నుచ్ఛ్వాసమ్మునంబొల్చు న
ట్టిడు నీకుఁ సహకారియాట ననుబోటిం జేర్ప నంకించి నా
యెడుగుఁ వెన్కమఱల్చెదీ, వొరులతాపార్తిఁ హరింపఁ గదా
పుడమిం బుట్టితి వాతపత్రమ! నినుఁ బోలుఁ దలఁ దాల్పగఁ"
౨ ఆ ౩౫ పాణి.

ఎక్కతన=ఏకారణము చేతనని యర్థము. కాని యేనని కారణము చేతనని యర్థము లేదు. ఎకారణము చేత జగమ్ము లుచ్ఛ్వాసమునఁ బొల్చునో యట్టి వాఁడఁట! ఏమి సందర్భముగనున్నది! దిద్దుకొందురుగాత.

౧౧ "ఉ. తల్లిని దుష్టురాలను చెదఁ దలపోయుచుఁ దండ్రి యోగ్యతా
భ్యుల్లసనంబు నూరక యహో! యని మెచ్చుచు సారెసారె క
ప్పల్లవ పాణి చెయ్యుల జపం బొనరించుచు నేగి నున్న వా
రెల్లఱు నంతరాయమగు టెంతయు శాంతులు కోడెకాండ్రఁ"
౩ ఆ ౩౭ పాణి.

ఈ యేగిన యూతం దుదారుఁడు. జలజాక్షితో నడబాపి తన నింటి
కిఁ దీసికొని రమ్మని యాప్తుల నంపుటచేఁ గల్గిన దిట్టుట సందర్భముగనే
యున్నది. కాని చాలఁ గాలము క్రిందటఁ జని పోయిన తండ్రి యోగ్యత
ను గొని యాడుట యేమి సందర్భము? తండ్రి చనిపోవుటచే యోగ్యుఁ
డందురా? అనుఁడు! మహా కవులు!

౧౭. ఉ. చిక్కిన మేనితో వగపుఁ జెందెడి డెందముతో స్వసఃప్రభన్
దక్కిన మోముతోఁ దనదు దాపునకున్ జను పుత్రుఁ దల్లిదా
మిక్కిలి గారవించి మును మించిన వెంచక పై నొకప్డు పెం
పెక్కిన ఫక్కి నీతి జనియింపఁ బ్రసంగ మొనర్చె నీగతిన్"

౪ ఆ ౩౮ పాణి.

తన దాపునకుఁ జను పుత్త్రునిఁ దల్లి గారవించిన దఁట! చను ధాతు
వు గమనార్థకము. ఆగమనార్థకము గాదు. తనదాపునకుఁ జను, ననఁగాఁ
దనదాపునకు వచ్చునను నర్థములేదు. దాపున కుండి పరం బను ప్రయు
క్తంబగునపుడు చనుధాతువు ప్రయోజ్యము. ఈసందర్భము వీరెఱుంగరు,

౧౮. ఉ. వచ్చెడి కైతుఁం గని జవా బెవ రిత్తురు? సాహుకార్లకు
న్నచ్చెడి రీతిఁ జెప్పఁ దగు నాయకు లెవ్వరు? తండ్రి నాఁడె తా
నిచ్చిన సొమ్ము పుచ్చుకొను టెవ్వరు? కోరెడివారి కప్పు లి
ప్పించు టదెవ్వ? రెక్కడికి నేగిన నక్కడ కాఁపురమ్ములా?"

౪ ఆ ౪౧ పాణి.

తా ననఁగా నెవరు? ఈ "తాను" గారు తండ్రి నాఁటివారు. తండ్రి
గాఁడు. "నీతండ్రి యిచ్చిన సొమ్ము పుచ్చుకొను టెవ్వరు?" అని గ్రంథక
ర్తల యభిప్రాయము. అది చెడి పోయినది.

౧౯. ఉ. అప్పలిఁ జూచు టెట్లు? లిఁకనయ్యెడ కేగు నుపాయ మెద్ది? యే
రొయ్చొము చేసినన్ జనని యొప్పెడి" నంచుఁ దలంచు నాతలో

వచ్చపలాక్షి యయ్యెడను నాత్మ పురమ్మును వీడి మున్నె తా
వచ్చుటఁ జేసి కమ్మఁగఁ వ్రాసి తనంతన యంపె దూతికే "

౪ ఆ ౫౯ పాణి.

ఒచ్చెము అనఁగాఁ గొఱఁత, న్యూనత. అవమాన మని రెండవ యర్థము "ఏ మాయఁ జేసిన జనని యొచ్చెము" నని గ్రంథకర్తల యభిప్రాయము గాఁబోలు! అది యవమానముగాఁ బరిణమించినది!

౧౫. ఉ. ఇంతియ కాక యున్న నిఁక నేపని నేనియు మాను టొప్పగా
కింతిరొ! నీకు నుత్తరము నేనియు వ్రాయన? యంత పందనే?
కంతునిసాక్షి నేఁడు నిను గాంచితి నెమ్మన మెప్ప టట్లని
శ్చింతతఁ గాంచె నింతయును సిద్ధము నిమ్మన నమ్మకుండినన్"

౪ ఆ ౭౪ పాణి.

పంద=మందుఁడు, భీతుఁడు, సమర భీరుఁడు నని యర్థము. ఈ పదమున కీ యర్థములలో నేది చెప్పికొనిన నీ పద్యము సందర్భము గలది యగును?

౧౬. ఉ. ఒక్కనిఁ గూడి కాఁపురము నొప్పుగఁ జేసెడి చాన పొందు తే
పక్కని జారుఁ డన్న దురుపద్రవమున్ గలిగించు? వింటి నీ
చక్కని గాక సర్వ జన సమ్మతమై మళయాళ మందుఁ బే
రెక్కెడి నగ్ర జాతులకు హీన కులాంగన తోడి కూటముల్"

౪ ఆ ౯౪ పాణి.

"ఒక్కనినే గూడి కాఁపురముచేయు స్త్రీల పొందు జారుఁడను దురుపద్రవము నెట్లు గలిగించును? మళయాళ దేశము నం దిట్లు గాక యగ్ర జాతులకు హీన కులాంగన (ఇక్కడ బహువచనము వేయవలెను) తోడి కూటముల్ వింటిని" అఁట. ఇం దేమైన సందర్భ మున్నదా?

౧౭. శా. పోనీ స్త్రీలు పునర్వివాహమునకున్ బోరాడి వాదించుచు వి

జ్ఞానుల్ పండితు లేమిపాపము ధనార్శ గూఁతు వృద్ధాత్ముఁడౌ
వానిన్ జేర్చు సపాత్రుఁ గూడ దన రవ్వాఁ డిచ్చు నన్యోదకా
లానందమ్ము నెయిర్ భుజింతు రిదియన్యాయమ్ము గాకుండునే?
౪ అ ౧౧౪ పాణి.

వృద్ధాత్ముఁ డనఁగా వృద్ధుఁ డని వీరి యభిప్రాయము. కాని యాత్మకు బాల్య యౌవన కౌమార వార్ధక్యావస్థలు లేవని వీరికిఁ దెలియదు.

౧౫ గీ. ఎవరు పూర్వపు టాచార మెఱుఁగు వారొ
వారలకు శాస్త్ర ముత్తర వాది యిచటఁ
దక్క వారల కీ జోలి తగుల దెవ్వ
రేని నడిగిన నోరెత్త రిట్టు లనిన॥ ౪ అ ౧౨౩ పాణి.

ఎవరు పూర్వాచారము నెఱుంగుదురో వారికి శాస్త్ర ముత్తర వాది యనుట యీసందర్భము. పూర్వాచారపరాయణులకు శాస్త్ర ముత్తర వాది కాని పూర్వాచారము నెఱింగి నంత మాత్రమున వారి కుత్తర వాది కాఁ జాలదు. ఆచారములను మార్చికొన వలె నని ఘోషించు సంఘ సంస్కర్తలకుఁ బూర్వపు టాచారములు తెలియవా? వారికి శాస్త్ర ముత్తర వాది యగుచున్నదా? శాస్త్ర ప్రకారము వర్తించు వారెవరైన నున్న వారి కుత్తరవాది యగును. ఈ సందర్భమును వీ రెఱుఁగఁ జాలక పోయిరి.

౧౬ సీ. ముక్తి కామిని తోడ ముచ్చటించిరి గాని
వెల వెలందులఁ గాంచి కులుక రైరి
ఉపనిషత్కాంతల నుంచుకొనిరి గాని
పడుపు తొత్తుల యానఁ బాఱరైరి
సాహితీసతి తోడ సరసమాడిరి గాని
కులవిహీనలఁ జేరఁ దలఁప రైరి

కీర్తిభామినులకు మూర్తినిచ్చిరి గాని
గుత్తలంజెల పొందు గోర రైరి
గీ. తరతరమ్ముల నుండి యిం దనుక మీకొ
లమ్ము వారలు నేటి కీ లలన కతనఁ
గాలమునకు నీకు నిహ పరమ్ములకు నొక్క-
"పెట్టెఁ జెడఁ దగినంత యిక్కట్టు వచ్చె" ౫ ఆ ౧౫ పాణి.

మన పూర్వులు ముక్తి కాంత తోడను నుపనిష త్కాంత తోడను సాహితీ సతి తోడను కీర్తి కాంత తోడను సంబంధము గలిగి యుండిరే గాని నీ వలె భోగము వాండ్రతో సంబంధము గలిగియుండ లేదు. నీకే యీ దుర్బుద్ధి పుట్టినది. అనవలెను. మన పూర్వు లందఱు ముక్తి కాంతాదులతో నుండిరి. నేటి కీ జలజాక్షి వలనఁ గాలమునకును నీకును పోఁ గాలము వచ్చిన దనుటచే సందర్భము చెడినది. పద్యము వ్రాసితి మను నుత్సాహమే గాని వీరికి సందర్భముగ నున్నదియు లేనిదియుఁ దెలియదు.

౨౦. ఉ. వైదిక జాతిలోఁ బొడమి వారని కల్మికి నెల్లవె యని
ర్వేద మనమ్ముతో నిటు వివేకము దక్కి కళత్ర యౌవన
శ్రీ దిగులొందఁ బాడు వెలచేడియ నుంచెడి నిన్ను బోటికిన్
మాఁడిరి సేయ నీ భువన మండలి నొండొకఁ డుండఁ బోలునే?"
౫ ఆ ౧౭ పాణి.

ఉదారుఁడు పాడు వెలచేడియ నిదివఱకే యుంచినాఁడు. అగుటచే నిట "నుంచెడి" నను తద్ధర్మార్థక క్రియ యప్రయోజ్యము. "ఉంచిన" యని భూత క్రియను బ్రయోగింప వలెను.

౨౧. ఉ. ఇప్పటి కైతగాం డ్రహహా! యింగిలి పీసొక యింత నేర్చి పైఁ
జెప్పెద రాంధ్రపుం గయిత సీ! యవి పండితు లాదరింతురే?
తప్పుల కుప్పల కృతులు తంపటఁ బెట్టుట కేనిఁ బూర్వ మం

దొప్పిరే? వీరిఁ జూచియొకో? యూరక నీకుఁ బనించె వేదుఱుల్'
ని అ గిర పాణి.

ఇప్పటి కవు లింగిలీషు చదివి తెలుఁగులోఁ గవిత్వము సెప్ప వారఁ ట! అక్కాలన వారి కృతులు తప్పులు కుప్పలఁట! పూర్వ మందు (మన పూర్వులు) అట్టి కృతులను దంపట పెట్టుటకైన నొప్పికొనలేదఁట! పూర్వకవు లెవ్వరైన నింగ్లీషు చదువు కొనినారా? పూర్వము మన దేశము లో నింగ్లీషు భాష యుండెడిదా? ఆహా! విజ్ఞానము! నిజ మాలోచించు నెడల వీరి కంటె నింగ్లీషు చదివి తెనుఁగులోఁ గవిత్వము సెప్ప వారే ఘను లని నిస్సంశయముగఁ జెప్పవచ్చును. ఏమన? ఇంగ్లీషు చదువు కొనిన తెలుఁగు కవులు దేశ చరిత్ర జ్ఞానము గలిగి యుందురు. మహా కవుల మని విఱ్ఱవీఁగు వీరి కా జ్ఞానము లేదు. ఇంగ్లీషు చదివి తెలుఁగు కవిత్వము సెప్ప వా రజ్ఞాను లని తిట్టుచు వీరు స్వయముగఁ దమ యజ్ఞానమును బైటఁ బెట్టుకొనిరి. సూది కొఱకు సోదెకుఁ బోగాఁ బ్రాఁతలం కులు బైటఁ బడినవఁట! ఇంగ్లీషు చదివిన యాంధ్ర కవులను దూషించుట కేమిగాని ముందు "కైతగాంధ్రు" శబ్దమును వీరు సమర్థింతురుగాక.

౨౨. చ. మునుపు మహాకవీంద్రులు సముజ్జ్వలభక్తి నొనర్చు కబ్బముల్
వినుతికి నెక్కఁ గాని యవివేకుల కూఁతలు దాటి యాకులం
దున నశియించె నోటఁ బడు తుంపురు లేనియు నిప్పుడచ్చు వ
చ్చిన కతనన్ జగాన విలసిల్లెడి మేటి కృతుల్ నశించెడిన్"
ని అ గిజ పాణి.

పూర్వ కవీంద్రులు వ్రాసిన పుస్తకములు వినుతి కెక్కినవి కాని యవివేకుల కూఁతలు దాఁటి యాకులలోనే నశించినవి. ఇప్పు డట్లు గాదు. అచ్చుకూటములు వెలయుటచే నోటి యందుఁ బడు తుంపురులైన విలసిల్లుచున్నవఁట! గొప్ప కావ్యములు మూలఁ బడుచున్నవఁట! నోటియందుఁ

బడు తుంపురు లన నేమో మాకుఁ దెలియకున్నది. నోటఁ బడు నసఁగా నోటినుండి యని వీరి యభిప్రాయము గాఁబోలును! ఈ యర్థ మిందు రాదు. కాని యిప్పు డచ్చుకూటములు వెలయుటచే దుష్ప్రబంధములు గూడఁ బ్రకటింపఁ బడు చున్న వని మేము నంగీకరింతుము. కాని యీ మంచి చెడ్డలను మా చదువరులే నిశ్చయించుకొందురు గాక.

౨౨॥గీ. కాల మహిమమ్మొ గాని యే కాలమందు
వచనము రచించు వారు కవనము నందు
పేరు గాంచిరి యెంతటి పేద తనము
వచ్చెఁ గవితా లతాంగి కివ్వారి కతన.

క. అపశబ్దమ్ములతో వచ
నపుఁ గవితలు మొదలు వెట్టి నారాయణ! మూ
ర్ఖపు మనుజు లక్కటా! కవి
త పదమ్ములు విఱుగఁ గొట్టెదరు నిర్దయులై.

గీ. సంస్కృతాంధ్రమ్ము లందు వచన కవనము
మున్ను రచియించు వారలు నున్న వార
నర్ఘ మగు పాండితియును బద్య కవనమ్ము
గలిగి విద్యావిదుల మెప్పు గాంచు వారు.

గీ. పాలను భజించువారు యవాగువొక్క
యపుడు ద్రావిన రిక్తు లంచనరువారి
సరి కదా? వారి కదియు యశము ఘటించు
లేమినది ద్రావువారి కాలీల యొల్లు?"

౫ ఆ ౫౮ మొదలు ౬౧ వరకు పాఁకి.

వచన కవనము వీరి కిష్టము లేదు. అగుటచే సందర్భానందర్భము నరయక వీరు వచన కవనమును దత్కర్తలను నిందింతురు. ప్రథమమున

నే కాలమందును వచన కవనము రచించువారు లేరనిరి. కాని తరువాతఁ బూర్వము సంస్కృ తాంధ్రముల యందు వచనము రచించు వారు మిగుల వైదుష్యమును బద్య కవనమును గలిగి వెలయు వారనిరి. అఖండ పాండిత్యమును బద్యకవనమును గలిగిన వారు గద్య కవనము గావింప వచ్చును గదా? అట్లయిన వచన కవనము గావింప రా దననేల? ఇది యిట్లుండ నిచ్చి వచనమును వ్రాయు వారు పద్య కవనమునఁ గూడఁ బేరు పొంది యుండవలె నను విషయమును విమర్శింతము. వచనము వ్రాయు వారు పద్య కవనమునఁ బ్రసిద్ధి వహించి యుండవలసిన యవసరమేమి? వచన కవనము గావించిన యపయశమును బాయుటకా? అట్లు గాక వారి పద్య కవనము వలన గద్య కవనమున కేమైన యాధిక్యత గలుగునా? ఏమియు లేదు. కావున నీ వాదము నిర్మూలము. అజ్ఞాన విలసితమును. కవనమునకు గద్య పద్య విభేదము లేదు. ఈ విషయమును మేముపక్రమణికలో విస్పష్టము గావించితిమి. వీరు వచన కవులు కవిత పదములను విఱుగఁ గొట్టు చున్నారని వ్రాయించినారు. ఈ సందర్భమున మేము చదువరులపై నొకభారమును మోపుచున్నారము. ఓ చదువరులారా! పై పద్య గమనిక యెంత సరళముగ నున్నదో పరీక్షించి కవిత పదములను విఱుగఁ గొట్టు వారు వచన కవులో వీరో తెలుపుదురుగాత.

౨౩. చ. ఇపు డిఁక నొక్క కర్మ మది యేమన? నేర్చిన యంతలోనఁ గ
బ్బపుఁ బను లాచరింప నది పండితులౌ కవులొప్పఁ జూచి "యా
కపితము సెప్ప నేల!" యని గాఢముగాఁ దల వాయఁ దిట్టి దా
ని పయి విమర్శనం బొనఁడు నింపుదు రంతకు ముమ్మడుంగగన్"

గీ ౧౧ గీ ౨ పాణి.

మా విమర్శనమునకుఁ గారణమిా పద్దెమున వీరే చెప్పిరి గావున నీ పద్యము నిఁక విమర్శింపఁ బనిలేదు.

౨౫॥చ. ఎరు పోక యింత లేక చరియించుటచే నల కాంతపైఁ మన॥
బరిగి యదెంత ద్రిప్పినను నట్టిటు తాఁ జలియింప దయ్యె న
త్తరుణికి నంతకున్ మునుపె దన్మయమయ్యె మనోవికార, మా
యిరువురి లోపమేమొ? యట నీతని దే యపరాధ మెన్నొయిన్॥
౫ ఆ ౮౩ పాణి.

ఎరుసు అన నీర్ష్య యని యర్థము. కవి జలజాక్షి విషయములో నీర్ష్య యింతయు లేకుండఁ బ్రవర్తించుటచే నాతని మనము జలజాక్షిపై లగ్నమైన దఁట! ఈ కవిని సంస్థాన విద్వాంసుఁడుగా నుంచుకొనుఁ డని యుదారునకు జలజాక్షియే బోధించినది. అట్టి విషయమున నిచ్చట నెరుసు అను పదము నేల ప్రయోగింపవలెను? వీరి కే శబ్ద మే సందర్భమునఁ బ్రయోగింపవలెనో తెలియదు. ఈ శబ్దము నెట్టి స్థలమునఁ బ్రయోగింపవలెనో వీరికిఁ దెలుపుటకుఁ దిమ్మయ విరచితమగు రాజశేఖర విలాసము నందలి యొక పద్యము నుదాహరించుచున్నారము.

॥గీ. వారిలోన నగ్ర వనజాక్షి చల్లాంబ
మఱియుఁ జిన్న పొలఁతి మల్లికాంబ
సవతు లెరుసు లేక సతతంబు మెలఁగుచు
సవతు లేక యుండ్రు సమ్మదమున॥

౨౬ ॥గీ. స్త్రీకి స్వాతంత్ర్య ముండుట చెల్ల దంచుఁ
జెప్ప మను వంత వెఱ్ఱియే? చెడి కొలమ్ము
నల్ల గంగను గల్ప దే? యెఱుఁగ నేర
కూరకయ శాస్త్ర కర్తల మీఱ నగునె?॥ ౫ఆ ౮౯ పాణి.

శాస్త్ర కర్తలను మీఱ నగునే? యనుట యసందర్భము. శాస్త్ర కర్తలను మీఱరు. దాఁటెదరు. శాస్త్రములను మీఱెదరు.

౨౭ ॥క. కాకమ్మ లఱచె మున్నే,

"కో కో" యని కోళ్లు గూసెఁ గోకమ్ములు సు
(శ్రీ) కలిమి విడ్జి పోఁగ ది
వాకరుఁ డుదయించెఁ దెల్పె వడలె జగమ్ముల్" ౫౯ ఆ౧౮౧పా.

కోళ్లు "కో కో" యని కూసిన వఁట! ఇది వింత మాట. కోళ్లు "కొక్కొరోకో" యనికూయును గాని "కోకో" యనికూయవు. వీరు శ్రవణానందమున "ఉ ఉ ఉ ఊ ఊ" యటంచుఁ గోళ్లు కూసె నని వర్ణించిరి. ఇందుఁ "గో కో" యని కూసె ననినారు. వీరు చేతికి వచ్చి నట్లెల్ల వ్రాయుదురు గాని ప్రకృతి ధర్మమును బాటింపరు. కాని పాణిగృహీతా శ్రవణానందములు రెండును నూత్నపు గృతులే. ఇది యిట్లుండ నీ పద్యమున నింకొక విశేష మున్నది. కాకులు కూసిన వఁట! కాని యంతకుముందే కోళ్లు కూసిన వఁట! ఆహా! ఈ ద్రావిడ ప్రాణాయమెందులకో. ఓ చదువరులారా! మీ కిది వింతగాఁ దోఁప వచ్చును. కాని యిందు వింత పడవలసిన యవసరము లేదు. ఏమన? వెరసి లో వేంకటేశ్వరులు గారు ద్రావిడులు గాదా?

౩౮. ఉ. ఎంతటిభాగ్యమే?యనుచు నెంతయదృష్టమొ?యంచు నెంతబల్
వింత తె? యంచు నెంత పొరలేని తలంపులెయంచు ముక్కుపై
వింతులు కేలు వట్టికొని మెల్లపుడుక నుతియించు నాకు నీ
వంతయె నిక్కమైనను రవంతయుఁ గూడవు జీవనస్థితుల్ "
౬ ఆ ౯౨ పాణి.

ఇందలి "నుతియించు" ననునది జలజాక్షికి విశేషణముగుచున్నది. కాని యింతులకగుటలేదు. ఇంతులకు విశేషణమని గ్రంథకర్తల భ్రమ. ఇది భ్రమయే. దిద్దుకొందురు గాక.

౩౯. గీ. భార్యఁ బాలింపుమని నిన్నవచ్చియున్న
యుత్తరమ్మునఁ జగురుననున్న యట్టి

తల్లి మాటను బాలింపఁ దలఁచుటో కో-
యే నెచటికేగుదాన? నిన్నిపుడు విడిచి"

౬ ఆ ౬౨ పాణి.

'చిగురు' అనఁగా నగ్రమని యర్థము కాదు. అగుటచేనిది యిట నంవర్తింపలేదు. వీరు "చివర" యను నర్థమున నెల్లయెడలఁ జిగురని యేప్రయోగించుచున్నారు వీరికీనతప్పని తెలియదు.

౩౦. చ. కళవళమందుచుం జెతలఁ గందుచుఁ గుందుచునున్న బోటి య
వ్వేల వలపుం దగండటకు వచ్చిన యంతన లేచిచూచి వె
క్కౌల దిగంద్రావి యాతని చవిం బడి కుల్కుఁగ సాగె నద్దిరే!
వెల చెలి కబ్బె నవ్విరహ వేదన తీవన శక్య మెట్లగుం"

౬ ఆ ౭౩ పాణి.

జలజాక్షి వెతలఁ గందుచు నుదారుఁడు వచ్చినంతనే విచార మడిగి యాతనితోఁ గుల్కసాగెను. వెల చెలికిఁ గల్గు విరహ వేదన దుస్సహ మెట్లగును. అఁట! ఈ తుదివాక్యము పూర్వ వాక్యముతో నేమైన సందర్భించినదా? మనోహరుఁ డరుదెంచి గారవింప నే కాంత కులుకకుండ గలదు? అట్టియెడ జలజాక్షి మాత్ర మేల కులుకకుండును?

౩౧. క. యమ్మారార్వ్యగారికి
నమ్మిన మీ దాసి చరణ నతముఖయై దం
డమ్ములు సారెకు మ్రొక్కుచు
నిమ్మెయి వ్రాసికొను మనవు లియ్యవి యయ్యా"

౬ ఆ ౯౭ పాణి.

ఈ "యమ్మారార్వ్యగా" రెవరు? ఉదారుఁడు గారా? ఆయనకిది పర్యాయ నామమా? కానప్పుడీ వికార మేమిటి? శ్రవణానందమున మధుసూదనున కుత్తరము వ్రాసి నప్పటి తెలివి తేటలు నైత మిప్పుడు

పయోగింప లేక పోయిరి. ఇది యిటు లుండనిండు. "ఇట్లు వ్రాసికొను మనవు లివియైన" వట! అన నర్థమేమో సరస తిరుపతి వేంకట కవులే సెలవీయ వలెను.

3౭ ॥చ. కడుపున కింత యన్నమును గట్టుకొనంగను బ్రాఁత చీరలే
నిడుఁ డిది చాలునా యసువులెంతకు నీచెడు మేన నుండు న
క్కడ దనుకన్ భవచ్చరణ కంజములన్ గనిపెట్టుకుండు నిల్
దుడిచెదఁ బ్రక్కలన్ బఱితేఁదొల్తటికర్మము నెంచుచున్ బ్రియా!
౬ ఆ ౧౦౫ పాణి.

"తినుట కన్నమును గట్టుకొనుటకుఁ బ్రాఁత చీరలును నిచ్చినఁ జా లు. నా మేనును బ్రాణము లెంత వఱకు నుండునో యక్కడ దనుక మీ పాదములను నమ్ముకొని యుందునని జలజాక్షి ప్రార్థించినది. కాని యక్కడ దనుకన్, అన నంత వఱకు నని గ్రంథకర్తల యభిప్రాయము. అది యిందు లేదు. దిద్దుకొందురు గాత.

---

## శ్ర వ ణా న ం ద ము.

౧ ॥ఉ. శ్రీయును వాణియున్ వలయు రీతిని జామరముల్ గ్రహించి కై
సేయ సమస్త సర్జర విచిత్ర కిరీట మణీ ఘృణీ నవ
శ్రీయుత పాద పీఠమగు సింగము తత్తడి మీఁద నొప్పు భ
ద్రాయుతమూర్తి శాంకరి ముదంబిడు వేంకటరత్న మంత్రికిన్"
౧ ఆ ౧ శ్రవ.

ఇందలి యసందర్భమును చూ గురువర్యులు కవితా విమర్శన ఖండన మున వివరించి యున్నారు. అద్దానినిట నుదాహరించు చున్నారము.

"ఇందు శాంకరి సింహ వాహనా రూఢయగు నప్పుడు లక్ష్మీ స

రస్వతులు వింజామరలు వీఁచుటయు; దేవతా కిరీట మణి శ్రీయుత మగు పాద పీఠ ముండుటయు; వర్ణింపఁబడినవి. సింహము నధిష్ఠించుట హయము నధిష్ఠించినట్లే. వారు సందర్శించిన నానా రాజులలో నెవ్వరైన హయాధి రూఢు లైనప్పుడు సైతము సింహాసనము నధిష్ఠించినప్పుడు పాదముల క్రింద నిడుకొను పీఠమును గాళ్లకుఁ గట్టుకొంటయు; వింజామరలు వేయించుకొంటయుఁ జూచి యుండిరి కాఁబోలు! సింహాసనము నధిష్ఠించి నపుడు పాద పీఠ ముండును గాని హయాది రూఢులకుఁ బాదపీఠ ముండదు. రికాబు లుండును. ఈ రికాబులును బాద పీఠములే యని చెప్పుకొన్న నిట్టి పాద పీఠములు సమస్త......శ్రీయుతము లని వర్ణింపఁ జనదు. ఏన్గుమీఁదఁ గట్టినట్లు సింహము మీఁదను గుఱ్ఱము మీఁదను జౌడోలు కట్టుట యుత్సవాదులఁ బ్రకర్షింపఁ బడు లక్క బొమ్మల యందుఁ దక్క మఱియెందును లేదు. కాన నిట సింగపు గద్దియ యని సవరించు కొనినచోఁ గొంత బాగుగనుండును. మఱియు నింకలి ‹‹ వలయురీతి ›› ననునది యతికి వలయురీతి లేకయది అక్కఱ లేని రీతిని వీఁచుట లేదని యమూల్య మగు నర్థము నిచ్చుటకా? ››

౨ ‹‹సీ. ఏనాతి కొక గుబ్బ గాన శాస్త్రంబు రెం
డవ గుబ్బ సాహితీ డంబరంబు
ఏనాతి యిలు సత్కవీ శానవంబు రెం
డవ యిల్లు చతురాస నాసనంబు
ఏనాతి ప్రియ శిష్యుఁ డానాకు సంభవుం
డటు మీఁది శిష్యుండు వ్యాసమౌని
ఏనాతి పుత్రు లయ్యేడ్వురు మునులు దే
వ మనుష్యు లెల్లరుఁ బాత్ర భూతు
గీ. లట్టి జగదేక సామ్రాజ్య మధిగమించి

వీణ చేఁబూని పాట గావించి మగనిఁ
గరఁగఁ జేసెడి యవ్వాణి వరము లొసఁగు
రాజ హితుఁడగు వేంకట రత్న మణికి.

౧ ఆ కి క్రవ.

" ఇందు సరస్వతికి మొదటి శిష్యుఁడు వాల్మీకి యనియు నటుమీఁది శిష్యుఁడు వ్యాసమౌని యనియు మూఁడవ పాదమునఁ జెప్పఁబడి యున్నది సరస్వతి యొద్ద వీ రిరువురు విద్యాభ్యాసముఁ జేసిరని యే మహాకవి యుఁ జెప్పియుండ లేదు. అచ్చటచ్చటఁ గొందఱు కవులు సరస్వతి మాకుఁ దల్లి యనియు మఱి కొంద ఱుపాస్య దైవత మనియు, మఱియుఁ గొందఱు భార్య యనియుఁ జెప్పుకొను వాడుక గలదు. దానిం జూచి యీ గ్రంథకర్త వాల్మీకియు వ్యాసుఁడును సరస్వతికి శిష్యులని కల్పించెను, వీరు శిష్యులు గారు. సరస్వతి నుపాసించు వారు. మొదటి కవి వాల్మీకి యనియు రెండవ కవి వ్యాసుఁడనియు హృదయమున నుండుటచే నీయన సరస్వతికి మొదటి శిష్యుఁడనియు రెండవ శిష్యుఁ డనియు భ్రమసి వ్రాసి యుండును. ఇట్లు వ్రాయుటకు మఱియొక కారణము గూడఁ గనుపట్టు చున్నది. " సంగీతమపి సాహిత్యం సరస్వత్యాః కుచద్వయమ్ " అను శ్లోకార్థమును దస్కరించి " ఏనాతికొక గుబ్బ గాన శాస్త్రంబు రెండవ గుబ్బ సాహితీ డంబరంబు " అని మొదటి పాదమున వ్రాసి యట్లే రెండవ పాదమును గూడ వ్రాయఁ గడంగి యొక యిల్లు సత్కవీశానన మనియు రెండవ యిల్లు చతురానన నానన మనియుఁ గ్రమ భంగముగాకుండ నే నుడివెను. కాని చతురానన శబ్దముపై నానన శబ్దము వేయు టచింత్యము. ఇంతియకాక బ్రహ్మదేవుని నాల్గు మోము లందు సరస్వతి నివసించి యున్నదని కవులు ఘోషించు చుండఁగా నాననం బని యేకవచనము ప్రయోగించుట యప్రయుక్తము. జాత్యేక వచన మనుటయుం బో

లదు. బ్రహ్మకు నాల్గు మోములు గలవని యెఱుంగని వారలైన సమ న్వయించు కొందురను కొనుటకును చతురానన శబ్దము నాల్గు మోము లు గలవాఁడని మేలుకొలుపు చున్నది. ఇట్లు క్రమ భంగము గాకుండ వ్రాయుటకే వాల్మీకి మొకటి శిష్యుఁడనియు వ్యాసుఁడు రెండవ శిష్యుఁ డనియు నుడువుట. తుదకు విసుగుఁ జెంది నాల్గవ పాదము నెట్లయినఁ బూర్తిఁ జేయ నెంచి యందుఁ గ్రమ భంగమున కొప్పు కొనిరి ”

౧౯, ౨౦ పుటలు. అట్టహాసము.

3 “సీ. పాపిష్ఠ రాజుల పాలి దయ్యమ్ము సం
ధ్యా వందనమునకు బావ గారు
పరదేశ సంచార కరణమ్మునకు రైలు
జప తపమ్ముల కెల్ల సవతి తల్లి
ముక్తి కాంతా సంగమునకుఁ బారువుఁ గత్తె
సద్యశో వ్యాప్తికిఁ జాటు డప్పు
ఆనందమునకు దివ్యాంగనా సంగంబు
రాజసంబునకు గారాల కూచి

గీ. భాగ్య భోగ్యమ్ములకు నెల్లఁ బట్టుఁ గొమ్మ
యక్షుల వేత్తృత్వమునకు దివ్యాంజనంబు
సరస జనులకుఁ గర్ణ రసాయనంబు
కవిత యిట్టిది యని చెప్పఁగాఁ దరంబె?” ౧ ఆ ౧౩ శ్రవ.

కవిత్వము సంధ్యావందనమునకు బావ గారఁట! అనఁగాఁ గవులు సం ధ్యా వందనము సేయ రనుట. “ జప తపమ్ముల కెల్ల సవతి తల్లి ” య ని రెండవ పాదమునఁ గలదు. ఇది కేవల పద్య పూరణమునకే ప్రయో గింపఁ బడినది. కాకున్న స్వల్ప కాలములో ముగియు సంధ్యా వందనము సేయ నీయని కవిత దీర్ఘ కాలము సేయఁ దగిన జప తపమ్ములను జేయ నీ

యదని వాయెత్తి చెప్పవలెనా? దీనికేమి? కవిత సంధ్యావందనము సేయనీయదనుట యసందర్భము. ఇది కేవలము ప్రకృతి విరుద్ధము! వాల్మీకియు వ్యాసుఁడును సంధ్యా వందనమును మానుకొనిన ధర్మ బాహ్యులని యన వీరు సాహసింతురా? వారు తపోధనులు కారనఁ గలరా? తిక్కనాదుల విషయమునఁ గూడ నట్లనఁ గలరా? వారి యంతటి మహాకవులు గలరా? తిరుపతి వేంకట కవులు మానినా రేమో. కాని వీరట్లు మానుటయే నిజమగు నెడ నది కవిత్వమువలనే యని వారనుచ్చుటకు సాహసింప రని మేము నమ్ముచున్నారము. ఆధునికులలోఁ గూడ సంధ్యా వందనము సేయు కవు లెందఱు లేరు? మఱియు నిందే కవిత ‚‚పర దేశ సంచార కరణమ్మునకు రైలు'' అని వర్ణించినారు. ఇది మఱియు నసందర్భము. ఏమన? రైలు పర దేశ సంచార సాధనము గాని కారణము గాదు. కవిత్వమో. కారణము. సాధనము గాదు. అట్టి యెడలఁ గవితను ధూమ శకటముతోఁ బోల్చుటేటి సందర్భము?

౮ ‚‚గీ. కవులు నూతను లనియును గత నవీన
మనియు నాక్షేపణ మొనర్తు రంచు మేము
కొంచె మెఱుఁగుదు మైనను ‚‚క్రొత్త క్రొత్త
కొమ్మన'' యటన్న సామెత నమ్మినాము'' ౧ ఆ ౧౮ శ్రవ.

కవులు నూతనులే గాని కత నవీన మనుట యసందర్భము. ఏమన? ఇందలి కథ కల్పితము. ఈ మాట చెప్పకొనవలెను.

౯ ‚‚సీ. అతి రహస్యంపు సంగతికిఁ దాళపుఁ బెట్టె
మంచి చెడ్డలకుఁ జూపించు త్రోవ
కాలయాపనకుఁ జక్కని యుపాయం బమి
త్ర ధ్వంసమునకు ఫిరంగి గుండు
ఘన శౌర్యములకుఁ బెట్టిన పేరు దారిద్ర్య

భంజనమ్మునకుఁ దుపాకి పెంపు
యాప న్నివారణ కౌషధ ప్రాయమ్ము
తులలేని సుఖ దుఃఖములకుఁ ద్రాసు
గీ. ఆత్మ సంరక్షణమున కిమ్మైన కోట
సంశయమ్మునకు వినాశ సమయ మరయ
సకల లోకోపకారంబు సలుపు సుజన
మైత్రి కన్నను వేఱొండు మహిని గలదె?" ౧ఆ ౨౮ శ్రవ.

ఈ పద్యము జాతీయోక్తులతో నిండియున్నదని గ్రంథకర్తల తలంపు. కాని యొకటి రెండు సమంజసముగ నున్నవి గాని తక్కిన వన్నియు నాభాసములై పోయినవి. ఇందుఁ జివర "సుజన మైత్రి కన్నను వేఱొండు మహినిఁ గలదె" యని వ్రాయించినారు. ఈ లేని దేది? ఈ సచరాచర ప్రపంచమున వేఱొండు వస్తువే లేదని యపార్థము స్ఫురించుచున్నది. వీ రొక వేళ "సుజనమైత్రి కన్నను నుత్కృష్టమైనది మహినిఁగలదా?"యని మా యభిప్రాయము. కావున "నుత్కృష్టమైన" దను పదము నధ్యాహారము సేసికొనవలయునని వాదింపఁజూచెద రేమో? ఇది యసంగత వాదము. ఇట్టి పదము నధ్యాహారము సేసికొనుట కన్న సే పడికట్టు రాయియో తీసి వేసికొనుట మంచిది. కాని పడికట్టు రాయి లేకుండ వీరు పద్యమును గుదుర్ప లేకపోయిరి. ఎట్టి పద మధ్యాహార్యమో వీరెఱుంగరు.

ఉ॥చ. ఇలఁగల మంత్రి పుంగవుల కెల్ల అర్కుఁ దల దాఁటి బుద్ధిలో
పల గురువంతయై కవుల పాలిఁటి కల్ప నగంబు భాతిఁ గో
ర్కెలొసఁగు రామచంద్ర నగరీ నరసాధిపుఁ గూర్మి మంత్రియై
చెలమయ మంత్రి వర్ధిలె విశేష యశస్సిత దిక్తటీకుఁడై॥
౧ ఆ ౩౯ శ్రవ.

బుద్ధి యందు బృహస్పతి యంతటి వాఁడని గ్రంథకర్తల యభిప్రా

యము. ‘‘అందు’’ అని సప్తమీ ప్రయోగించుటకు ‘‘లోపల’’ అని నిర్ధారణ షష్ఠీ ప్రయోగించిరి. ఈ నిర్ధారణ షష్ఠీ ప్రయోజనము వీరికిఁ దెలియ నట్లున్నది.

‘‘ నిర్ధారణ షష్ఠికి లోపల వర్ణకం బగు ’’

నని చిన్నయసూరి.

౭ ఉ. పదునగు సన్న యన్నమును బట్టి వగల్చినఁ గాని జిహ్వ కే
ల్వాగలని మంచి నేయియును బాయసముల్ బలు పిండివంటలుల్
మదికిముదంబొసంగెడి ఘుమంఘుమఁ బొల్చెడి కాయగూరలుల్
బాదలఁ దదీయ పఙ్క్తిఁ దిని పోదురు బ్రాహ్మణు లెందఱేనియున్

౧ ఆ ౪ ౭ శ్రవ.

సన్న బియ్యపు టన్నమును నేయియు క్షీరాన్నమును పిండి వంటలును గాయగూరలును జెప్పి సూపము, చారు, మజ్జిగ మున్నగు వానిని జేర్కొనమి నియ్యది యసందర్భపు భోజనమై పోయినది. ఆది శబ్దమును ప్రయోగింపమి నీ యవస్థ తటస్థించినది. మృష్టాన్న మనినచో వీరికింత పద్యము వ్రాయవలసిన కష్టమును మాకు విమర్శింప వలసిన యవసరమును లేక పోవును.

౮ శా. ఆరూఢాఖిల భోగ భాగ్యములచే నా పద్మనాభమ్మ యం
దారోగ్యాయు రపార సౌఖ్య గుణగణ్యాకార సౌభాగ్య స
త్కారన్ వేంకట రత్న మంత్రి గనియెన్ గామేశ్వరీ నామ క
న్యా రత్నమ్మును సొంపు పెంపు వెలయన్ గామేశ్వరీ సత్కృపన్’’

౧ ఆ ౬౧ శ్రవ.

‘‘వేంకటరత్న మంత్రి కామేశ్వరీ కరుణచేఁ గామేశ్వరి యను కన్యను గనెను’’ ఇచ్చట నారూఢాఖిల భోగ భాగ్యములచే నను పద మెందులకు? కామేశ్వరీ జననమునకుఁ గామేశ్వరీ కృప కారణ మగుట న్యాయమే.

కాని యంతటితోఁ గుదురక యారూఢాఖిల భోగభాగ్యములు గూడఁ గా రణము లగుచున్నవి. అట్లయిన దరిద్రులకు సంతాన ప్రాప్తి లేదా? ఈ వ్యర్థ పద మసందర్భమును గలిగించినది. మఱియు ననిర్వాచ్యమను న పార్థమును గూడఁ గలిగించుచున్నది. ఇది గ్రహించి దిద్దుకొందురుగాత.

౯ ॥చ. వెలధన మింతయంచనిన వేగమె యాధన మిచ్చి మచ్చు మం
దుల వెరఁజల్లి నట్లు కడు దొంగ విలాసము లూను కట్టి బొ
మ్మలఁ గవఁ గూడువారి యధమంబగు జన్మము నొక్క జన్మమా!
వలచిన బాలికల్ గవయు వారిది జన్మము గాక తల్లిరో? ”

౧ ఆ ౯౦ శ్రవ.

బాలామణి వెనుకను ముందును గూడ డబ్బున కాశించి యెల్లరతోఁ బోవుట స్త్రీలకుఁ దగదని యనేక విధములఁ జెప్పినది. అట్టి కాంతలకు సౌఖ్యము లేదనినది. ఇట విటులను దిట్టినది. ఇది యసందర్భము. వీరి క విత్వమునకుఁ బూర్వ పర సందర్భ శుద్ధి లేదు.

౧౦ ॥ఉ. చిన్న తనమ్ము నందు సమశీల వయస్కులఁ బిన్న వారలన్
గన్నను గూడి యల్లరి యొనర్చుచు నుండఁగఁ జూచి పెద్దలే
మన్నను సర్వదా మన గృహమ్ముల నుండెడి వానికింత య
త్యున్నతి వచ్చెఁగా!” యనుచుఁ దోచును నాకు మనమ్మునమ్మదిన్

౧ ఆ ౯౯ శ్రవ.

మనమునఁ దోఁచునది యాశ్చర్యమా ముదమా? ఆశ్చర్య మనవలె ను. వీరు ముద మనుటచే మా కాశ్చర్యముగా నున్నది!

౧౧ ॥వ. ఇట్లు తన తనయ నొప్పించి యిప్పని యెట్లు సమకూరునని మనమ్మున యోజించుచున్నంత నొక్కనాఁడు దైవ వశమ్మున నమ్మధు సూదనుఁడు ”

“ యోజించు ” అనఁగాఁ “ గూర్చు ” అని యర్థము. “ ఆలోచిం

చు " నను నర్మము కాదు. గ్రంథకర్తల యభిప్రాయము. " యోచించు
చు " ననిన నేడేరును.

౧౨ ఉ. వచ్చుట కేమి గాని పయివారలు చూచిన లేనిపోని పె
ద్దచ్చలుపన్ని యీతని గుణమ్ములు మంచివి గావటంచుఁ దా
రచ్చట నచ్చటం బలికి యల్లరి సేతురు లోకులన్న బల్
ద్రుచ్చులుసత్య మెన్న రరె!లోకము మాయను మూఁకుచున్న దే

౨ ఆ ౭ శ్రవ.

ద్రుచ్చులన దొంగలని యర్థము. అపకీర్తిఁ గలిగించు వారు దొంగ లెట్లయ్యెదరు? ఇంతకంటె హాస్యాస్పద ముండదు. దిద్దుకొందురు గాత. దీనితోఁబాటు రస భంగమును గలిగించిన " మాయను " అను దానిని " మాయఁగ " నని దిద్దుకొనునది.

౧౩ ఉ. ఇంతకుఁదప్ప వేరొకటి యేదియు లేదిక నందియంబు కా
నంతయటన్న వృద్ధయను " నయ్యది సత్యమె లోకులైన వా
రెంతటి వారినైన నిటులెంచుదు రైనను వారివల్ల నా
వంతయు మీకుఁ గార్యమను నట్టిది లేదుగదా? తలంపఁగన్ "

౨ ఆ ౭ శ్రవ.

మధుసూదనుఁడు మహాకవి. కవులకు లోకులతోఁ గాక మఱెవ్వరితోఁ బని యుండును? " తిరిగి నాఁడను గదా! పర దేశములను విద్యా ప్రసంగములకై తలిరుఁబోఁడి " ( ౫ ఆ ౮౧ శ్రవ) అని వీరే మధుసూదనునిచే ననిపించినారు. ఇఁక " మీకు లోకులతో నేమిపనియున్న " దనునది యేమి సందర్భముగ నున్నది? గొప్పవాఁడైన కొలఁది లోకులతో నెక్కుడు సంబంధముండును కాని లోకు లా గొప్ప వానిని దిరస్కరింప లేకపోవచ్చును. అంతేగాని లోకులతో మధుసూదనునకుఁబని లేదనుట యవివేకము.

౧౪ ..మ. ధనమా? లోపములేదు విద్యయును మీదాస్యమ్మునం జేసి చే
కొనె సిక్కన్నయ రూపు రేఖలకుఁ దక్కుంగల్గు మా వారిలోఁ
గను కీర్తింగని హెచ్చు తగ్గు గడు వేడ్కన్ సాటిగో బోల్చి రీ
తిని వర్తింపఁగఁ జేయుచుండుటకు నింతేనెంతు స్వాంతమ్మునన్"
౧ ఆ ౨౨ శ్రీవ.

దాస్యమనఁ బరిచర్య యని యర్థము. దాస్యము చేసి విద్య గ్రహించిన దన గురుకుల వాసముఁ జేసి (గురు శుశ్రూషఁ గావించి) చదువుకొనిన దని భావము. బాలామణి మధుసూదను చేతఁ జదువుకొనినదా! లేదు లేదు. "మీ దాస్యమ్మున" అనఁగా "మీ దయ వలన" నని గ్రంథకర్తల యాశయము. కాని యీ యర్థము జెప్పుటకు వీలులేదు. సవరింప వలెను.

౧౫ ..సీ. గానమ్ము వంటి సత్కళల గల్గునే? వేద
విదుల కయ్యది యుఁ జక్కెదురు గాక" ౨ ఆ ౭౮ శ్రీ.

వేద విదులకు సంగీతము గిట్టదనుట ప్రకృతి ధర్మమునకుఁ గేవలము విరుద్ధము. ఏది యుఁ దోఁపమి నీ రీతిని సందర్భముగ నాల్గవ పాదమును బూరించిరి. ఈ రీతిఁ బ్రక్రమ భంగము కాకుండు నట్లు మాత్రము పాటు బడిరి. వేద విదులకు గానమునందల యాసక్తి యద్వితీయము. సంధ్యావందన కాల మతిక్రమించి పోవుచున్నను పాట పూర్తి యగు నంతదనుక వేద విదులు సభలోనుండి కదల కుండుట మే మనేక పర్యాయములు పరికించితిమి మా యనుభవము నకు విరుద్ధముగ నీ శ్రవణానందమునఁ జూచితిమి. ఇది నూత్నపుం గృతి గాదా?

౧౬ ..సీ. చక్కెర విల్కాని సామ్రాజ్య లక్ష్మి నాఁ
బ్రక్క నున్నప్డు చూపట్ట వలదె?
కేళికారీతిఁ జొక్కించు వేళలను జం

త్రపు బొమ్మ పోల్కెఁ గన్పట్ట వలదె?
ఎదురుగాఁ దోతెంచు నెడ విలాసంపు నం
పదల ప్రోవనఁగఁ జూపట్ట వలదె?
రతి పెంచుకొన్న గారంపు కీరంబు నా
భాషించు నప్డు గన్పట్ట వలదె?
గీ. విటుల మోహింపఁ జేసెడి వేళ లందు
మచ్చు మందుల బొమ్మ నా మసలవలదె?
సాని సాని యనంగనే సంబరంబె
వేరు రీతుల దాని సంసారి యనరె! ౨౮ ౯-౭ శ్రవ.

ఈ పద్య మిచ్చట నెంత మాత్రమును సంగర్భింపలేదు. బాలామణి యిదివఱకు విటుని మొగ మెట్టిదియో యెఱుంగదు. అట్టి దానికి విటుల తో నుండుమని బోధించుట సందర్భముగాని విటులతో నప్పు డట్లుండ వలదా? ఇప్పు డిట్లుండ వలదా? యని ప్రశ్నించు టేటి సందర్భము? దీనికి వెనుకటి పద్యమును ముందటి పద్యమును గూడ సందర్భముగనే యున్నవి. కాని యీ పద్యము మాత్రము పూర్వాపరములతో నెంతమాత్రమును సందర్భింపక "ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగ మన్నట్లున్న" దను సామెతను జ్ఞప్తికిఁ దెచ్చుచున్నది. సందర్భాసందర్భముల నరయక సరస తిరుపతి వేంకట కవులీపద్యరూపమునఁ దమ యభిప్రాయమును వెడలఁ గ్రక్కుకొనిరి.

౧౭. సీ. జైకడాఁటియు బనారసు కండువా దాఁటి
గబ్బి గుబ్బలకాంతి గంతులిడఁగ
గాగరా దాఁటి పైఁ గట్టు పుట్టముదాఁటి
తొడల యందంబడా వడినొర్వఁ
గజ్జెమ్ములనుదాఁటి గండ స్థలముదాఁటి

కమ్మలకాంతి యాగడముఁ జూపఁ
దలదాఁటి మొలదాఁటి తళుకు మీఱెడి మేల్మి
బంగారు జడ బరాబరులు సేయఁ
గీ. పార్శ్వగత వృక్షగళిత పుష్ప ప్రకీర్ణ
మై శుక పికాళికల కూజితాభిరామ
మై మలయ మారుతోపేత మై తనర్చు
నట్టి మాయేటి యొడ్డున నరిగి యరిగి ”

3 ఆ ౨౫ శ్రవ.

బాలామణి తాల్చిన కమ్మలకాంతి తొలుతఁ జెవులను దాఁటుచున్నదఁట! కమ్మలు చెవులకు వెనుక నుండునా? వీరు సందర్శించిన నానా రాజులలో నేరికైన నట్లున్నవి కాఁబోలు! కమ్మలుండుటచేఁ జెవుల కొక యందమే గాని కమ్మల కాంతి చెవుల పైఁ బ్రసరింపదు. గండస్థలముల పైఁ బ్రసరించును. కాని సరస తిరుపతి వేంకట కవులు కమ్మల కాంతిని గండస్థలములు గూడఁ దాఁటించినారు! ఇఁక నెక్కడ నాగడముఁ జూపుచున్నదో? చిత్రము! ఈ పద్యము నందే బంగారు జడ మొదటఁ దల దాఁటి పిదప మొల దాఁటిన దఁట! కమ్మల కాంతి చెవులను దాఁటు టెట్టిదో బంగారు జడ తల దాఁటు టట్టిదే. జడ మొల దాఁటిన దాఁట వచ్చును. కాని తల దాఁటుట యెందు నుండదు. ఈ పద్యమున వీరు దాఁట్లు వేయుటకుఁ జూచిరి. సమర్థులు! కాని యసందర్భములను బరికింపరైరి.

“శా. వన్నెల్ గుల్కెడి నవ్వు నెమ్మొగముతో వాలారు లేఁ జూపుతో
నన్నంబై యసియాడు నెన్నడుముతో జానైన చన్దోయితోఁ
గన్నుల్ చల్లఁగఁ జేయఁ జాలు వగతోఁ గంపించు మై దీఁటతో
వెన్నాడం గలవేణి కాభరముతో వెన్నాడెఁ దా నాతనిన్.

3 ఆ ౨౬ శ్రవ.

సది యొద్దున మధుసూదనునిఁ గలిసికొన నాతని వెన్నంటి పోవునపు
డు బాల మణి కా మ్మొగమున నవ్వు వన్నెలు గుల్కు చున్న దఁట! దీ
నికి వెనుకటి పద్యమున,—

"సీ. చెట్టు చెట్టునకు విచ్చిన పుష్ప జాలంబు
వర్షించు వలి పిల్ల వాయువులకు
నడు గడ్డునకుఁ బల్లవాంతరములనుండి
కెరలి పైఁ బడు చంద్ర కిరణములకుఁ
దేప తేపకు దిమ్మ దిరుగ జుమ్మని మీఁదఁ
బడి హళాహళి సేయు భ్రమరములకు
మాటి మాటికిఁ గామ మంత్రముల్ తెనిఁగించి
విప్పి చెప్పెడి శుక పికములకును
గీ. గెరలి యన్యోన్యమును రతి క్రీడ సల్పి
కోరికల కీరిక లొసంగు శారికలకు
ధైర్యమును ధారవోసి తత్తటము నందు
మెల్ల మెల్లనఁ బరువిడుఁ, బల్లవోష్ఠి" (౩ ఆ ౨౬)

అని వర్ణించినారు. ధైర్యమును గోలుపోయిన వారి ముఖముల యం
దు నవ్వు వన్నెలు గుల్కుచుండు ననుట యశ్రుత పూర్వము. ఇది క్రొ
త్త వింత! ధైర్యమును గోల్పోయిన వారి మొగము చెన్ను తఱిగి యుం
డును. ఓ చదువరులారా! ఈ పద్యమును గాంచిన మీ ముఖముల
యందు నవ్వు వన్నెలు గుల్కుచున్నదా? ఇది నూత్న పుం గృతి సుఁడీ!

౮౯ "సీ. చిన్ని వన్నెల మోము చెల్వు వడ్డి కొసంగు
చిన్నారి పొన్నారి చెమట దాని
నాయాసమున జెప్ప లల్ల నల్లన నార్చు
శ్రీయుతం బగు కన్నుదోయి దాని

నొలయు నిశ్శ్వాస వాయువులచేఁ దబ్బిబ్బు
లై యుబ్బు పెన్గుబ్బ లమరు దానిఁ
గరఁగి నీరై నాసికను జాలు వారు సిం
దూరంపు తోరంపు సొరుదాని

గీ. కలకల ధ్వని లొలయఁ బొంకమ్ము మీఱి
జాఱు మొలనూలు గల కటి స్థలము దానిఁ
గంది యున్నట్టి పాద యుగంబు దానిఁ
గనియె మధుసూదనుండు వెన్కకును దిరిగి" ౩ ఆ ౨౮ శ్రవ.

బాలామణి చిన్ని వన్నెలు గల మోము సౌందర్యమును వన్నె కిచ్చు నట్టి చిఱు చెమట గలదఁట! బాలామణి కిప్పుడు చిఱుచెమట పట్టుటకుఁ గారణము గలదా? వసంత కాలమున మనోహరమగు నదీ తీరమున సాయంతనమునఁ గౌముదీ విహారము గావించు వారికిఁ జిఱుచెమట గలుగు ననుట యంత సరసముగ నుండదు. అయినను బాలామణి హృదయమునఁ గామాగ్ని రగుల్కొను చుండుటం జేసియు స్వాయముగ నిప్పుడు ప్రియుఁడగు మధుసూదనునిఁ గలిసికొనుటకు ధైర్యమును గోలుపోయి దూరాయానమున నడుచు చుండుటం జేసియు బాలామణి కీ చిఱు చెమట పట్టె నను టొకింత సరసముగనే యుండినను దుగకు వీ రా పరసమును విరసము గావించి వైచిరి. నాల్గవ పాదమున నెట్లు వర్ణించిరో చూతుఁడు. బాలామణి మోమునఁ గల సిందూరపు బొట్టు కరఁగి నీరై ముక్కు పైఁ బ్రవహించుచున్న దఁట! ఇంతటి యసందర్భ మెందును నుండదు. ప్రథమ పాదములో వర్ణించి యుండియు మఱలఁ నిటుఁ జెమటను వర్ణించుట చేఁ బునరుక్తి. ప్రథమ పాదమునఁ గల చిఱు చెమట నాల్గవ పాదమున నింతటిది యగుట యసంభవము! సిందూరపు బొట్టు సామాన్యముగఁ గరఁగి పోవునది గాదు. చెమ్మగిల్లి యధిక శోభావంత మగును. "చెమ్మ

క్కఁగా నిడ్డ చిన్ని జాబిల్లిచే సిందూర తిలకంబు చెమ్మగిల్ల ” నని యల్లసాని పెద్దన వ్రాక్రుచ్చినాఁడు! ఇంకను దెలియకున్న వీరు తమ వైష్ణవ శిష్యుల నడిగి తెలిసి కొందురు గాత!

కాని వీరు పూర్వాపర సందర్భములఁ జూచికొన కుండి నందులకు మా కాశ్చర్య మగుచున్నది. మలయ మారుతము వీఁచుచున్న దనినారు. అది కేవల తరుశాఖా చలన జనితమా? కాదు కాదు. కల్లోలినీ తరంగ సంఘట్ట నోత్పతత్తుషార జలకణ సముదయమ్ములం జలకమాడి వికసత్కుసుమ పుంజముల పై విహరించినది. అయ్యది రెట్టించినది. అంతటితోఁ గుదిరినదా? పార్శ్వ తరు శాఖాంతరములనుండి నదీ తీరము పైఁ జంద్ర కిరణములు ప్రసరించుచున్నవి. అట్టియెడ నింత చెమట పట్టిన దని వర్ణించిన నసందర్భమై పోవునని వీరు తలంప లేక పోయిరి.

మూఁడవ పాదమున నింత కంటెను విచిత్ర మగు నసందర్భమును వ్రాయించినారు. నిట్టూర్పు వాయువులచే నా బిబ్బోకవతి యుబ్బు పెను గుబ్బలు తబ్బిబ్బులై పోవు చున్నవఁట!
“తబ్బిబ్బు” అనఁగాఁ దాఱుమాఱు అని యర్థము! స్తనములు తాఱుమాఱు అగుట యన నేమో సరన తిరుపతి వేంకట కవులు సెలవిచ్చెదరు గాత.

౨౦. “చ. సరసుఁడ వంచు నెంతయును జాతురి గల్గిన వాఁడ వంచు, సుం
దరుఁ డవటంచు నిన్నని యెడన్ గదియన్ గమకింప నాపయిన్
గరుణయొసంగ దాయె నిది కాముక ధర్మమొ? కోరు దాని నీ
వరుస ననాదరింపఁ దగవా? మగవారల కెందు నావుడున్”

౩ ఆ ౩౭ శ్రవ.

బాలామణి మధుసూదనుని గూడుటకు మనస్సులోఁ బ్రయత్నించిన దఁట! మనస్సులోఁ దలంతురు. ప్రత్యక్షముగఁ బ్రయత్నింతురు. బాలామణి యట్లే చేసినది. కాని వీరు మాత్ర మా సంగతి నెఱుంగఁ జాలక

యసందర్భపు వ్రాఁతను వ్రాసినారు. మఱియు బాలామణి "యిది కాముక ధర్మమా?" యని పృచ్ఛించినది. మధుసూదనుఁడు కాముకుఁడై యిప్పట్టున బాలామణినిఁ దిరస్కరించిన నిట్లు ప్రశ్నింప వచ్చును. కాని కాముకుఁడు గాని వాని నిది కాముక ధర్మమా? యని యడుగుట ధర్మమా? సందర్భమా?

౨౧. గీ. ఇటులు పల్కెడి కాంతల కుటిల వచన
ములను విని యును విననిఁ యట్లొలయఁ జేసి
రయము మీఱంగఁ జనెఁ గవి ప్రవరుఁ డంతఁ
దన మనము నందు సందేహ మినుమడింప" ౩ ఆ ౫౨ శ్రవ.

ఒలయఁ జేసి యన వ్యాపింపఁ జేసి యని యర్థము. మాటలను వ్యాపింపఁ జేయు టేమి? హాయి! హాయి!! వర్ణనా నైదగ్ధ్యము!

౨౨. సీ. బ్రహ్మదేవు మొగమ్ము పడఁతికిఁ బడకిల్లు
చేసి పెట్టిన యట్టి చేవకాఁడు
హరి యురస్థల మొక్క యంగనామణికి శ
య్యా తలమ్ముగఁ జేసి నట్టి ఘనుఁడు
సాంబు శరీరంబు నంబుజాక్షికి ధార
వోయింపఁ జేసిన మాయకాఁడు
"స్త్రీలఁ జూడ" మటంచుఁ దెగ నీల్గు పెద్ద పె
ద్దల గర్వముల గంగఁ గలుపువాఁడు
గీ. తత్కర స్పర్శ తన్మృదుతర వచశ్శ్రీ
వణములను బీజములఁ బునర్భవము నొంది
యంతలో వృద్ధిఁ జెంది కొండంత యగుచు
నాతనికిఁ ద్రోవఁ గోనఁ బ్రత్యక్ష మయ్యె" ౩ ఆ ౫౩ శ్రవ.

మన్మథుఁడు సరస్వతికి బ్రహ్మదేవుని మొగమును స్వాయముగఁ బడక

టిల్లు చేసి పెట్టినాఁడు లక్ష్మికి హరి యురమ్మును శయ్యాతలముగఁ జేసినాఁడు. పార్వతికో; సాంబుని శరీరమును ధార వోయింపఁ జేసినాఁడు. పోయింపలేదు. పోయను లేదు. ప్రేరణము మీఁదఁ బ్రేరణము! ఇది యసంగర్భము! "ధార వోసినాఁ" డనిన నీ యసంగర్భమును, దీనితోఁ బాటు ప్రక్రమ భంగమును గూడ లేకుండును. మఱియు నిందు బాలామణి కరస్పర్శము వలనను మృదు వచశ్శ్రవణమువలనను మఱలఁ బుట్టి మన్మథుఁ డాచార్యునకుఁ ద్రోవలోఁ బ్రత్యక్ష మయ్యె నని వ్రాయించినారు. మఱలఁ బుట్టె ననఁగా నేమి? ఇంతవఱకు మధుసూదనునకుఁ గామోదయము గాలేదు. అగుటచేఁ మఱల మన్మథుఁడు పుట్టె నన మధుసూదనునకు మఱలఁ గామము గలిగెనని చెప్పుటకు వలనుపడదు. అట్లుగాక యీశ్వరుని కంటి మంటలచే మ్రగ్గి యిపుడు మఱలఁ బుట్టె నందురా? అట్లయిన బాలామణి మధుసూదనుని కొఱ కింత ప్రయాస పడుట ఘటస్థింపదు. ఏమన? మన్మథుఁడే లే నప్పుడు మదన తాపోదయ మెట్లు? చదువరులారా! మీ రిందును గుఱించి యచ్చెరువొంద నవసరము లేదు. ఏమన? ఈ పద్యమునఁ బ్రతిపాదింపఁ బడిన వాఁడు మదనుఁడు గాదా?

౭౩ ఉ. చందురుఁజూచి యుల్కిపడుఁ జల్లని గాలికి వెట్టఁ జెందు నే
చందము నందముల్ గనఁగ సైపఁడు నిద్దురఁ జెంద నోపఁ డా
సుందరి చందముల్ మదిని జొన్పి యవార్యము లైన కోరికల్
సందడి సేయ మందుని పసందునఁగుందఁగ వీంద్రుఁడెంతయున్

౩౮ ౧౭ శ్రవ.

కవీంద్రుఁడు (అనఁగా మధుసూదనుఁడు) మందుని పసందునఁ గుందునఁట! పసం దన విధ మను నర్థము లేదు. ఎట్లో విఱిచి లక్షణార్థమును జెప్పెద మని వీరు వాదింప వచ్చెద రేని శ్లేష వాచక మగు నీ పసందు శబ్దమును విచారింతమ నను నీ సందర్భమునఁ బ్రయోగింపఁ దగదు. మఱి

యు నిందు "ఏ చందము నందముఁ గనఁగ సైపఁడు" అని వ్రాయించి నారు. "అంగము చందము" నని లోకోక్తి. వీరు దీనిని దబ్బిబ్బు సేసి నారు. అయినను నీ వాక్యమున కర్థ మేమో యిది యీ పద్యము నం దెట్లు సందర్భించునో సెలవిచ్చెదరు గాక.

౩౮ "ఉ. వేసవి మల్లె మొగ్గలకు విద్యుత్పురాలు రదాళి, నాసలో
వీసము గాదు గంధపలి, వేల్పు మిటారుల తోడి కోడ లా
రా! సఖి, దానిఁబోల్పఁగఁగవా? యితరాంగనలన్ శబాసు! బా
లాసతిఁ బోలఁగల్గు నవలా భువిలో నహో లేదు లేదనన్"
3 ఆ ౫౭ శ్రవ.

ఈ పద్దెము నందలి ఫలితార్థము బాలామణి యందక త్తె యని. ఆ యర్థము నింత చక్కఁగఁ దెల్పినారు బాలామణి వేల్పు మిటారుల తోడి కోడ లఁట! రూపమున నక్క సెల్లెండ్రకును నన్న దమ్ము లకును సామ్య ముండును గాని తోడికోడండ్రకును నోడియల్లుండ్రకు నుండదు.

"సీ. చిన్ని వెన్నెల కందు వెన్ను దన్ని సుధాబ్ధిఁ
బొడమిన చెలువ తోఁ బుట్టు మాకు"

అని పెద్దన వాక్రుచ్చినాఁడు. మఱియు

సీ. ధారాధరము వెన్ను దన్ని పుట్టిన చాయ
నున్న దీ బింబాధరోష్ఠి వేణి"

అని చేమకూర వెంకన్న వాక్రుచ్చినాఁడు ఈ పద్య పాదముల యర్థ మును జక్కఁగ విచారింతురు గాక.

"శా. వెన్నన్ జెంపల గొట్టు మై నునుపుతో వింతైన కెమ్మోవితో
నన్నల్ సేసెడి ముద్దు కన్నుఁగవతో జాతైన పయ్యంటతో
గన్నేరుం బువు గాగ రాసొబగుతోఁ గామించి దోతెంచు నిన్

గన్నారం గని ముచ్చటాడఁ గల భాగ్యం బెన్నఁడో? కోమలీ ”
3 ఆ ౫౯ శ్రవ.

బాలామణి మేని నునుపు వెన్నను జెంపలు గొట్టునఁట! మార్దవముఁ జెప్ప నప్పుడు శరీరముతో వెన్న నుపమింతురు గాని స్నిగ్ధత్వమును జెప్ప నప్పు డేరు నుపమింపరు. ఇది నూన్నపుం గృతి నిర్మించు శక్తి యై యుండును. మఱియు నిందు “ జాతైన పయ్యంటతో ” నని యున్నది. జాఱిన నేమో సెలవిత్తురు గాత.

౭౩ “సీ. తడబాఁటు చేతఁ జేఁ గొంకిసి పట్టి కటాక్ష
ముంచుచూ యున నాలకించ నైతిఁ
దుమ్మిన విచ్చు దుందుడుకు గుబ్బలఁ గౌఁగి
లించఁ బూనిన సమ్మతించ నైతిఁ
గలకండ కన్న మిక్కుట మైన రుచి గల్గు
కెమ్మోవి రుచు లారగించ నైతి
వెడ వింటి వాఁడు ఱువ్విన బాణములఁ జాల
వగలఁ బొందిన జాలి దగుల నైతిఁ
గీ. బవలు చెయి వట్టి పిలిచినఁ బలుక కట్టి
చాన నమవస చీఁకటి లోన నీలి
చీరఁ గట్టిన తఱి నన్నుఁ జేయు వెట్టి
పగిది నేఁ గోలుపోతి దైవంబ! నేఁడు ” 3 ఆ ౬౨ శ్రవ.

బాలామణి దుందుడుకు గుబ్బలు తుమ్మిన విచ్చునఁట! ఇట్టి శృంగార రస ప్రసంగములలోఁ “ దుమ్మిన దగ్గిన ” నని యి శ్లేష గలుగు నట్లు వర్ణించుటకన్న నల్లసాని పెద్దన్న వలె “ మీటిన విచ్చు గుబ్బచను మిట్ట ” లని వర్ణించిన సరసముగ నుండును. వీరు సరసు లయ్యు నీ సరసము నెఱుంగమి శోచనీయము. మఱియు నిందు “ పవలు చెయి వట్టి పి

లిచినఁ బలుకక కట్టి చాన నమవస చీఁకటి లోన నీలి చీరఁ గట్టిన తఱి నన్నఁ జేయు నెట్టి పగిది " యని వ్రాయించినారు. ఇది విరీతపు వ్రాఁత. " చెయివట్టి పిలిచిన " యనిగాదు. " చెయిపట్టి లాగిన " నని లోకోక్తి. మఱియుఁ " బవలు చెయిపట్టి పిలిచినఁ బలుకక " అనుట తప్పు. పలుకని యని లోకోక్తి. ఈ యర్థమును " అమవస చీఁకటి లోఁ గను సన్నఁ జేయు " సను వాక్యము స్థిరీకరించు చున్నది. " పగలు చెయిపట్టి లాగినఁ బలుకని దానిని రాత్రి కను సన్నఁ జేసి నాడఁట " యను లోకోక్తిని వీరింతగా భ్రష్టము గావించినారు. మఱియు నీ లోకోక్తి యందలి "నీలి చీర" యను పదము కేవలము పడికట్టు రాయి. ఈ తొట్రుకులను సవరించు కొందగు గాత.

౨౭ ॥ చ. కనుఁగవ కింపు గల్గి తగు కామ కలాభ్యాసనంబు గల్గి యూ
వనమున లేఁత యయ్యు రస భావములం గడుఁ బెద్దయై తనం
తన వలపున్నదైన వనితామణి యెవ్వని కబ్బు? బ్రాగ్భవం
బునఁ దులలేని పుణ్యములు పూవులు పూచి ఫలింప కుండినన్.

౩ ఆ ౬౩ శ్రవ.

పూర్వ జన్మమునం బుణ్యములు పూచి ఫలింపకున్నఁ దనకుఁ దానై వలచి వచ్చిన కాంత యెవ్వని కబ్బునఁట! పుణ్యము లెప్పుడు ఫలించిన నప్పుడే యనుభవమున కగును. అంతియే గాని పూర్వ జన్మమున ఫలించి నచో నిప్పు డనుభవమునకు రావు. "ప్రాగ్భవము నందలి పుణ్యము" లనిన నీ యసందర్భము లేక పోవును.

౨౮ ॥ సీ. కలుగనే కలుగదు కలిగె నేనియు ఖాంద
సున కనాథ స్త్రీ గమనము గల్గుఁ
గలుగనే కలుగదు కలిగినేనియుఁ బండి
తునకుఁ బర స్త్రీ గమనము గల్గుఁ

గలుగనే కలుగదు కలిగెనేనియును రా
జునకు దాస స్త్రీ గమనము గల్గుఁ
గలుగనే కలుగదు కలిగెనేనియుఁ గవీం
ద్రునకుఁ బణ్య స్త్రీ గమనము గల్గుఁ
గీ. గలుగ దొక వేళఁ గలిగినఁ గలుగు మునుల
కప్సర స్త్రీ గమన మనియునుట వలనఁ
గవులకును వేశ్యలకుఁ దప్పు గాదు చెలిమి
దానిలో న ప్రయత్న సిద్ధ మిది గాదె!" 3 ఆ ౬౭ శ్రవ.

కలుగనే కలుగ దఁట! కాని యొక వేళఁ గలిగిన యెడల ఛాందసున కు విధవా గమనము గలుగునఁట! పండితులకుఁ బర స్త్రీ గమనము గలుగు నఁట! రాజునకు దాస స్త్రీ గమనము గలుగునఁట! కవికి వారకాంతా గమనము గలుగు నఁట! ముని కప్సర స్త్రీ గమనము గలుగు నఁట! ఇది ప్రకృతి ధర్మమా? కాదు. ఇది కేవలము ప్రకృతి విరుద్ధము. విరుద్ధపు విషయములను వ్రాయుటకు వీరు జంకరు. రంభ యింద్రుని యుంపుడు కత్తె. ఇంద్రుఁడు ముని కాఁడు. రంభ యప్సరస! వీరి నియమము ప్రకారము రంభ దాసీది కావలెను. ఇంద్రుఁడు మునియైనను గావలెను. ఇట్టి యుదాహరణము లనేకము లీయ వచ్చును. గ్రంథ విస్తర భీతిచే సంక్షేపింప వలసి వచ్చెను.

౭౯. "సీస గీ. తనకుఁ దానయి పొంద రమ్మనుచుఁ గాంతఁ
గోరునది నోరుగాదు పైజారు గాని
యప్రయత్న సిద్ధమ్ముగ నబ్బి నట్టి
పొందు లాడఁ గూర్చుఁ గాదె పెంపొంద సుఖము"
3 ఆ ౬౯ శ్రవ.

"అప్రయత్న సిద్ధమ్ముగ నబ్బి నట్టి" యన నేమి? అప్రయత్న సిద్ధ

ము గాని, యప్రయత్న సిద్ధమ్ముగ నబ్బినది గాదు.

3౦౹౹ఉ. చేడెలు పిన్న కాలమునఁ జిన్నెలు వన్నెలు లేక యెంతయున్
"బూడిద బుస్స" నాకృతినిఁబొందియు నంతట సీడు వచ్చుచోఁ
బాడుగఁ జేతు రెంత మతి పారగు చిత్తము నైన నయ్యయో
"గాడిద పిల్ల కోమలము" గాదె? విచారణఁ జేసి చూచినన్"

3 ఆ ౭౬ శ్రన.

"ఆఁడు వాండ్రు చిన్న తనములోఁ జిన్నెలు వన్నెలు లేక " బూడిద బుస్స " నాకృతి నుండి పెద్దలైన తరువాత నెంత విద్వాంసుని చిత్తము నైనఁ బాడు సేయుదురు. అయ్యయ్యో! గాడిదపిల్ల కోమలము గాదా?" అఁట! ఇది యిట నేమి సందర్భించినది? ఈ పద్యమున గాడిద ప్రసక్తి యేమి గలిగినది?

3౧౹౹సీ. ఆవాలముల పన్ను లార్జించు కరణమ్ము"   3 ఆ ౯౬ శ్రన.

పన్నులు పుచ్చుకొను నాతఁడు కరణమా మునసబా? కరణము పన్ను వసూలు చేయుట యెందు నుండదు. మఱియు నిం దార్జించు నని ప్రయోగించినారు. ఆర్జించు=గడించు, సంపాదించు. అని యర్థము. పన్ను వసూలు చేయుదురు గాని యార్జింపరు. వసూలు చేయు నసమి నిందలి సారస్యము చెడిపోయినది. మొదలే చెడినది. ఇఁక సారస్యమును గూర్చి విచారణ సేయు టెందులకు?

3౨ ౹౹క. నిన్నటి రాతిరి నుండియుఁ
గన్నులు దీసికొని యెదురు గనుఁ గొనుచును నే
నున్న తఱి మీార లంపిన
విన్నాణంపుఁ గమ్మ మదికి వేడ్కలొసంగెన్.   ర ఆ ౨౨శ్ర.

"నిన్నటి రాత్రి నుండియును మీా కొఱ కెదురు చూచు చుండఁగ మీా జాబు నాకు ముదముం గూర్చిన" దని బాలామణి మధుసూదనునకుఁ

ప్రత్యుత్తర మిచ్చు చున్నది. నిన్నటి రాత్రి యనఁగా నదీ తీరమున బా లామణి మధుసూదనునిచేఁ దిరస్కరింపఁ బడిన రాత్రి. బాలామణి పాప మా రాత్రి మధుసూదనుని కొఱ కెదురు చూచిన దఁట! నదీ తీరమున శంక లేక తనకుఁ దా నయి చేయి పట్టుకొనినఁ ద్రోసి వైచిన వైష్ణవుఁ డా రాత్రి యందే తన యింటికి వచ్చునని బాలామణి యెట్లు తలంచిన దో? చిత్రము! కాని మధుసూదనునిచే నిప్పు డీ జాబును వ్రాయించుట కంటె నిన్నటి రాత్రి యా వైష్ణవోత్తముని బాలామణి యింటి కంపిన నించుక సందర్భముగ నుండునేమో.

"శా. తాపంబాఱె, విచారమా సడలెఁ, జిత్తంబా మహానంద వి
ద్యాపారమ్యము గాంచె, దైన్య గుణమా చో దవ్వాలం జేరె, నా
శా పాశం బతి దీర్ఘమై భవదపేక్షా వృద్ధి బొందించి యా
టోప ప్రక్రియనొప్పెఁ బూవిలుతు బంటుల్ నాకు బంట్లైరికన్"
౪ ఆ ౨౩ శ్రవ.

ఆశా పాశము పొడవైన దఁట! ఇది యసందర్భము! ఆశా పాశము దృఢమైన దనుటలో నెంతయో రస మున్నది గాని దీర్ఘమైన దనుటలో నా రసము లేక పోవుటయే గాక యాశ తెఱిగి పోయెనను నొక యపార్థ మును గూడఁ గలిగించు చున్నది.

౩౮ "చ. పలుచని పండు టాకులకు బాగుగ నీనెలు దీసి చక్కఁగాఁ
జిలుకలు చుట్టి దొంతరలు చేసి యమర్చి కరాంగుళీ దళం
బుల నిఱికించి తెచ్చి వలపుల్ మొలపించుచు నిచ్చి యంతటన్
బలుకును జిక్కపల్కులను వ్యంగ్యపురంగు చెలంగి పొంగఁగన్"
౪ ఆ ౭౫ శ్రవ.

పండు తమలపు టాకుల కీనెలు దీసి చిలుకలు చుట్టి దొంతర పెట్టి వ్రే ళ్ల మధ్యఁ బెట్టి యిఱికించి తెచ్చి బాలామణి మధుసూదనున కిచ్చునఁ

ట! వ్రేళ్ల మధ్యఁ బెట్టి యీలకించుననీ చిలుకలా? తమలపు టాకు మడుపులా? చిలుకలు వ్రేళ్లకు గ్రుచ్చు కొందురు. దొంతరలు పెద్దవైనచోఁ బళ్లెరములఁ గాని కర పల్లవములఁ గాని పెట్టి తెత్తురు. కాని చిలుకలంగుళులం బెట్టి యీలకించుట వీరి వలన వింటిమి. నూత్నపుం గృతి యనఁ గ్రొత్త విషయములను దెలుపు నది గాదా?

౹౹శా. ఎంచు స్వర్ణము లెత్తి మాటికిఁ, దుటాయించుఁ గనల్, బల్మిటా
రించుం జన్నవ పై చెఱంగు, వల పూరించుఁ, జగించుఁ, బ్రశం
సించుఁ, మించు మనోవికారమును సూచించుఁ, మకుల్ వెంచు న
మ్మించుం బోడి స్వభావమో? యతని నమ్మించఁ బ్రయత్నించుటో

౪ ఆ ౭౬ శ్రవ.

తుటాయించు నన నలక్ష్య పఱచు నని యర్థము. కన్నులలక్ష్య పఱచుట యన నేమి? మిటారించు నన నిక్కు, విజృంభించు, అతిశయించు నని మూఁడర్థము లున్నవి. ఇది యేమైన సందర్భించినదా?

౩౬ ౹౹ఉ. వచ్చి గృహమ్ము సొచ్చి యొక వైఖరి నాతనిఁ జూచి యంతఁ దా
నచ్చపలాక్షి యాతఁ డసహాయత శయ్యఁ బరుండి గ్రంథముల్
జెచ్చెరఁ జూచుచుండఁ దరిఁ జేరఁగ సందియ మంది ద్వార మం
దచ్చపు బగరుం బ్రతిమ యట్టుల డాఁగిలి యుండి క్రమ్మరన్"

౪ ఆ ౯౧ శ్రవ.

మధుసూదనుఁ డసహాయుఁడై పరుండి యుండె నఁట! ఆహా! సందర్భజ్ఞానము! అసహాయుఁడై పరుండియుండెనా యేకాకియై పరుండియుండెనా? రెండు నొకటే యని వీరి యభిప్రాయము. సాహస ప్రసంగమున నసహాయుఁ డనుట యొప్పును. దుర్గమస్థల గమన ప్రసంగమునఁ గూడఁ బ్రయోగింప వచ్చును. కాని యింట నొక్కఁడే యుండె నను సందర్భమున నసహాయుఁ డనుట యొప్పదు. ఒంటరియై యనిన నెంతో సర

నముగ నుండును. ఏ శబ్దము నే సందర్భమునఁ బ్రయోగింపవలెనో వీరి కిఁ దెలియదని యిదివఱ కొకసారి చూపితిమి. ఇది యొకటి. వీరి కింత మాత్రము తెలియక పోవు టాశ్చర్యకరము!

32 ‹‹సీ. తనకు నర్ధాని పై మనము పుట్టక యున్నఁ
బొమ్ము పొమ్మని చెప్పఁ బోలదొక్కొ
ఇచ్చ గల్గినఁ జనవిచ్చి కౌఁగిటఁ జేర్చి
మరు కేళిఁ గరగింపు తెఱఁగఁ డొక్కొ
అక్కన్నె యెవతెయో యనుట కింతకు మున్ను
ప్రతి దినమ్మును గంటఁ బడని దొక్కొ
పాప మంచును భయం పడుట కీలోన నే
హృదయ సంగతుల చేఁ బొదలఁ డొక్కొ
గీ. కామ శాస్త్ర ప్రశంసలఁ గనఁడొ వినఁడొ
యేమి భావించెనో? యాతఁ డెవరి కెరుక
రమ్మనియుఁ బొమ్మనియు మాట రాదు నోట
‹‹వలపు సానికిఁ బలుపు దెబ్బలు ఘటించు›› ౨ ఆ ౫౨ శ్రవ.

‹‹తన కిష్టము లేకున్న నవ్వలకుఁ బొమ్మనరాదా?›› యని ప్రథమ పాదమున వ్రాయించినారు. ‹‹ఇష్టమున్నచోఁ గౌఁగిలి యొసంగి మరు కేళిం గరఁగింప రాదా?›› యని రెండవ పాగమున వ్రాయించినారు. ఈమూఁడవ పాదమున ‹‹ఆ కన్నె యెవతెయో యని యోచించుట కిదివఱకుఁ దాను చూడనిదా?›› యనినారు. ఇదేమి సందర్భము. ఈ పాదమును మొదట నుపయోగించిన రవంత సందర్భముగ నుండును. ఇప్పుడో; ఆ సందర్భమే గ్రంథకర్తల విజ్ఞానాతిశయమును బైటఁ బెట్టినది. మఱియు నిందుఁ దుద ‹‹రమ్మనియుఁబొమ్మనియు మాటరాదు నోట, వలపు సానికిఁ బలుపు దెబ్బలు ఘటించు›› ననినారు. ‹‹ఘటించు›› నని తద్ధర్మార్థకక్రియ

ను బ్రయోగించుటచే నీ పద్య మర్థ విహీనమై పోయినది.

౩౮ ‹‹సీ. అనుప సంహృత వచః ప్రారంభ సంరంభ

మనివార్య ఘర్మోదకావతారము'' ౭ఆ ౧౦౩క్ర.

రతిసమయమున బాలామణీ మధుసూదనుల కనివార్యమైన చెమట పట్టినదట! గ్రంథకర్త లా సమయము గ్రీష్మర్తు వనుకొనిరి కాబోలు! కాదు కాదు. వర్ష ఋతువు. వర్ష మెడ తెగకుండఁ బడుచుండఁ జలి యువ యువతుల నన్యోన్యదృఢ పరిరంభముల నుండి విడివడ నీయ నంతటిదిగా నుండ నంత చెమట యెట్లు పట్టినదో?

౩౯ ‹‹గీ. జారిణీ జార సురత ప్రసంగ భంగ

మంగజా నంత తాపశాం త్యౌషధంబు

చోర కృత్యాంత రాయమాచారి విప్ర

కోటి విజ్ఞప్తి విన నయ్యె కోడి కూఁత'' ౭ ఆ ౧౦౭ శ్రవ.

కోడి కూఁత మదన తాప శాంత్యౌషధ మఁట! ‹‹జారిణీ జార సురత ప్రసంగ మని ప్రథమ పాదమున వ్రాయించినారు. సురత ప్రసంగ భంగ మగునది మదన తాపమును వృద్ధిఁ బొందించునా శాంతి వహింపఁ జేయునా? ఏకవియు నిట్లు వర్ణించి యుండలేదు. ఇచ్చటఁ దక్క వీరును నిట్లు వర్ణించి యుండలేదు. ఈ నాల్గవ యాశ్వాస మందే వీరు

సీసగీతము. ముద్దుగొని సుద్దులను గొంత ప్రొద్దు జరపి

మలయ వాయువు లిరువురఁ గలఁక దేర్పఁ

గలయఁ దమకించి కోడి కూఁతలకుఁ దలఁకు

వార లైరఁట గ్రీష్మ విభావరులను'' ౪౨.

అని వ్రాయించినారు. ఆహా! విజ్ఞాన గరిమ!

౪౦ ‹‹సీ. నలిగి పోయిన పుష్పములు కీలు జడ నుండి

యడు గడ్గునకుఁ ద్రోవ యందురాల

మలయు ప్రాతః కాల మలయ వాయువులచేఁ
చెమట బిందువుల ముత్తెము లనంగఁ
గురియును స్మంచు తుంపురులు కెమ్మోవి నొ
క్కులకించుక భరమ్ము గలుగఁ జేయ
నతిరతి పరవశస్థి తియ్యమంచు ని
ద్దుర నెత్తి కెక్కి తత్తరముఁ జూప

గీ. నెవరు చూచెదరో" యంచు నించు కంత
భయము గల్గియు నా కేమి భయ మటంచు
చిటము మదిలోన నూని యచ్చటల నేత్ర
"టింగురంగా " యటంచు నీటికిని జనియె "

౮ ఆ ౧౦౯ శ్రవ.

బాలామణికిఁ గలిగిన చెమట బిందువులు ప్రాతః కాల మలయ వాయువులచేఁ బోవుచున్న వఁట! చెమట పట్టుటను గుఱించి ౩౮వ యనందర్భమున వివరించి యున్నారము. మఱియు నిందు విశేష మేమన? ప్రాతః కాలమున మలయ మారుతము వీచు చున్న దఁట! మలయ మారుతము వసంతమున వీచును. కాని వర్ష ఋతువున వీవదు. వీరు వానకారునఁ గూడఁ బిల్ల వాయువులు వీచుచున్న వనినారు. వాన కారున నీదర ( చలిగాలి ) వీచును. అది వీరు మలయ వాయువని భ్రమించినారు. మఱియు మూఁడవ పాదమున బాలామణి మోవిపై గల పలు నొక్కులకు మంచు తుంపరు లించుక భరమ్ము గొలుపు చున్న వఁట! వర్ష ఋతువున మంచు పడునని మే మెందును విని యుండలేదు. హేమంతమునఁ గుఱియును. అట్లని వీరే వ్రాయించినారు.

క. శ్రీవసంతము సతత హిమా
నీ మంతము వర్జిత తటినీ గాహన కే

తీ మంతము ప్రబలించెన్

"హేమంతము విరహి జనుల కేకాంతంబై" ౫ ఆ ౨౫ శ్రవ.

బాలామణి యింటి కిరుగు నప్పు డెల గోలు జల్లు పడుచుండి యుండును. అది వీరు మంచుగా భావించినారు. ఆహా! భావనా బలము! ఇన్ని విధములగు నసందర్భములతో నిండి యుండిన పద్య మెందైన నుండునా? కాని యీ గ్రంథము నూత్నపుం గృతి యగుటచే వీరిందు నూత్న విషయములం జొప్పించిరి.

౮౧. ఉ. జననం బంది సమస్త పండితులు మెచ్చన్ దెచ్చు కొన్నట్టి కీ
ర్తిని నిష్కారణ మొక్క నాతికయి వార్థిం గల్పఁగా నేల? "
౫ ఆ ౨౯ శ్రవ.

ఈ మధుసూదనుఁడు పుట్టి సకల పండితులు మెచ్చఁ గీర్తిని దెచ్చికొన్నాడఁట! కొందరు పుట్టకుండఁ దెచ్చికొందురా? "జననం బఁదిన దాది" యనిన బాగుండును.

౮౨. చ. నిను విడనాడి నేఁటికి గణింపఁగ నొక్క నెలాయె నోయి? నిన్
గనుఁగొను నిచ్ఛఁగన్నులును గాయలు గాచెఁగదోయి? పేర్మి ని
మ్మనమున నెంచవోయి?యనుమానముమానఁగదోయి?నాపయిన్
గనికరముంచవోయి? కడకంటనుజూడకు మోయి ప్రమొక్కెదన్
౫ ఆ ౩౦ శ్రవ.

ఎంచవు + ఓయి, ఎంచవోయి. అని సంధి. ఇది వ్యతిరేకార్థకమగుటచే గౌరవము నెంచుట లేదని యర్థ మిచ్చుచున్నది. గ్రంథకర్తల యభిప్రాయము "ఎంచుమోయి" (ఎంచుము + ఓయి) అనిన నీడేరును. వీరీ యసందర్భమును దెలిసికొన లేకపోయిరి. దీనితోఁ బాటింకొకటి కూడ నున్నది. "నా పయిం గనికర ముంచ వోయి" యఁట! నా పయిం గనికర ముంపు మోయి (ఉంపుము + ఓయి) యనవలెను. శబ్దము ప్రే

ష్టమైనను నభిమతార్థ సిద్ధి యగుటకు వీరు "కనికర ముంచు మోయి" యని యైనఁ బ్రయోగింప లేక పోయిరి. "ఉంచవోయి"యనునది వ్యతిరేకార్థక మని వీరు గ్రహింప లేక పోయిరి.

౪౩. చ. క్రమముగ మానసంబు కనుగంటె నిసర్గగను ౕ గ్యముబ్బమిగ
దమకము హెచ్చ మిన్నుపయిదాఁటిన యట్టులఁదోఁచె సిడి చై
దములకు వాంఛెఁ గన్నులు ముదంబు యథాయథలై నశించె శ
శ్యమయిన స్వప్నమందయినఁగన్పడుమా!గొుకమాఱు నెచ్చెలీ!
౫౯ అ ౩౭ శ్రవ.

మిన్ను పయి దాఁటిన యట్టుల=ఆకాశము మీఁద నుండి లఘించి న ట్టుల" అని యర్థము. ఆకాశము మీఁదఁ బడినట్లు తోఁచినదా? మీఁద దాఁటి నట్లు తోఁచినదా? ఆహా! ఏమి జాతీయోక్తులు?

౪౪. ఉ. రాపిడి గబ్బిగుబ్బల నురమ్మునఁ గ్రుమ్ముచుఁ గోర్కె తేపుచుం
గోపము లేకయే కసరి కొట్టుచు "నొచ్చితి" వంచు వింతలం
జూపుచు ముద్దు వెట్టుచును సొంపుగ నన్నొగమెత్తి చూచు నీ
చూపుల కీయఁగా వలదె? సోలెడు పద్యము లంబుజాననా!"
౫౯ అ ౪౯ శ్రవ.

సోలెడు ననునేమి? వివశత్వము నొందిప్రాలు నను నర్థమైనచోఁ బద్యములు వివశత్వము నొంది వ్రాలించును గాని వ్రాలవు. కావునఁ బ్రేర ణేంచుకుఁ బ్రయోగింపవలెను. అట్లు గాక సోలెడనఁ బరిమాణార్థక మగుచో (సోల + ఎఁడు) నీ పరిమాణార్థకమగు నేఁడులో నరసున్న వే యుమి యొక దోష మట్లుంచి బాలామణి చూపులకు సోలెఁడు పద్దెము లీయవలదా? యని యడిగిన వీరికిఁ దవ్వెఁడు సొలువు బహుమతి సేయ వలదా?

౪౫. సీ. భీతిల్ల నేమి యా భీత భీత మృగాక్షి

నటడించి యిచ్చోటి కరుగ నేల?" ౫౨ అ ౫౬ శ్ర.

అరుగు=పోవు నని యర్థము. కాని వచ్చు నను నాగమ నార్థకము గాదు. "ఇచ్చోటికి రా నేల?" అని యుండవలెను గాని యిచ్చోటి కరుగ నేల యనఁ గూడదు. అనుటచే నసంగర్భమై పోయినది. ఈ విద్వత్కవులు తమ యఖండ పాండిత్య గరిమచేఁ జను నరుగు ధాతువుల నాగమ నార్థకములుగఁ బ్రయోగించిరి.

"శ్లో. అపశబ్ద భయం నాస్తి అప్పలాచార్య సన్నిధౌ"

యను నట్లు వీరి చెంత నసంగర్భ భయము లేదు.

౪౬ "ఉ. అక్కమలాక్షి యాతఁడును నగ్గలమై తనరారు పేర్మి పెం
పెక్కఁగఁ గొంత కాలము యథేష్ట సుఖమ్ములఁ దేలుచుండఁగా
నొక్కెడ నత్తలోదరియు నొక్క యయోగ్యతఁ జేసె గంబళిన్
మెక్కుచు వెంద్రుకల్ వెదుక మేకొనుచోఁ గఁబవాని వేరికిన్!
౫౨ అ ౬౦ శ్ర.

కొంత కాల మను నీ శబ్దము "యథేష్ట సుఖమ్ములఁ దేలి" రని భూత క్రియ నుపయోగించి నపుడు ప్రయోగింపవలెను. వీ రట్లు గాక "యథేష్ట సుఖమ్ములఁ దేలుచుండఁగా" నని వర్తమాన క్రియ నుపయోగించి నప్పు డుపయోగించుటచే నసంగర్భమైనది. దిద్దుకొందురు గాక.

# అస్వయాభాసములు.

చదువరులారా! సరస తిరుపతి వేంకట కవుల వ్రాత యందలి యసందర్భములను విమర్శించుటలో విసిగి పోయి దిక్ప్రదర్శనముగఁ గొన్ని మాత్రి మిం దుదాహరించితిమి. ఓపిక దాల్చి యింకను జూపుదమన్న మీరు సైతము విసిగి పోదు రను భయమ్మున నసందర్భ ప్రకరణము

నంతటితో ముగించితిమి. ఇఁక నన్వ యాభాసములఁ గొన్నిటి నుదాహరించెదము. మీా గోపిక మెయిఁ బరికింతురు గాత.

---

## పా ణి గృ హీ త.

---

౧ "సీ. బిబ్బోకవతి యుబ్బు గుబ్బ దోయినిఁ జూడ
మతిమాలి బతిమాలు యతియు రతికి
ఉడురాజ ముఖి కంటఁ బడి దాని జడఁ జూడ
జడదారి పెడదారిఁ జనఁగఁ దివురు
కన్నె మిన్న బెడంగు కన్ను సన్నలు గన్నఁ
గన్న వాఁడును డాల్మి సున్నఁ జేయుఁ
గల్కి ముద్దులు గుల్కు చిల్క పల్కుల కుల్కిఁ
బల్కరింపఁగఁ జూచుఁ గల్కిమైన
గీ. నొంటి పాటునఁ జెలికడ నుండెనేని
దత్తరమ్మున వేదాంతి మొత్త వడును
జెలి శరీరమ్ము నొకపరి చేస్పృశింపఁ
బుంస్త్వ మొదవింపఁ జేయు నపుంసకునకు" ౨౮ ౭ ౨పాణి.

ఇందుఁ దొలిపాదమునఁ జూడ నని ప్రయోగించినారు. "చూచినఁ" అని చేదర్థకముఁ బ్రయోగించినఁ గాని యిందన్వయము సిద్ధింపదు. రెండు మూఁడు పాదములు నట్లే భ్రష్టములైనవి. నాల్గవ పాదమునఁ "గల్కి ముద్దులు గుల్కు చిల్క పల్కుల కుల్కి" అనుచో నరసున్న వేసి పరమైన ప వర్ణమునకు సరళాదేశము గావించిరి. అగుటచే నిదియుఁ జెడి పోయినది. ఇంకను జూడుఁడు. ఆ చెలి దేహ మొకసారి ముట్టినచో నపుంసకునకుఁ బుంస్త్వ మొదవింపఁ జేయునఁట! క్రమప్రకార మిచ్చట

నోదవు నని యుండవలెను. అట్లుగాక చెలి శరీరము కర్త యగునేని నా దవించు నవలెను. వీ రీ రెండింటిని వదలి ప్రేరణము పైఁ ప్రేరణము గావించినారు. అగుటచే నన్వయము చెడిన దని వేఱుగఁ జెప్ప వలెనా?

౨ ॥గీ. మునుపు విని నప్పుడే కొంత మొలక గనిన
వాని యనురాగ వృక్ష మివ్వాని కతన
నిపుడు తిరిగియు వింటచే నెదిగి వింత
సరణి నొక్కింత శాఖోపశాఖలలనె॥ ౨ఆ ౧౪ పాణి.

ఇవ్వాని కతనఁ=(శబ్దము చెడినను) వీని కారణము చేత నని యర్థము. ముం॥ఁ దిరిగియు వింటచే నని యుండుటచే నివ్వాని వలన నని వలన వర్ణకమును బ్రయోగింప వలెను. అట్లు చేయకునికి నన్వయము చెడినది.

౩ ॥ఉ. దండుగ ద్రోహముల్ సకల ధర్మములుఁ విడనాడి బోగవుఁ
ముండల తోడఁ బోవుటకు బుద్ధిని బ్రేరణ చేయుచున్న యా
రండల కొడ్కు దానికి సరాసరిగా ధన మీయకున్న బ్ర
హ్మాండము మున్గిపోయినటు లాపయి నేడ్తురు సర్వశూన్యులై॥
౨ ఆ ౯౫ పాణి.

ఇది కేవలము దండుగ పద్దమే. ఏమియు నన్వయము లేదు. ఉన్నచో గ్రంథకర్త లది యెట్లో సెలవిచ్చెదరు గాక.

౪ ॥గీ. మొదల సంసారమే కడు మోహమయము
గాన దానికె యొప్ప రఖండ మతులు
దానిలో లంజె వలని యిందైన సుఖము
చెప్పనా! శత్రునకును నీ చేటు వలదు॥ ౨ఆ ౯౬ పాణి.

లంజె వలని యనఁగా లంజె వలన నైన యని యర్థము. ముం॥దిందైన॥ అని యుండుటచే నిట లంజె వలన నని వలన వర్ణకమును బ్రయో

గింపవలెను. అట్లగు నెడల నన్వయము గుదురును. రచనా ప్రౌఢిమ లేక పోవుఁ గాక. ఇప్పుడు మొదలే చెడినది.

౫ ‹‹గీ. తెచ్చిపెట్టిన సిగ్గయ్యె ధీర యగుట
సహజ వైఖరిఁ గనఁ జేసి చలదపాంగ
వీక్షణమ్ముల నొక్కింత వెల్లి గొలుప
నింపు మరు లెక్క యయ్యుదారుంపు వలుకు›› ౩ ఆ ౨౮ పా.

‹‹జలజాక్షి ధీర యగుటచేఁ దెచ్చిపెట్టుకొనిన సిగ్గు గలదయ్యె సహజ వైఖరిఁ గనఁ జేసె›› నని కర్త్రభిప్రాయము. కాని తెచ్చి పెట్టిన, అనఁ దెచ్చి పెట్టికొనిన, అనియు సిగ్గయ్యె నన సిగ్గు కలదయ్యె ననియు నర్థము సెప్పుటకు వీలుగాదు. అట్లు చెప్పినఁ గాని యన్వయము లేదు.

౬ ‹‹గీ. నీవు చెప్పిన యట్లన యీ వెలంది
యేదియో కారణమ్మున నిక్కొలమునఁ
బొడమె గాఁబోలు వయసునఁ బ్రోడ యయ్యె
నింత బిడియ మిక్కులమున నెందుఁ గలదె›› ౩ ఆ ౨౬ పాణి.

‹‹వయస్సుచేఁ బ్రోడ యయ్యె నింత బిడియ మీ కులమున నెందైనఁ గలదా?›› అఁట! జలజాక్షియా ప్రోడ బిడియమా? ఇంత బిడియము గలది యని వ్రాసిన నన్వయము భ్రష్టము కాకుండును.

౭ ‹‹క. మోమోట మించుకయు లే
కీ ముసలిది యిట్టు లనియెనే?›› యనకుఁ డహో!
కాముకు లెక్కడ! సత్యము
లేమాడ్కివి? నాకుఁ గ్రొత్తలే! యివి యెల్లన్›› ౩ ఆ౭౫ పా.

‹‹కాముకు లెక్కడ? సత్యము లే మాడ్కివి›› అనుట నన్వయము సెడినది. ‹‹సత్యము లెక్కడ?›› అనవలెను. అట్లనినఁ బ్రాసము విఱిగి పోవును. ప్రాస కొఱకన్వయముఁ బాడు సేసిరి. నక్క యెక్కడ? దేవలో

క మెక్కడ నను సామెత యైన వీరికి జ్ఞప్తికి రామి నీ యవస్థ తటస్థిం
చినది.

౮॥చ. కలసిన కొన్ని నాళ్లొకటిగాఁ గను పట్టిపి మేనులై దినం
బులు చను మీఁగ రెండు నయిపోవఁగఁ బోవ మగండు నాలునై
వలపు క్రమమ్ముగా నుడుగు పట్టున సాని యవస్థ చూడఁగా
వలయుమటొక్కఁ డట్టియెడవచ్చునొ యిచ్చునొ కామితార్థముల్
౩ ఆ ౯౯ పాణి.

ఈ పద్యమునకుఁ బ్రతి పదార్థమును జెప్పి యన్వయము గూడఁ జె
ప్పుటకు గ్రంథకర్తలను బ్రార్థించుచున్నారము.

౯॥గీ. సానులను జేయు టుడిగి లోకాను గతిని
బెండిలి యొనర్చు కొనరాదె? వెల వెలంద
లంచుఁ గొందఱు బోధింతు రదియు నంత
మంచి త్రోవ యటంచు నా మదికి రాదు" ౩ ఆ ౧౦౭ పాణి.

సానులను జేయుట మాని వెల వెలందులు పెండ్లిండ్లు చేసి కొనరా
దా? యఁట! సానులను జేయు వాండ్రెవ్వరు? వేశ్యమాతలు. కావున వే
శ్యా మాతలు తమ పిల్లలను సానులుగఁ జేయుట మాని తాము పెండ్లి
చేసికో రాదా? యఁట! ఒనర్చు ధాతువున కాత్మనే పద క్రియ నను ప్ర
యుక్తము గావింప కున్న నీ యవస్థ రాకుండును. వీ రాత్మనే పదము నె
టుఁ బ్రయోగింప వలెనో యెఱుంగరు.

౧౦॥ఉ. పంపిన నెట్టులో చెలినిఁ బాయఁగలే కెడఁబాసి "యుత్తరం
బంపుచు నుండుమీ" యనుచు నాదర ముట్టిపడంగఁ బల్కునై
లింపని నాసముం దొరఁగ లేక యలందురు నష్ట పుణ్య కా
ర్శ్యంపు టవస్థ యెల్లఁ దనదై చనె నీ గతిఁ జింత నొందుచున్"
౪ ఆ ౩౧ పాణి.

ఉపారుఁడు స్వర్గమును విడువ లేక యేడ్చెడి నష్ట పుణ్యుని కార్శ్యం పు టవస్థ యంతయుఁ దనదై పోయెనఁట! అన్వయ మేమైన గలదా? గ్రంథ కర్తలు సెలవిచ్చెదరు గాత.

"మ. కలు ద్రావన్ జనరించుఁ జెప్పటకునై గల్లిచ్చు నా చెట్ల యా
కులుగూడన్ గలుమన్మలంచుఁదమ వాక్కుల్ శాస్త్రముల్ గా జగం
బులకుం బోధ యొనర్చినట్టి సుమహాత్ముల్ కడ్పు కైలాస మా
ఖలులన్ బోలఁగఁ జాలరో? వశమొకో? ఖండింప నక్కట్టెటులన్"

౫ ఆ ౮౭ పాణి.

కడుపు కైలాస మగు ఖలులఁట! ఏమి యన్వయానుగుణ్యాము! కడుపే కైలాస మని భావించు ఖలు లనుఁడు. మఱియు నిందుఁ "గల్లిచ్చు నా చెట్లయాకు" లని ప్రయోగించినారు. "కల్లిచ్చు" నను నీ విశేషణము చెట్ల కన్వయించు నని వీరి యభిప్రాయము. చెట్ల యాకు లనునది షష్ఠీ తత్పురుష మగుటచే నా విశేషణ మాకుల కన్వయించును. అట్లే యగు నెడల నాకులు కల్లియవా యందురా? అనుఁడు. మహాకవులు!

౧౨"ఉ. వీఁడగు వీఁడు గాకునికి వేఱొకఁడో" యనునట్టి బుద్ధిఁ దూఁ
గాడెడి యందక త్తెఁగొని యంతటఁ బోవక పంజరమ్మునన్
గ్రీడకుఁ గాకి నుంచుగతి గేహమునం దిడ గేహినీ గతుల్
పాడుకొలమ్ము కొమ్మలకుఁ బట్టునె? పై పయి నవ్వియున్నవే?"

౫ ఆ ౯౮ పాణి.

"కాకునికి" అనఁగాఁ గాక పోవుటచే నని యర్థము. కాకున్న నని చేదర్థకము రాదు. అట్లగుటచే నన్వయము సెడినది.

౧౩"ఉ. మాడువులెన్ని? పూవుల సుమాళము నందగు తోటలెన్ని! పై
నీడు వచింప రాఁదగని వెన్ని సిరుల్! తన కేమివచ్చె న

వీడు విడన్! విడన్ సరియె వెన్కటి యాత్మపురమ్ముఁ జేరుటన్
బూడిద! యేటికిప్పురిని బ్రోవలె వర్తన మద్ది కొంపలన్''
౫ ఆ ౧౦౯ పాణి.

ఇంతలి «బూడిద» ప్రయోజనమును జెప్పుచు గ్రంథకర్త లన్వయమును సెల విత్తురు గాక.

౧౪ ఉ. ఏ నొనరించు చేష్ట యది యీ చినవాఁ డొకరుండె కాక యీ
వానర సేన కెల్లెఱుఁగ వచ్చు? నెఱుంగక యేమి పిల్లి దా
గానని కన్నులన్ భయముఁ గంపమునొందుచుఁ బాలుద్రావ నే
ర్గానరె? కొంపఁదీయుటకుఁగాఁ బ్రయతించినొ యేమొ? యీసునన్''
౬ ఆ ౪౯ పాణి.

«నేను చేయు పని యీ చిన్నవాఁ డొక్కఁడే కాక యీ వానర సేన కెల్లెఱుఁగ వచ్చు» నఁట! చిన్నవాఁడు, ప్రథమ. వానరసేనకు, షష్ఠి. ఎఱుఁగవచ్చు ననునది షష్ఠీ విభక్తితో నన్వయించును. గాని ప్రథమతోఁ గాదు. కావునఁ జిన్నవాఁ డనుచోఁ జిన్నవానికని ప్రయోగింపవలెను. ఆ శబ్దము ప్రథమగనే యుండవలయు ననుచో «వానరసేన» యనియు «నెఱుంగు» నని దిద్దికొనవలెను. ముందుఁగల «యెఱుంగకేమి» యనునది ప్రథమతో నన్వయించునది గావున నట్లు దిద్దుకొనుట యే మంచిది.

౧౫ చ. ఎటుదొరకున్ ధనాంగనకు నిట్టి కొలమ్ము వయస్సు రూపము
క్కటికము పేర్మిగూర్మిగల కాముకుఁ, డేటికిఁ బోతి? వానితోఁ
గుటిలుఁడు వాని కైతయది గొంతుక గోసె, దరిద్రుఁ డేటికి
ట్చుటి కొరుడెంచెఁ గూళవిధి చెయ్దము లెవ్వరి కట్లు సేయునే?
౬ ఆ ౫౦ పాణి

ఇందలి "కూళవిధి చెద్దము నెవ్వరి నెట్లు సేయవే?" యను నేమో విశదముగ వ్రాయింతురు గాక.

---

## శ్రీ వ శా నం ద ము.

౧ "క. ఊరూరికి నొక్కొక్క రవ
తారం బెత్తి రఁట శతవధానము చెయుచుఁ
గారుపులిఁ జూచి నక్కయు
నారూఢిగ వాఁత లిడిన నట్లగు నేమో" ౧ ఆ ౨౦ శ్రవ.

"పులిని జూచి నక్క వాఁతలు పెట్టుకొనిన" ట్లని లోకోక్తి. కాని వీ రెవరికో నక్క వాఁతలు పెట్టిన యెడల ననినారు. అంతటితోఁ గుదిర్చినారా? వాఁతలు పెట్టిన యెడల నట్లగు నేమో యనినారు. అట్లన నెట్లో? అన్నివిధముల నీ పద్యము సముద్ర గామి యైనది.

౨ "వ. వినోదంబుగాఁ గతిపయ మిత్ర సహితుండై కూర్చుండి యస్మద్విరచితమ్ములగు ధాతు రత్నాకర కాళీసహస్ర శృంగార శృంగాటక శుకరంభా సంవాదాది కంబులగు సంస్కృత గ్రంథంబుల నచ్చ టచ్చటి శ్లోకమ్ములును" ౧ ఆ ౨౩ శ్రవ.

గ్రంథంబుల నచ్చ టచ్చటి, యన గ్రంథంబులయం దచ్చ టచ్చటి యని యర్థము. గ్రంథంబుల యందలి యను నర్థము రాదు. అట్లు వచ్చినఁ గాని యన్వయము లేదు. అదియుఁ గాక, ధాతురత్నాకరమఁట! కాళీ సహస్రమఁట! శృంగార శృంగాటక మఁట! ఎక్కడ నున్నవో. కాళీ సహస్రము మాత్రము కొలఁది శ్లోకములతో వెలువడినది. ధాతురత్నాకరము శృంగార శృంగాటకము లేవు. వీరు పుట్టని బిడ్డకుఁ బేరు పెట్టిరి. ఆలు లేదు, చూలు లేదు. కొడుకు పేరు సోమలింగ మఁట!

౩..ఉ. మేధ మెయిన్ బృహస్పతి సమీకృతుఁడా చెలమయ్య మంత్రి గం
గాధర రామరాయ నృపకాంతుఁడు గావు కులాగ్ర గణ్యుఁ డా
రాధిత సత్కవీంద్రుఁ డతి రమ్యుఁడునై తగు పీఠికాపురీ
నాథుని మంత్రియై యశమునన్ దొరగట్టి దిగంత మంతటన్ "

౧ ఆ ౪౫ శ్రవ.

" దిగంత మంతటన్ " అన నర్థమేమో విస్పష్టముగఁ జెప్పి పద్యము సమన్వయింతురు గాక.

౪..చ. వితత యశుండు ధార్మికుఁడు వేలకు వేలు గణించు వాఁడు పం
డితుఁడు సమస్తరాజ మకుటీ మణి రంజిత పాదుఁడార్య స
న్నుతుఁడగునాధ రాసురుఁడనుంగుఁ బ్రియుండగుగాక" యంచు న
న్నుతిగొనరింతు నెంతయునినున్ సమకూర్పఁ గదే రయమ్మునన్"

౧ ఆ ౬౫ శ్రవ.

ఇందలి యొకటి రెండు పాదములు మధుసూదనుని విశేషణములతో నిండి యున్నవి. బాలామణి "యట్టి విశేషణ విశిష్టుఁ డైన బ్రాహ్మణుఁడు ( మధుసూదనుఁడు ) అనుంగుఁ బ్రియుండగుఁగాక. అని నిన్ను సన్నుతించెదను. త్వరగ సమకూర్పుము " అనినది. అగుఁగాక మను నీ యాశీర్వచన మెవరికి? తనకుఁ బ్రియుఁడు కావలెనని బాలామణి యభిప్రాయము. కాని యీ పద్యమున నా యభిప్రాయము రాకపోవుట యటుండ నన్వయమే చెడిపోయినది. దిద్దుకొందురు గాక. సమర్థింపఁ బూనెదరేని ప్రతి పదార్థము జెప్పి సమన్వయింతురు గాక. ( తాము సమర్థింపఁ బూనిన ప్రతి పద్యము నకును బ్రతిపదార్థమును జెప్పెదరు గాక )

౫..గీ. అనుచుఁ దన తల్లి తోడఁ జెప్పినది కాని
తాను తా నయి స్వాతంత్ర్య మూనదయ్యె
నెంత వలపున్న నెంత వలంతి యైన

జననిం గికురింప లేదు వేశ్యా వధూటి ''   ౧ ఆ ౯౬ శ్రవ.

'' తాను తా నయి '' యను పదము నిరర్థకము. '' తనకుం దానయి '' యనియున్నం గాని యన్వయము లేదు.

౬. శా. ఏనేకాదు మదీయమైన కులమం దెన్నో తరాలాయెం గా
నీ నీచుల్ వినం బోరు చూడను ధనంబీని ధనం బీయకే
పోనీ బ్రాహ్మణ జాతిం దక్క నితరుల్ భోగింపంగాం బోరు తా
దేనిన్ క్షత్రియజాతి యన్యము ముదా రేమాకుం జర్చింపంగాన్ ''
౨ ఆ ౨౫౯ శ్రవ.

తొలుత '' బ్రాహ్మణజాతి '' నని సంఘపరముగం జెప్పి పిదప నితరు నని కేవల మొక వ్యక్తి పరముగం జెప్పం గూడదు. బ్రాహ్మణజాతి యన బ్రాహ్మణజాతి గలవాండని యర్థముం జెప్పి కొందమన్నను ముందున్న '' క్షత్రియజాతి '' యను పదమునకుం గూడ క్షత్త్రియ జాతి కలవాండని యర్థము జెప్పకొంద మన్నను దానికి ముందుంగల '' యన్య '' మను పదమట్లు చెప్పకొనుట కవకాశ మొసంగుట లేదు. కావున నన్వయము సెడిపోయినది.

౭. ఉ. రాగము లేక యే పయికి రాగము గల్గిన రీతిం జూపుచున్
రోగము గల్గియుల్ బయికి రోగము లేదని బొంకులాడుచున్
సాగిన యంతవట్టుం గడుం జల్లంగ ద్రవ్యము లాగులాడు నీ
భోగముజాతి నమ్మ్రుటలు పోలవుగా భువి నెంత వార్కికిన్ ''
౨ ఆ ౫౮౮ శ్రవ.

లాగులాడు = పెనంగులాడు, అని యర్థము. ఇచ్చట నీ రెట్లన్వయము చెప్పెదరో చూడవలసి యున్నది. లాగులాడు. అనంగా గ్రహించు, అని గ్రంథకర్తల యభిప్రాయము కాంబోలు! అది యిందు లేదు. ఈ పదమిట వపార్థమును గూడం గలిగించినది. లాగులాడు అను పదమునకు

గ్రహించు, అను నర్థమున్నదని వీరు పెనఁగులాడక దిద్దుకొందు, రని మా యభిప్రాయము.

౮ ॥గీ. మనకు మేళములకు వచ్చు ధనముకన్నఁ
దగిన వారల తోడ సందర్భములు ఘ
టించుటే ముఖ్యమగు లాభ మెంచిచూడ
మేమెఱుంగుదు మీ లాభ మింతవరకు? ” ౨ ఆ ౧౦౪ శ్రవ.

“ మనకు మేళములకు వచ్చు ధనము కంటెఁ దగిన వారలతో సందర్భములు ఘటించుటే ముఖ్యలాభ ” మఁట! ఏమి యన్వయాను గుణ్యముగ నున్నది! దిద్దుకొనుఁడని వేఱుగఁ జెప్పనక్కఱలేదు. దిద్దుకొనుటే ముఖ్యమగు లాభమని వారే యెఱుంగుదురు.

౯ ॥క. ఈ విధమున నతఁ డెంతయు
నా వేదనఁ జెందుచుండె నవ్వనితయుఁ దా
నే విధిఁ దోఁచక గృహమున
కై వగ మీఱంగ, జేరి యాత్మ గళమునక్

3 ఆ. ౧౧ శ్రవ.

బాలామణి యేమియుఁ దోఁచక గృహము కొఱకుఁ జేరెన దఁట! గృహము కొఱ కెక్కడఁ జేరినదో? గృహమును జేరినదని గ్రంథకర్తల యభిప్రాయము. ద్వితీయకుఁ జతుర్థిఁ బ్రయోగించినారు. పంచమీ విభక్తి ప్రత్యయమును బ్రయోగింప నందులకు మన మానందింప వలసియున్నది.

౧౦॥మ. తనుఁదానచ్చిన వేశ్యఁగూడు సుఖమింతా? యెంతయో తెల్పనా
కనువౌనా? యదియట్టులుంచు మిది బ్రహ్మాదుల్ గణింపంగ శ
క్తిని బొందంగలరా! యటంచ నెమ్మనిఁ దిపింతగాఁ బోలు తో
మనమా! వద్దిఁక! నాదుమాట వినుమా! మత్యాసగా పొద్దునా ॥
౨ ౫ ఆ. ౧౨ శ్రవ.

" తనకుఁ దాను " అను మాటను వీ రిట్లు పాడుచేసిరి. ఈ శబ్దము నే " తాను తా నయి " యని వీరు వ్రాసిన యపభ్రంశపు వ్రాఁతను వేఱొకచో నుదాహరించితిమి. వీరు తమ కలమును జిత్తమువచ్చినట్లు పో నిచ్చెదరే గాని మంచి చెడ్డలను జూడరు.

## వ్యా క ర ణ భ్రం శ ము లు.

రామ కృష్ణ ప్రయుక్తమగు శతఘ్ని సరప తిరుపతి వేంకట కవుల వ్యాకరణ వైదుష్యమను దుర్గ ప్రాకారమును ఖండ ఖండములుగ భేదిం చి నైచుట యెల్ల తెలిసిన విషయమే. కావున మే మిట మఱల నా విషయమును విమర్శింప వలసిన యవసర మంతగా లేదుగాని మానుట యంత యుక్తముగాఁ దోఁచుట లేదు. ఏమన? కొందఱ కవిత్వము క్రమ క్రమముగ నిర్దుష్టమై యుండును. వీరి కవిత్వ మట్లుగాక మొదటి నుండి తుద వఱకు నొక్క విధముగనే యున్నది. అంతియ గాక పరీక్షించి చూ చు వారికి శ్రవణానందము రచించిన నాఁటి శైలి కంటె నిప్పటి శైలి వి కార దూషితమై యున్న ట్లవగతము కాకపోదు. అయినను వీరు

ఉ. పరిణత శక్తులైన యల భారతపుంగవు లట్టిలుండ ము
మ్మరు డనిపించు కొన్న కవి సామజ సింహము రామకృష్ణు వా
గ్విరచన గూడఁ జూడుఁడు ప్రవేశ ఫలమ్ములు చిన్న చిన్న వ్యా
కరణపుఁబొత్తముల్ గొణిగికయ్యముఁ బెంచకుఁడయ్య వాగ్విదుల్.

౧ అ ౧౬ పాణి.

అని రాము వ్యాకరణమున నసామాన్యవైదుషీవిలసితులమని ప్రగల్భము లు కొట్టుచుండుట వలనను, నట్లు ప్రగల్భములు గొట్టిన పద్యమైనను ద ప్పులు లేకుండ వ్రాయఁ జాలక పోవుట వలనను మే మీ వ్యాకరణ భ్రం

శములు నుదాహరించుట యనవసరము గాదు. అయినను కొన్ని దోష ములను మాత్ర ముదాహరింపఁ దలంచితిమి. పూర్తిగ జూపఁ దొరకొన్న నీ యొక్క విషయమును గుఱించిన మా విమర్శ గ్రంథము మూల గ్రంథములను మించును. వీరి తొట్రుకులను దిక్సూచికముగ లోకమునకుఁ దెలుప వలయునని మాత్రమే మా తలంపు. అంతకన్న వేఱుగాదు. అనందర్భ ప్రకరణము నందును నన్వయాభాస ప్రకరణము నందును వలెఁ బద్యము నంతను వ్రాయక యీ పద్యముల యందలి దుష్టపదములను మాత్ర మిం దుదాహరింతుము.

---

## పాణిగృహీత.

---

౧. "మన్నించుఁడు ... పెంచకుఁ ... డాగ్రహించకుఁడు" (౧ ఆ ౧౫ పాణి.) మన్నించుఁడు తప్పు. మన్నింపుఁడు. అని యుండ వలెను. పెంపకుఁడు. ఆగ్రహింపకుఁడు. అనియు నుండ వలెను.

౨. "కయ్యముఁ బెంచకుఁడు" (౧ ఆ ౧౬ పాణి) పెంపకుఁడని యుండవలెను (ఇఁక నీ తరగతి దోషములు చూపఁబడవు) వీరు కయ్యమునకుఁ గాలు దువ్విన పద్యము లైనను నిర్దోషముగాఁ జెప్ప లేక పోయిరి!

3. "తీతురేమో" (౧ ఆ ౨౦ పాణి) తీయుదురేమో యని సాధు రూపము.

౪. "గయా శ్రాద్ధమ్ములం జేతురో" (౧ ఆ ౨౪ పాణి) చేయుదురో.

౫. "ఋణము తీర్చ న్నేర్చునే?" (౨ ఆ 3౫ పాణి) తీర్ప న్నేర్చునే!

౬. "కొండఱఁ గన్నులర" (౨ ఆ 3౭ పాణి) కొందఱఁ గన్నులర.

౭. "పని గల్పించుక" (౨ ఆ ౭౯ పాణి) కల్పించుకొని. ఆత్మనే

పదమగు కొను ధాతువునకు "క" ప్రయోగింపరాదు.

౮. "పటుమతి సని నన్నెఱుంగవలయును మీరలౌ" (౨అ౮౮పాణి) "పటుమతి యని" అని ప్రథమ ప్రయోజ్యము.

౯. "అధమపు వేశ్యలఁ గూడెడి" (౨అ ౮౯పాణి) కర్మధారయం బు లందు ము వర్ణకంబునకుం బుంపు లగు నని చిన్నయసూరి. "అధమపు వేశ్య" లను సమాసమునఁ బుంపు లాదేశముగా వచ్చుటకు ము వర్ణక మెందున్నదో?

౧౦. "నామేడ నుంచ, నేర్చితిన యేని" (౩అ ౧౩పాణి) ఉంప నేర్చితిన నేని.

౧౧. "నీవు చెప్పిన యట్లన" (౩అ ౨౬పాణి) అట్లన తప్పు. ఇది ద్రుతాంతము గాదు.

౧౨. "ఎక్కడికి నేగిన నక్కడ కాఁపురమ్ములా?" (౪అ ౪౧పాణి) "అక్కడఁ గాఁపురమ్ములా" యని సరళాదేశము చేయవలెను. ఎక్కడికి? తప్పు. ఎక్కడకు.

౧౩. "పూర్వాలివి వీని కతమునఁ బూదిఁ గలియు" (౫అ ౪ పాణి) కతమునకుఁ దరువాత నరసున్న యెందులకు? బూది యనియే శబ్ద స్వరూపము. పూది గాదు.

౧౪. "పడుపు తొత్తుల యూసఁ బాఱురైరి" (౫అ ౧౫పాణి) పడపుఁ దొత్తుల అన వలెను. వీరు పడపు శబ్దమును బడుపు అని పాడు చేసి యాపై వేయవలసిన ద్రుతమును వదలివేసినారు.

౧౫. "తెరుఁణికి సంతేకుఁ మునుపెఁ దన్నయమయ్యో" (౫ అ ౬౩ పాణి) మునుపై తరువాత నరసున్న వేయు టెందులకో?

౧౬. "అమ్మదిత వధింపు టొప్పగును" (౫అ ౭పాణి) భావార్థక ట ప్రత్యయము పరమగునపు డింపుగాగమురాదు. వధించుట అనవలెను.

౧౭. "పోవ మదిగా చుక్క వాడిచె" (౫ ఆ ౧౩౮ పాణి) "అదిగోఁ జుక్క వాడిచె" అనవలెను.

౧౮. "ఏటికి దాఁచి పెట్టితిరి యేఁ గనకుండఁగ" (౬ ఆ ౧౦ పాణి) సంధి చెడినది. "మధ్యపురుష క్రియల యందిత్తునకు సంధియగు" నని చిన్నయసూరి. దాఁచి పెట్టితిరి + ఏఁ గనకుండఁగ, దాఁచి పెట్టితిరేఁ గనకుండఁగ.

౧౯. "దాపఁ జిరుగఁ బదరయుఁగాదె?" (౬ ఆ ౨౩ పాణి) దాపన్, అని ద్వితీయ ప్రయోగించు టెందులకు?

౨౦. "మురుగు కాలువ" (౬ ఆ ౫౩ పాణి) "మురుఁగుఁ గాలువ అనవలెను.

౨౧. "భవచ్చరణకంజములన్ గని పెట్టుకుందు" (౬ ఆ ౧౦౫ పాణి) "కని పెట్టికొని యుందు" ననుట కీ పాట్లు వచ్చినవి.

---

## శ్ర వ ణా నం ద ము.

౧. "వేగసంతల గాలమ్మ" (౧ ఆ ౬౫ శ్రవ) ఇది గ్రామీణోక్తి యని సమర్థింతురా? లేక మహాకవి ప్రయోగములను జీవగఱ్ఱమున్నగు పానిలోఁ జేర్చి యానందింప వలసి యున్నదా?"

౧౨, ౧౩ వ పుటలు. కవితా విమర్శన ఖండనము.

౨. "నాకళ్లయెదుట" (౧ ఆ ౭౨ శ్రవ.) "పూర్వ గ్రంథము నందే మొదటి యాశ్వాసము ౭౨వ పద్యమున "కళ్లు" అని ప్రయోగించిరి. కన్ను శబ్దమునకు బహువచన రూపము "కన్నులు" అనియుండును గాని "కళ్లు" అని యుండదని తెలిసిన పండితులు చెప్పిన విమ్మ

ట సైతము పలుచోట్ల వేసియుండుటచే దిద్దుకొనలేక యది " లోకోక్తి కనుకరణ " మని వ్రాసిరి.

" సీ. నాకళ్ల యెదుట మొన్నటి దాఁకఁ జిన్నత
నంపుఁ జేష్టల సంచరింప లేదా
... ... నున్నతి లేక వెట్టిగా వీధివీధుల విట్టవీఁగ లేదా
... ... నంతయువింత రఘువంశమును జంకఁబెట్టుక చనఁగ లేదా
... ... నున్నతు లెల్ల నవ్వంగఁ జిటిపొటి పద్యముల్ సెప్ప లేదా
గీ. ఎంతలో నెంత వాఁడయ్యె నెంతబుద్ధి
వచ్చె నెటువంటి సత్కీర్తి వచ్చెఁ జిత్ర "
మనుచు నాతని చర్యలే యభినుతింత్రు
పండిత వరేణ్యు లక్కవి భాగ్యమేమొ "

" ఇక్కవి పరమేశ్వర్యుపాసకుఁడును విశిష్టాద్వైత మతస్థుఁడు నగు మధుసూదనాచార్యుఁడే. ఈ యభినుతించు వారును సామాన్యులు గారు పండిత వరేణ్యులు. వీరి వాక్యముల యందలిదే " కళ్లు " అను న ప శబ్దము. దీనినే మన వృద్ధకవులు లోకోక్తి కనుకరణ మని వ్రాసిరి. ఇది పద్యము నందలి పండిత వరేణ్యుల వాక్యముగాక వారనుకొనిన లౌకికుల వాక్యమే యని యొప్పుకొందము. తక్కిన పదములు వ్యాకరణ సమ్మతముగాఁ బ్రయోగించిన యీ లౌకికు లొక్క యీ శబ్దమునే పాడు సేయుదురా? కావున నిది తమ యనభిజ్ఞతను గోపనము సేయఁ దలఁచిన వృద్ధకవుల యుక్తియే యని నిష్కర్షించి చెప్పుచున్నారము "

౧౨వ పుట కవితా విమర్శన ఖండనము.

3 " అనుఁగుఁ బ్రియుండగుఁ గాత యంచు " ( ౧ ఆ ౫౭ వ శ్రవ ) " గాతయంచు " తప్పు. " గాతమంచు " అనవలెను.

౪ " మేలు గణింపుచు " ( ౧ ఆ ౯౭ వ శ్రవ ) శత్రర్థక చువర్ణకము

పరమగునపు డింపుగాగము రాదు. "గణించుచు" సాధు రూపము.

౫. "మాయ మాటలకు నమ్మకమైన వ్యాఖ్యాత ......వంది" (౨ ఆ ౫౫ శ్రవ) "వేశ్యగూతను వర్ణించు నపుడు "వ్యాఖ్యాత" "వంది" అని పుంలింగ నిర్దేశముఁ జేసియున్నారు. అనియత లింగము లగు నీ శబ్దముల కిట స్త్రీ లింగ ప్రయోగ మవశ్య కర్తవ్యము. పుంలింగ ప్రయోగము కేవల దూష్యము"

౧౧వ పుట. కవితా విమర్శన ఖండనము.

౬. "కోర్కిలతలు" (౨ ఆ ౯౨ శ్రవ) దుష్ట సమాసము.

౭. "రతి పెంచుకొన్న గారంపు కీరంబు" సంధి చెడినది. "స మాసంబుల నుదంతంబులగు స్త్రీ సమంబులకుం బుంపులకుం బరుష సర ళంబులు పరంబు లగు నపుడు నుగాగమం బగు" నని చిన్నయసూరి. ఇం దే "గీ. విటుల మోహింపఁ జేసెడి వేళలందు, మచ్చు మందుల బొమ్మ నా మసల వలదె? సాని సాని యనంగనే సంబరంబె, వేరు రీతుల దాని సంసారి యనరె" అను పద్యమున సంసారిణి యనుటకు "సంసారి" యని ప్రయోగించి తొండకు వెలుగు సాక్షి" యను నట్లు దానికి మ ఱియొక యప్రయోగముఁ జూపి దానను దృప్తిఁ జెందక యచ్ ప్రత్య యాంతముపై జీష్ వేయ వలయునని తమ యసాధారణ వ్యాకరణ పాం డిత్యమును లోకమునకు వెల్లడించిరి. శూద్రాదుల వలెఁ బుమాఖ్య గాని యచ్ ప్రత్యయాంతమగు సంసార శబ్దముపై జీష్ ప్రత్యయము వేయు దు మనుట వైయాకరణ ప్రతారణార్థము. శ్రీ కింకపీంద్ర ఘటా పంచా న నులును పూర్వ శాకుంతలమును విమర్శించుచు "స్త్రీలు బ్రహ్మవే త్తలని సంసారు లని రెండు దెరంగులై యుందురు" అనుచోట "ఈ స్త్రీలు స్త్రీలుకాక పురుషులై యుండ నోపుదురు, కాదేని వేత్తలును సంసారులును" నెట్లగును? అనివ్రాసి సంసారీ శబ్దము దుష్ట మని యొప్ప

కొనిరి. కాని తాము నట్లే ప్రయోగించి యుండుట చేత సంసారీ శబ్దమును మాత్ర మెట్లో మఱియొకరు సాధింతురు గాక యని యాశీర్వదించిరి ”

౧౧వపుట. కవితా విమర్శన ఖండనము.

౮. “మోహవారిధిని మగ్నులఁగానొనరింపవచ్చు” (౨అ ౧౦౨శ్రవ) ఇటఁ బ్రథమ వేయవలెను.

౯. “ ఏపాటీతఁడన ” ( ౨ అ ౧౦౩ శ్రవ ) సంధి చెడినది. ఏపాటియీతఁ డనవలెను.

౧౦. “ సిందూరంపు తోరంపు ” ( ౩ అ ౨౮ శ్రవ ) సిందూరంపుఁ దోరంపు అనవలెను.

౧౧. “ జనవాక్యం కర్తవ్యం ” బనిపెద్దలు ” ( ౩ అ ౪౩ శ్రవ ) సంధి చెడినది. అనుకరణంబునం దహమాదుల మకారంబునకు ద్విరుక్తి విభాషనగు ” నని చిన్నయసూరి. “ జనవాక్యం కర్తవ్య ” మ్మనె, అనవలెను.

౧౨. “ కటాక్ష ముంచుమా యన నాలకించనైతి. కౌఁగిలించఁ బూనిన సమ్మతించనైతి. ఆరగించనైతి ” ( ౩ అ ౬౨ శ్రవ ) ఇట నించుక్కు లప్రయోజ్యములు. “ కటాక్షముంపుమా యన నాలకింపనైతి, కౌఁగిలింపఁ బూనిన సమ్మతింపనైతి, ఆరగింపనైతి ” అని యుండవలెను.

౧౩. “ కొంచమారీతి భాషించఁ దొడఁగె ” ( ౩ అ ౮౩ శ్రవ ) ఇదియు నట్టిదే. “ భాషింప ” అనవలెను.

౧౪. “ లిఖియింపుటకును బ్రారంభించె ” ( ౪ అ ౭ శ్రవ ) భావార్థక టప్రత్యయము పరమగునపు డించుగాగమే గాని యింపు గాగమము రాదు, “ లిఖియించుటకు ”

౧౫. “ భూషలుఁ ధరించుక ” ( ౪ అ ౭౨ శ్రవ ) ‘ ధరించుకొని ’ అనవలెను.

౧౭. "పరిపంథినిబట్టి పలార్చ నేర్చె నే" (౨ ఆ ౯౭ శ్రవ) 'పలార్ప' అని సాధు రూపము.

౧౮. "పోవుటకునుద్యమించి యూర్పునిగుడించి" (౨ ఆ ౧౫౫ శ్రవ) "నిగిడించి" అనవలెను.

౧౯. "ధనమాపోవును మానమాచెడును నిందా నెత్తిపై కెక్కు" (౫ ఆ ౨ శ్రవ) నిందా శబ్ద మాకారాంత స్త్రీ లింగము. సాంస్కృతికముల నిట్లు ప్రయోగింపరాదు. "నిందయా" అని సాధురూపము.

# రసభంగములు.

పాఠక మహాశయులారా!

వీరు—

"గీ. తనకు నాల్గు నిఘంటు పదములు వచ్చు
నను చుఁ బది మందికినిఁ దెలియంగ మాట
మూల పదములు గుప్పిన ముచ్చటగునె?
ప్రతిపదమ్మున రసముట్టిపడినఁ గాక" (౧౪ ఆ ౧౭ శ్రవ)

అని తమకవిత్వమే సరసముగ నుండుననియు నితరుల కవిత్వ మట్టిది గాదనియు వ్రాసికొని యుండుటచే నితరుల కవిత్వ మెట్లున్నను వీరి కవిత్వ మెంత రసవంతముగ నున్నదో యని పరికింప మాకు ముచ్చట గలిగెను. అహంభావ ప్రపూరితమగు వీరి యీ పద్దెమే మా లేఖినికి రసభంగ ప్రకరణము వ్రాయఁ బనిఁ గల్పించినది. సరస తిరుపతి వేంకట కవుల కైత యందలి సారస్యమును మీరు పరికింతురు గాత.

## పా ణి గృ హీ త.

౧ ‟మ. తమరీయూరికినచ్చు కార్యమది సాంతంబాయెనే?” (౨అ౭౦పా
ణి) ఇట సాంతంబనుటచే రసభంగ మైనది. ‟ మీ కార్యము సాఫల్య
మాయెనా? ” యని యడిగిన బాగుండును.

౨ ‟గీ. బాల్యమును మెట్టి మెడఁబట్టి బైటఁ గొట్టి
యౌవనమురా భయమ్మున నవఁగఁ జెలికి
చనులు చంకల దూరెను గనులు చెవుల
దూరె నడు మెట కేగెనో తోఁచదకట! ” ౨ అ ౭౦ పాణి.

చనులు చంకల దూరెనఁట! ఆహా! ఏమి సారస్యము! ఇట్టి ప్రసంగము
నఁ జేమకూర వెంకన్న గావించిన వర్ణన మొక పరి దిలకింతము.

‟క. కడు హెచ్చుకొప్పు; దానిం
గడవం జను దోయి హెచ్చు; కటి యన్నిటికిం
గడు హెచ్చు; హెచ్చు లన్నియు
నడుమే పస లేదు గానినారీమణికిం ”

౧ అ ౧౦౫. విజయ విలాసము.

ఇట్టి పద్యములను మన మెన్నిటి నుదహరించినను బ్రయోజనము లే
దు. ఈ రస మే కవి కవిత్వము నందు నుండఁ జాలదు. చేమకూర వెంక
న్న కేవలము చేమకూర వెంకన్నయే. వీరో; సరస తిరుపతి వేంకట కవు
లు. గాదా?

౩ ‟సీ. కులుకుచు నొకసారి పలుకరించినఁ బిచ్చ
వానికైనను గచ్చ వదలిపోవు
బదనుగా నొకమాఱు భావమ్ము సూచింప
బమ్మకైనను బుట్టు రిమ్మ తెవులు ” ౨అ ౭౧ పాణి.

ఆహా! వర్ణనా వైదగ్ధ్యము! జలజాక్షి పలుకరించినచోఁ బిచ్చి వానికిఁ గూడఁ గచ్చ వదలి పోవునఁట! పిచ్చివాఁ డనుటలో నేమి విశేష మున్నదో? " ఉన్మాదునకుఁ " గూడ ననుటచే జలజాక్షికి నైచ్యము గలుగు చున్నది. అది వీరు కనిపెట్ట లేకపోయిరి. మఱియు " బమ్మకైనను రిమ్మతెవులు పుట్టునఁట! స్త్రీల విలాసములం గాంచిన నింద్రియ నిగ్రహ వ్రతముగల వారికైనను మనసు చెడు ననుట సనాతనమునుండియు వాడుకలోనున్న కవి సాంప్రదాయము. కాని కూఁతును బెండ్లియాడి పార్వతిని మోహించి శృంగ భంగమును గాంచిన బమ్మకుఁ గూడనని చెప్పుటలో నేమిరసమున్నది? " ఇనుప కచ్చడాల్ గట్టిన ముని ముచ్చు లెల్లఁ దామరస నేత్ర లిండ్ల బందాలు గారె? " యని పెద్దన్న. వీ రీ సరసము నెఱుంగఁజాలక పోయిరి. వీరి ధోరణి పిచ్చి ధోరణి యని కొంద అందురు. అది నిజమే గాఁబోలు!

ర॥సీ. బిగ్బికవతి యుబ్బుగుబ్బ దోయిని జూడ
మతిమాలిబతిమాలు యతియు రతికి
ఉడురాజముఖి కంటఁ బడి దాని జడఁజూడ
జడదారి పెడదారిఁ జనఁగఁ దివురు " ౨౪ ౭ ౨పాణి.

జలజాక్షి స్తనములంగన్న యతి రతికి బతిమాలునఁట! ఇదేమో మిగుల సరసమైన శృంగార కిల్పనమని వీరు తలంచి యుందురు. కాని శృంగారమునకు మూలము సంభోగమే యని తలంచు వీరి సరసత్వము గర్హ్యము. మఱియు జలజాక్షి జడఁగన్నచో జడదారి పెడదారి నన మునివృత్తికి వ్యతిరిక్త మార్గమును బట్టునఁట! " కలికి నెఱివేణి చందంబు కాఁ్లఁజూ నఁగ, నవలఁ బోలేక నిలిచె నయ్యూర్ధ్వజుండు" అను చేమకూర వెంకన్న రచన యందును వీరి రచన యందును గల సారస్యమును జదువరులే గ్రహింతురుగాక. ఇందు ముఖ్యముగ నిం కొకటి విమర్శింపఁ దగినది గల

ము. జడదారి జలజాక్షి కంటఁబడి దాని జడఁజూచినచోఁ బెడదారిఁ బట్టునఁట! దానిజడఁ గన్నచోఁ బెడదారిఁ బట్టినఁ బట్టవచ్చును గాని తొలుత జడదారి జలజాక్షి కంటఁబడుటవలనఁ గలిగెడి వైలక్షణ్యమేమి? కేవలము జలజాక్షి కా యతియందుఁ బూజ్యభావముగాని, వాతాంబు పర్ణా సత్వమువలనను గందమూల ఫల భక్షణము వలనను ననవరత యోగాభ్యాసము వలనను గ్రుక్కి యించు మించు శల్యావశిష్టమై కాషాయాంబర పరిధానితమగు నాతని బడుగు మేనుం గాంచుటచేఁ గనికరముగాని ముఖమునఁ బరిహాస సూచకమగు మందహాసముగాని సంభవించును. అంతేకన్న వైలక్షణ్య మేమియుఁగలుగదు. ఒకవేళఁ గలిగినను నప్రస్తుత ప్రశంసయు రసభంగమునగును. ఈ పాదమునింత భ్రష్టము సేయుటకన్న గుబ్బదోయికిని బల్కులకును విశేషణములు సేర్చినట్లే జడకుఁగూడ విశేషణములు చేర్చిన రవ్వంత బాగుండును.

౫౨. “ఆ. వె. ఉండఁ గొంపలేక పండఁ బాన్పు లేక
ముండకిచ్చుటకును ముడుపు లేక
మొండితనము పూని దండివార మటంచు
బండవిటులు తిరుగుచుండఁ గనమె?” ౨ ఆ ౯౩ పాణి.

“తినఁ దిండి, కట్ట బట్ట” యని లోకోక్తి. తినఁ దిండి, కట్ట బట్టయును లేనప్పుడేక నుండఁ గొంపయుఁ బండఁ బాన్పు లేవని చెప్పనక్కఱలేదు. వాని ప్రసంగము రసభంజకము. “తినఁ దిండి, కట్ట బట్ట లేవను మాట కన్న మఱియొక మాట శుద్ధ దరిద్రమును దెలుపుదు సేయఁజాలదు. అంతియ కాని “ఉండఁ గొంప, పండఁ బాన్పు” అనుటలో నేమియు రసము లేదు. “ముండ కిచ్చుటకును ముడుపు లేక” యను వాక్యము బొత్తిగ రసమును బాడు చేసినది. ఈ రసమును మన తిరుపతి వేంకట కవులు తెలిసికొనఁ జాలక పోయిరి.

౬. క. ఒఱఁగిన చనుఁగవ గలిగిన
తరుణిం గవ గూడుకన్నఁ దఱచై కడుఁ గ్రి
క్కఱిసిన చనుఁ గవ గలిగిన
తరుణుల పద తాడనము శతగుణము మెఱుఁగా ’’

౨ ఆ ౧౦౧ పాణి.

“ లంబ కుచాలింగనతో లికుచకుచా పాదతాడనం శ్రేయ ’’ యని యొక గ్రామీణోక్తి గలదు, దాని నిట్లు వీ రాంధ్రీకరించిరి. కాని యొక విశేషము మాత్ర మున్నది. సంస్కృతమునఁ “ కౌఁగిలింతకన్న ’’ నని యున్నది. వీరు “ కవగూడుకన్న ’’ నని వా విడిచి చెప్పినారు. ఎంత సరసముగ నున్నను వీరి కాలింగనపద మానందమిడఁ జాలకపోయినది. వీరి యభిప్రాయ మా యాలింగన పదమున ధ్వనించుచునే యున్నది. వాచనములకు మఱఁగిన వీరు సూచనలచే నానందింతురా?

౭. ఉ. ...... ఏ సరసునైన సత్యుఁతివ యేలికొనం గమకింపదన్న మా
టే నిజము ’’ ౨ ఆ ౧౧౫ పాణి.

ఏలు ధాతువున కిటఁ “ గొను ’’ సను నాత్మనేపదము ననుబంధము సేయఁ గూడదు. “ ఏల ’’ ననినఁ జాలును. రస ముట్టిపడును.

౮. క. పలువురు ప్రియురాం డ్రొక్కట
గల సభఁ బురుషుండు నిలువఁగలఁ డదిరసముగా
దాలఁగింపదు కామిను లటు
నిలుచుటకుగా దగరు రసము నీరసము నగుగా ’’

౪ ఆ ౯ పాణి.

పలువురు పురుషులున్న సభలో స్త్రీలు నిలువలేరా? నిలుచుటకుఁ దగరా? తగరనుటచే జలజాక్షులకుల విధ్వఁసకి యగుచున్నది. నిలువలే రనుటలో సారస్యమున్నది. ఇప్పుడు నీరసమైపోయినది.

౯ ..గీ. "నగము చచ్చి యంతయుఁ జచ్చి జగతి గాన
హాస్యములు నేర్చికొన వలె" నందురు"

3 అ ౨౧ పాణి.

"నగముచచ్చి సంగీతము, అంతెయుఁజచ్చి హాస్యము" అని లోకోక్తి. నగముచచ్చి గాని సంగీతము, సంతయుఁజచ్చి గాని హాస్యమును సభలోఁ బ్రకాశము సేయలేరని యీ లోకోక్తి భావము. అంతియకాని నేర్చికొన వలెననిగాదు. నేర్చుకొనుటలో గష్టములేదు. రహస్యముగ నభ్యసింప వచ్చును. ఈ లోకోక్తింగల సారస్యమును గ్రహింపఁజాలక వీ రిట్లు పాడుచేసిరి. "అహో! మూలఘాతీనివ ప్రాంసిత్య ప్రకర్ష" యను సామెతను సార్థకపఱచినారు. మహాకవులు!

౧౦..ఉ. ... నేటి కేయినా! కావగలాఁడి యాయతివ యాచెలి యా
చిగురాకుఁబోడి యా! కావరపుం జనుంగవ చోకాటపుటెక్క వశమ్ము
గావలె"

3 అ ౬౭ పాణి.

అతివ, చెలి, శబ్దములు నగలాఁడి, చిగురాకుఁబోడి, కావరపుం జనుంగవ చోకాటపుటెక్క, శబ్దములవలె విశేషణ పర్యవసాయములు గామి పునరుక్తియుఁ బ్రక్రమ భంగమును, రస భంగమును గూడ నైనది.

౧౧..క. అంత నుదారుం డచ్చెలి
చెంత న్నిలుపోపలేక చేతోజాత
శ్రాంతికి వశుఁడై చనియెడి
చింతన్ లేచుటయు సతని చెలికాఁడనియెన్."

3 అ ౭౨ పాణి.

ఉదారుఁడు జలజాక్షిపై మరులుకొన్న యాచెలిచెంత నుండఁజాలక పయనమైనఁట! ఇది విపరీతము! లోకములో నెవఁడును దన మనస్సును హరించిన కాంతచెంత నిలువలేకపోఁడు. ఎంతో యవసరము వచ్చినఁ గాని

యటనుండి కదలఁ జాలఁడు. అట్లు కదలిపోవుటయే తటస్థమైన నప్పు డా తని మనస్సెటు లుండునో చదువరులే యూహించుకొందురు గాక. ఇట్టి సందర్భమున—

౹౹ గీ. చెలువ నేత్ర విలాసంబు చెవులు సోఁక
బాలకుచలీల యెదఁజాలఁ బట్టి త్రోలఁ
గలికి నెఱివేణి చెలువంబు గాళ్లఁ బెనఁగ
నవలఁ బోలేక నిల్చె నయ్యబ్జనయనుండు ౹౹

(౨ ఆ ౧౧౬ విజయవిలాసము)

అని చేమకూర వెంకన్న వర్ణించినాఁడు. వీరి వర్ణనము ముగ్ధుఁడు గా నివాని విషయమునఁ జేయవలసినది. వరూథిని యెంత ప్రార్థించినను న నురక్తుఁడుగాని ప్రవరుఁడట నుండలేక పోయినాఁడు అనురక్తుండగుటచే గంధర్వుఁ డటనుండి కదలలేక పోయెను. ఇట్లెన్ని యుదాహరణముల నై నఁ జూపవచ్చును. కాని ప్రతివానికిఁ దెలిసిన యీ విషయమున కుదాహ రణములనే చూపవలసిన యవసరము లేదు. అయినను వీరే యట్టి వర్ణన మును గావించి యుండుటచే నద్దాని నిట నుదాహరించు చున్నారము.

౹౹ ఉ. ఇచ్చిన నిప్పుడే వెడలు నీయన యీయక యిట్టులెంత సే
పిచ్చటఁ గాలయాపనము నేఁ గొనరింతు? ౹౹ నటంచు నెంచుచున్
ముచ్చట వెన్కకున్ మఱియు ముందటికిన్ దిగలాగఁ గొంత సే
పచ్చపలాక్షి యూరకొనె నట్లగుఁగా? మది మోహముండినన్ ౹౹

౨ ఆ ౧౭.

ఈ పద్య మెచ్చటిదో యని మీ రూహింప నక్కఱలేదు. ౹౹ మా... థములలో నెల్ల నిది యగ్రగణ్యమైన ౹౹ దని— వీరు వ్రాసి... నందము లోనిదే! ౹౹ అట్లగుఁగా? మది మోహముం... కా మీఁద దెబ్బఁగొట్టి వ్రాయించినారు. పాణిగృహీ...

త్నమగుటచే నిట్లు భ్రష్టము చేసినారేమో యన నిది మొన్న మొన్ననే వేయి నూనాట పదార్ల కాశించి వ్రాసిన ప్రబంధము. శ్రవణానందమే మొదటిది. అం దీ సందర్భమున బాగుగనే వ్రాసిరి. ఇం దేపాడుచేసినారు. చిత్రము!

౧౨ ‘‘గీ. అనియెదో! లంజెయాటఁ దానట్టి మాట
 నాదు యోగ్యత యెయ్యెడఁ బూదిఁ గలిసె ’’

౪ ఆ ౧౧ పాణి.

‘‘ అది లంజె యగుటచే నట్టిమాట యనిన ననుఁగాక. నా యోగ్యత యే బూడిదలోఁ గలిసినది. ’’ అఁట! ఈ రాయబారి వారకాంతా లంప టుఁ డగుటచే యోగ్యత మునుపే లేదు. ఈ ‘‘ యోగ్యత ’’ కు మాఱు ‘‘ తెలివి తేట ’’ లనిన రస ముట్టిపడును. ఇట్టి సందర్భమునఁ దెలివి తేట లతోడనేగాని యోగ్యతతోఁ బని లేదు. కాని తెలివి తేటలు పయిం బ యిఁ గలవా?

౧౩ ‘‘క. నా కారణమునఁ గులమున
 కే కాని కళంకుగ్గలై నిహీహీ! యిటుపై
 నాకత విన్నను రోయక
 యే కాముకు లిచ్చగింతు రిల వెల చెలులౕ ’’

౪ ఆ ౨౨ పాణి.

ఇహీహీ యనునది నవ్వుటయం దగు ధ్వన్యనుకరము. కాని సంతా పార్థకముగాదు. రస భంగమని తలంపక పదార్థమును దెలియక వీ రీ శ బ్దము నిటఁ బ్రయోగించిరి. అన్నా! నవ్వెంత పని చేసినది!

౧౪ ‘‘ఉ. పువ్వుల విల్తు పోరఁగల పోడుము తెల్లను నొక్క రాత్రికే
 యవ్విటుఁ డవ్వెలందియును నాసి సుఖించి ర విట్టి వట్టి వం
౮౦ చెవ్వగఁ దెల్పనొప్పగు? న దేమిటి? కింత కెఱుంగ నట్టి వా

రివ్వరు? సఖులుర్ బళువు లీ సుఖమంద వె! యంత కెక్కుడే ''
ర ఆ ౨౭ పాణి.

ఆహిరా! వర్ణనా వైదగ్ధ్యము! నాయికా నాయకులను బశువుల కన్న నధములుగఁ జేసి వ్రైచిన సరస తిరుపతి వేంకట కవుల యఖండ వైదుషీ విలసనము సంస్తవనీయము. ఇది నీతిని గల్గించు విధము కాఁబోలు! నూత్నపుం గృతులలో నీతిని శోధించు పద్ధతి యిదియే కాఁబోలును! చదువరులకు విషయ సుఖములయందు వైముఖ్యము గలిగించుట కెంత పరవముగఁ బ్రయత్నించు చున్నారు!

౧౫. ''ఉ. వచ్చిన దూతి చేతికిదె వచ్చితినంచు లిఖించి యిచ్చి పో
నిచ్చి మనమ్మునన్ బెరుగునిచ్చలు మోమునఁ దోఁపనంతఁగా''
ర ఆ ౬౦ పాణి

''పోనిచ్చి'' యఁట! ఆహా! ఎంత మృదువు! ఈపదమిట నప్రయోజ్యము. ''వ్రాసి యిచ్చి'' యనినఁ జాలును. ఈ రసభంగమును వీరు గుఱుతెఱుఁగరు.

౧౬. ''శా.......ధనాశన్ గూఁతు వృద్ధాత్ముఁడో. వానిం జేర్చు నపాత్రుఁ గూడదనరు'' ర ఆ ౧౧ర పాణి.

''వానిని జేర్చు'' ''వీనికిఁగూర్చు'' ''వానికిఁదార్చు'' నను పదములు వారకాంతల విషయమునఁ బ్రయోగింపఁ దగినవి వీరు సంసారిణుల యెడఁ బ్రయోగించిరి. దీనికై మనము వింతపడ నక్కఱలేదు. లంజె పాత్రములో నెట్టి మాటలుండును? వీరే వ్రాయుచున్నారు.

''గీ. మాలపల్లె వర్ణించుచో మాహి సురులను
చెప్పఁగతి దుర్నీటులు వాడు తప్ప కూఁత
లెంత మృదువుగ మార్చినఁ గొంతయైనఁ
బచ్చి యుండక మాన దప్పట్ల నిజము ''

చెప్పినట్లు వర్ణించినారు. వీరి తప్పు లేదు!

౧౭ ॥చ. సరసతఁ గల్గువాఁడు గడు సంపద వొల్చెడివాఁడు నూతన
స్మరుఁడన నొప్పువాఁడు మదమత్తుఁడునౌ విటుఁ డబ్బియుండె"
౫ ఆ ౮౨ పాణి.

మదమత్తుఁ డనుటచే రసభంగ మైనది. ఈ పద ముపయోగించుటకుఁ దిరుపతి వేంకట కవులకుఁ గల భావ మసభ్యము.

౧౮ ॥గీ. తెలుఁగు తెలుఁగని యద్దాని దిగులె కాని
సంస్కృతమ్మునకన్నఁ గష్టమ్ము హెచ్చు
ఒక్కదానఁ బరిశ్రమమున్నఁ జాలు
దాని, కిద్దానికో! రెంటఁ దగులవలయు" ౫ ఆ ౫౩ పాణి.

దానికి (తెలుఁగునకు) రెంటను దగులవలయు నఁట! వీరి తగులు శబ్ద మింటఁ దగుల్చుటచే రసభంగ మైనది.

౧౯ ॥గీ. ఉత్తరమ్మును వినిచిన యువతి దానఁ
గొంత శాంతించి నట్టుల కుటిలుఁ డతఁడు
తలఁచె" ౬ ఆ ౩౧ పాణి.

ఉదారుఁడు కుటిలుఁ డగుట నుత్తరమును వినిపించుటచే జలజాక్షి శాంతించె నని తలఁచెనఁట! కుటిలుఁడా? మూర్ఖుఁడా? ఆహా! సరసత్వము!

౨౦ ॥ఉ. ఎంతటిభాగ్యమే! యనుచు నెంతయదృష్టమొ! యనుచు నెంతబల్
వింతలె! యంచు నెంత పొరలేని తలంపులె! యంచు ముక్కుపై
నింతులు కేలు పెట్టికొని" ౭ ఆ ౫౨ పాణి.

ముక్కు మీఁదఁ జేయి పెట్టుకొందురా? వ్రేలు పెట్టుకొందురా? ముక్కు మీఁదఁ జేయి పెట్టుకొనిన రస ముట్టిపడును గాఁబోలు!

౨౧ ॥సీ. వంట బ్రాహ్మణుతోఁ గాని చట్టలుపులు
వానితోఁ గాని చంద్రుతో వానితోడఁ

గాని లోకమ్ముతో పాటుగా నొకింత

కులికితినొ యెందు కింత మీ కులికిపాటు?" ౭-అ ఉత్త రా.చ.

ఈ పద్దె మంత్రయు నిట రసభంజకము! జలజాక్షి ప్రౌఢ. ప్రౌఢ యిట్లు తేలిపోవునా? జలజాక్షి కేవలము ప్రౌఢ మాత్రమే గాదు. వారకాంతయును. వీరీ సంగతినైన జ్ఞప్తి యం దుంచుకొనమి మా కాశ్చర్యమగుచున్నది.

---

## శ్రవణానందము.

౧. గీ. బాల్య వయసుననుండి యీ బాల చాలఁ
గవివరునితోడఁ గ్రీడింపఁగాఁ దలంచి
క్రమముగా సురతోపయోగమున కర్హు
దీరి పదునాలు గేండ్ల దొయ్యారి యయ్యె" ౧ ఆ. ౭౫ శ్రవ.

బాలామణి చిన్నతనమునుండియు మధుసూదనాచార్యునితోఁ గ్రీడింపఁ దలఁచి సురతోపయోగమున కర్హుదీరి పదునాలుగేండ్లదైనదఁట! "సురతోపయోగమున కర్హుదీరి" యనుటచే వీరేమో రసముట్టిపడుననుకొనిరి గాని యది విరసమై పయింబయి నసభ్యమైపోయినది. సూర్నిపుంగవులలోనుండు రసమిట్టిదేగాఁబోలు!

౨. సీ. పాడెనా! గంధర్వపాటలాధరల వీ
ణా వినాదంబు చిన్నతన మూను

* * * * * * * * * * * * *

వేడెనా? వేదాంత విద్యా విశేషజ్ఞుఁ
డైనను మాఱు మాటాడ లేఁడు" ౧ ఆ. ౧౦౦ పాం.

బాలామణి పాడిన యెడల గంధర్వ స్త్రీలచేఁ జేయఁబడు వీణా ధ్వని

చిన్నతన మొందునఁట! బాలామణి కంఠధ్వని వీణా ధ్వని కంటె శ్రావ్యమని గ్రంథకర్తల యభిప్రాయము. కాని యీ వీణాధ్వని గంధర్వ స్త్రీల చేఁ జేయఁబడిన దనుటలో నేమి విశేషమున్నది? వీణా నినాదమనినఁ జాలును. వాదక వివక్ష యనవసరము. ఈ వివక్షచే బాలామణి పాటకు లాఘవమే గలిగినది. ఏమన? గంధర్వులు సంగీతము పాడువాండ్రు. నోటిపాటలవలననే గంధర్వులు పేరుపడిరి గాని యంత్ర వాదనములచేఁగాదు. అగుటచే బాలామణి పాడిన గంధర్వాంగనలు చిన్నతనము నందుదురనిన చో వీరి యభిప్రాయ ప్రకారము రస ముట్టిపడును. ఇప్పుడో; “ అర్జునుఁడు ధనుస్సు పట్టిన యెడల దుర్యోధనుని బాణము లమ్ముల పొదిలో డాఁగు ” ననినట్లున్నది. అక్కఱతన రస భంగమైనదని వేఱుగఁ జెప్ప నక్కఱలేదు. మఱియు నిందు బాలామణి పేడినయెడల నెంత వేదాంత విద్యా విశేషజ్ఞుఁడైనను మాఱు మాటాడ ( అనఁగా నొత్తపడకుండ ) లేఁడఁట! “ వేదాంత విద్యా విశేషజ్ఞుఁడనుటలో నేమి యాధిక్యమున్నది? వేదాంత విద్యా విశేషజ్ఞుఁడు కేవల శాస్త్రి పదవాచ్యుఁడు గావచ్చును. అంతియేగాక వేదాంతము చదువుకొనిన వారెల్లఱు విరాగులే యయ్యెదరను నియమము లేదు. వేదాంత శాస్త్రములో నద్వితీయులని పేరుగాంచి సతత తాపత్రయ నిమగ్నులగు వారి నిప్పు డెందఱం జూడము! కావున నిచ్చట వేదాంత విద్యా విశేషజ్ఞుల నుదహరించిన లాభము లేదు. విషయసౌఖ్య విముఖు లనవలెను. వా రింద్రియ నిగ్రహ స్థిరవ్రతులు. అట్టి వారు గూడ బాలామణి యెడల ముగ్ధులు కాకుండ నుండఁ జాలరనిన బాలామణి కతిశయము గలదు. ఇప్పు డా యతిశయము లాఘవముగఁ బరిణమించినది.

తే. గీ. విత్త మార్జించు పనికై వేలకొలఁది
గా నుపాయమ్ము లున్నవి గాని కార

డా కుచమ్ములు గలవాఁడు నెక్కనితరుఁ
డింతికుచములు వట్టిన నేమి సుఖము? ”   ౧ ఆ ౯౧ శ్రవ.

శారదాకుచము లన సంగీతసాహిత్యములని వీరియభిప్రాయము. “సంగీతమపిసాహిత్యం సరస్వత్యాః కుచద్వయ ” మ్మని యొక సంస్కృత కవి చెప్పిన శ్లోకము ననుసరించి వీరిట్లు వ్రాయించినారు. ఆకవి యట్లుసూపించెనే గాని యది నిక్కవమా? వీ రందలి చమత్కారమును గనిపెట్టలేక యిట్లు వ్రాయించినారు. *

౮. సీసగీతము. కరుణ గల్గిన నిల్లు బంగారమౌను
గరుణ దప్పిన నడవియౌ గడియలోన
బ్రహ్మ కొడుకైనఁ గవులకు భయముఁ జెందు
మన మనఁగ నెంత? యమ్మక్క! మదినిజూడ ”
౧ ఆ ౧౦౩ శ్రవ.

ఇట “ బ్రహ్మ కొడుకైన ” ననుటకన్న “ దేవుఁడైన ” ననిన రస ముట్టిపడును. బ్రహ్మ కొడుకనుటలో నా రసము లేదు.

౯. సీసగీతము. వారితో మాటలాడ కీ వరుస నీవు
సిగ్గు గైకొని తలవంచు టొగ్గుగాదె?
వార లేమనుకొందు రీ వరుసఁ జూచి
యవ్వలా? వారు మనకుఁ బద్మాయతాక్షి ”
౨ ఆ ౧౪ శ్రవ.

---

* “ సంగీతమపి సాహిత్యం సరస్వత్యాః కుచద్వయ ” మ్మను శ్లోక పాదార్థము ననుసరించి యస్మద్విరచితమగు శారకాంత యనునాటకమున నొకపద్యము వ్రాయఁబడినది. అదియాఁ దశ్శైయని యిట వేఱుగ వ్రాయనక్కఱ లేదు. బాల్యమున రచింపఁబడుటచే నా గ్రంథమంతయు దోషభూయిష్టమై యున్నది. కొలఁది రోజులలో సవరించి ముద్రింపింపఁబడును.

« తల వంచుట » యనుటకు « దలవంచుకొనుట » యనవలెను. అట్లనకపోవుటచే బాలామణి మధుసూదనుని తల వంచెనని గూడ యపార్థము వచ్చుచున్నది.

ఉ. సీ. తిన్న నవ్వుకన్నఁ జక్కని తెల్పుగల చెల్వ
కందువా బుజము చక్కటి నటింపఁ
దన మేనికన్న మెత్తని క్రొత్త మల్లెపూ
వులు వేణినుండి జలజలని రాలఁ
దన కాంతికన్న హెచ్చైన నొప్పు బంగారు
మొలనూలుకటిమీఁద మెరసి మూడఁ
దన మోవికన్న నెఱ్ఱని రంగుగల గాగ
రా పదమ్ముల మీఁద రంగులీన» ౨ ఆ ౬౭ శ్రీవ.

బాలామణి యంతికోద్యానమున నొంటరిగనున్న మధుసూదనునిఁజూడఁ బోవుచున్నది. అప్పుడా పడఁతుకగొమ్మ తన నవ్వునకంటెఁ దెల్లని కందువా భుజముపై వలెవాటు వేసికొనినదఁట! హాసమునకు ధావళ్యము కవి సమయసిద్ధము. ఆ ధావళ్య మద్వితీయము. హాసమునకన్నఁ గందువా తెల్లని దనుటచే హాస ధావళ్యమునకుఁ గళంకము గలుగుచున్నది. ఇట్లు వర్ణించుట సరసమా? « తన లేనగవు తేటకును బాటియివి యన్నపోల్కి దేఱిచి హిమాంబువులు కొన్ని » ( ౨ ఆ ౧౩౩ విజయ విలాసము ) అని చేమకూర వెంకన్న. మఱియునిందే ( బాలామణి ) తన మేనికన్న మెత్తని మల్లెపూవులను వేణియం దలంకరించుకొనినదఁట! మల్లెపూవుల కన్న మేను మెత్తనిదా? మేనికన్న మల్లెపూవులు మెత్తనివా? కామిని కుసుమ కోమలియని ప్రసిద్ధి. మేనికన్న మెత్తని మల్లెపూవు లనుటచే శరీరమునకుఁ గాఠిన్యము గలుగుచున్నది. « మీనాంకుని చేతి బాణమన నందము చందము గల్గి » యొప్పు బాలామణి శరీరమున కట్టి కాఠిన్యమును

గలిగించుట న్యాయముగాదు. పూర్వవ్యాఖ్యాతృనికు లెవ్వరునిట్లు వర్ణించి యుండలేదు.

"శ్లో. మహార్హశయ్యా పరివర్తనచ్యుతై
స్స్వకేశపుష్పైరపి యాస్మదూయతే।
అశేతసా బాహులతోపధాయినీ
నిషేదుషీ స్థండిల ఏవ కేవలే"

౫వ సర్గ ౧౨ శ్లో. కుమారసంభవము.

ఇంక నిట్టి యుదాహరణము లనేకములున్నవి. కాని గ్రంథవిస్తర భీతిచే మానినారము. మఱియు, బాలామణి తనశరీర కాంతికన్న నెక్కుడు కాంతిగల యొడ్డాణమును దాల్చినదట! శరీర కాంతికన్న స్వర్ణకాంతిహెచ్చనుటచే శారీర శోభకుఁ గళంకమొదవుచున్నది. "అంగముజాళువా పసిడి యంగము" (౧ ఆ ౧౦౫ విజ) మఱియు "ఈ వెలంది యొడల్ పైడిలో వెలంది" (౧ ఆ ౧౯౫ విజయ) అని చేమకూర వెంకన్న. "బొమ్మగాదిది బంగారు బొమ్మగాని" (౩ ఆ ౨౮ తారాశశాంక విజయము) అని శేషము వేంకటపతి. "కలికి రాయంచ కీపోయగంబు గలదె? యెమ్మెకలదిది జాళువా బొమ్మగానేమొ" (౪ ఆ ౧౪౯ ఉత్తరరామాయణము) "తన కుందనపు మేనితళుకులు తటధరారుహాఘనావళిఁ గ్రొమ్మెఱుంగు నింప" (౫ ఆ ౧౫౭ ఉత్తర.) అని కంకంటి పాపరాజు. "మున్ను బంగారు పెంపు హసించు దేహమే నైఖరినుండు మేల్వాయసునందు" (౨ ఆ ౧౦ నిరంకుశోపాఖ్యానము) అని కందుకూరి లింగయ్య. ఇట్టి యుదాహరణములు వందలకొలఁదిగ నీయవచ్చును. కాని వీరి వ్రాతకాధారము గాన్పింపదు. మఱియు బాలామణి తన యుదరముకన్న నెఱ్ఱ నగు గాగరాఁ గట్టుకొన్నదట! ఇట్లు చెప్పుటచే గథానాయిక మోహావిరక్తిమకుఁ గళంక మేర్పడినది. చేమకూర వెంకన్న యు

ట్లు వ్రాసినాఁడు. "తన యరుణాధరంబునకు నీడివి యన్న రమణి నేరిచి పల్లవములు కొన్ని" (౨ ఆ ౧౮౩ విజయవిలాసము) సుభద్ర ప్రవాళ ము తన యరుణాధరమును బోలునేమో యని తెచ్చినదఁట! ఎంత సర సముగ నున్నదో చూడుఁడు. విశ్వాత్కవుల వర్ణనా వైదగ్ధ్యమిట్లుండును.

౭ "వ. ఇట్లు గాంచి తదాగమనమ్ము నకచ్చెలు వడి యచ్చెలి కిట్లని యె" ౨ ఆ ౨౦ శ్రవ.

"గీ. ప్రొద్దు గ్రుంకెను జీకటుల్ పొసఁగ నాయెఁ
బొలుపు మీఱఁగ భూమణి భూషితాంగి
వగుచుఁ గోడింత లేక యుద్యానమునకు
నేల వచ్చితి? పనిఁ బూని బాలసాని!" ౨ ఆ ౨౧ శ్రవ.

మెలమెల్లనఁ గిన చెంత కరుదెంచిన బాలామణిం గాంచి మధుసూద నుఁ డిట్లని నాఁడు. బాలామణి వేశ్య. గౌరవనీయులకు మ్రొక్కుట వే శ్యల యాచారము. అయినను గ్రంథకర్తలు బాలామణిచే మధుసూద నునకు మ్రొక్కించినారు గారు. మధుసూదనుఁడు సామాన్యుఁడా? "విత త యశుండు, ధార్మికుఁడు, వేలకు వేలు గణించు వాఁడు, పండితుఁడు, స మస్తరాజ మకుటీ మణి రంజిత పాదుఁ, డార్య సన్నుతుఁడు" పయింబయి ధనామరుఁడు. అప్పై ననురాగమును దిరస్కరించు చున్న బాలామణి మ నోహరుఁడు. అతఁ డొక బాలామణీ నమస్కృతికి నోఁచుకొనలేఁడా? బా లామణిచే నమస్కరింపఁ బడక మధుసూదనుఁ డిట్లడుగుట ప్రకృతి విరుద్ధ ము. రస విధ్వంసకము. ఔచిత్య భంజకమును.

౮ "సీ. కోకీ మనోనంత శోకాబ్ధి కెవ్వాని
యుదయంబు పర్వ చంద్రోదయంబు" ౩ ఆ ౨౨ శ్రవ.

ఎవని యుదయము కోకీ మనోనంత శోకాబ్ధికిఁ జంద్రోదయమో య ట్టి చంద్రుఁ డుదయించె నఁట! అహా! వర్ణనా చమత్కారము! దిద్దు

కొందురు గాత.

౯ ॥క. ఆఁడుది గోరిన గాడిద
వాఁడే కోరినను మొగలి వంటిది యనుచుం
జేడెలు సెప్పెడి సామెత
నేఁడే మీ వలన నాకు నిక్కం బాయెం. ౩ ఆ ౩౨ శ్రవ.

వాఁడే యన మగవాఁడని కర్త్రభిప్రాయము. కాని తొలుత నాఁడు
ది యని ప్రయోగించి యిట మగవాఁడనక వాఁడే యనుటచేఁ బ్రక్రమ
భంగము గలిగినది. విశేష్యమును మాటిమాటికిఁ జెప్పవలసి వచ్చి నప్పు
డద్దానికి మారుగా సర్వ నామమును బ్రయోగించుట సర్వ క
వి సమ్మతము. వీరు సర్వనామమునే విశేష్యముగఁ బ్రయోగించిరి. ఇది
నూత్నపుం గృతి నిర్మించు ఫక్కి!

౧౦ ॥చ. సుకవి యితండు నియ్యదియు సుందరి వీరల కెంతమాత్రమునుం
రకముగనున్న" దంచు "ఘటనానిపుణత్వము చూరె" యంచుఁ బెం
డ్లికిఁ జనుదెంచినట్టి ఘనులే సచియింపఁగ వింటె" ౩ ౫౪ శ్ర.

వీరల కెంతమాత్రము రకముగ లేదను సందర్భమున నెంతమాత్రము
ననవలెను గాని యున్నదని చెప్పు నప్పు డట్లు ప్రయోగింపరాదు. "వీరల
కెంత యేనియుం" అని యుండిన రస ముట్టి పడును. ఈ విషయమును
వీరు గమనింప లేరైరి. మఱియు నిందు "సుకవి యితండు నియ్యదియు
సుందరి" యనుచో సముచ్చయ నుకార మున్నది. అది యనగత్యము.
"సుకవి వరుం డితం డిదియు సుందరి" యనినఁ బ్రౌఢముగ నుండదా?
ఇప్పుడో; చప్పగ నున్నది.

౧౧ ॥ఉ. చందురుఁ జూచి యుల్కి పడఁ బిల్లని గాలికి వెట్టఁ జెందునే
చందము నందముం గనఁగ సైపఁడు" ౩ ఆ ౯౭ శ్రవ.

అందము చందము నని లోకోక్తి. అర్థానిని వీరు తల క్రిందుగఁ బ్ర

యోగించిరి. అగుటచే రసమును దలక్రిందైనది.

౧౨. ఉ. మందులు వేతెయున్నవియె మాయలమాటలుఁ దక్కు చూపులుఁ
మంద తరస్మితమ్ములును మక్కువ చెక్కిలి నొక్కులుఁ వినా॥
౩ ఆ ౭౭ శ్రవ.

మందస్మితములు గావఁట! మంద తరస్మిత మనుటలో నేమి విశేష మున్నది? ఈ "తర" యను నది కేవలము పాద పూరణార్థము వచ్చిన దే. వీరు తమ లక్షణా పరిణయమును సందోకచో "మలయ మంద సమీర కుమారుఁ గేరుమఁ" (౨ ఆ ౧౮) అని ప్రయోగించినారు. మలయ మారుత మనినఁ జాలును. దానికి మందత్వమును గలిగించినారు. కాని దోసము గాదు. "మలయ మరు దంకురమా" యని చేమకూర వెంకన్న. వీరంతతో నూరకుండ లేదు. మలయ మంద సమీర కుమారుఁ డనినారు. అహా! ఎంత సరసముగ నున్నది!

౧౩. సీ. ఏ చర ణాయుధం బింపు మీఱఁగఁ బాణి
ని యతికి బ్రాప్తాని ని యతిఁ దెల్పె
నే చర ణాయుధం బాచారి విప్ర ని
త్య స్నాన దైవజ్ఞతను నహించె
నే చర ణాయుధ ప్రాచుర్య రూపుఁడై
హరి నిశితము వేఁకు వసఁగఁ జేసె
నే చర ణాయుధ శ్రీ చేత శూలి పి
తాపురమ్మున నుండెఁ గాపురమ్ము
గీ. అట్టి చరణాయుధ సమాజ మఖిల జార
చోరులకు గుండెలో దిగుల్ బోరు కొనఁగ
కొఁకొ ఉ ఊ ఊ తె యటంచు సత్యోచ్చ శిక్షఁ
సాయి సాగెను దమ తమ గూళ్లనుండి॥ ౩ ఆ ౭౮ శ్రవ.

ఈ పద్యమును గుఱించి తిరుపతి వేంకట కవుల తవిటిగొట్టె* కుఁ బ్రత్యుత్తర మొసంగుచు (౧౨-౩-౧౯౧౩) నాంధ్ర పత్రికలోఁ గవిత యన నేమి? యను వ్యాసమున బ్ర. కుమారస్వామి శాస్త్రి గారిట్లు వ్రాయుచున్నారు. "దీనిలో నే మున్నది? ఉ, ఊ, ఊ౩ ల కాలము వంటి కాలము గల యచ్చు క్రమముగా హ్రస్వ దీర్ఘ ప్లుత సంజ్ఞ కలది యగునని యర్థము గల పాణిని సూత్రమును, కుక్కుట రుతము నందలి ఉకారములో నేక ద్వి త్రి మాత్రత్వ మున్నది కావున ఆ కాలాదులు చెప్పఁబడ లేదను నర్థము గల శేఖర వాక్యములును, మొదటి పాదములో నున్నవి. తరువాత రెండు పంక్తులలో రెండు పురాణ కథ లున్నవి. నాల్గవ పాదములోఁ బిఠాపురమునఁ గుక్కుటేశ్వరుఁ డున్నాఁడనుటయున్నది. గీతములోఁ జీఁకటి విరియు నప్పుడు జార చోరులు భయపడుదు రని అల్లసాని పెద్దనాదులు పాడి పాడి విసివిన రోఁకటి పాటయున్నది. మఱియు కోడి "ఉ, ఊ, ఊ౩" యని కూయు ననుట ప్రత్యక్ష విరుద్ధాంశ మున్నది. కోడి "కుక్కొక్కోకో" యని కూయు నట్లు వినుదుము. ఒక వ్యాకరణ సూత్రము, రెండు కతలు, పిఠాపురములోఁ గుక్కుటేశ్వరుఁ డున్నాఁ డను నొక మాట ఒక రోఁకటి పాట, ఒక ప్రత్యక్ష విరుద్ధాంశము కలిసి కవిత్వ మగునా?"

౧౪ "క. ఏదియుఁ దోఁచక కడుఁ బెం

---

* ౨౫-౨-౧౯౧౩వ తేదీని వెలువడిన ప్రకాశమానమగు సువర్ణలేఖలోఁ దిరుపతి వేంకట కవులు తవిటిగొట్టె యనునొక వ్యాసమును బ్రకటించినారు. తవిటిగొట్టె యను శబ్దము దుష్టమని గాఁబోలు వీరు తమ ప్రకటనమునఁ దవిటిగొట్టె యని దిద్దుకొనిరి. కాని యదియు దుష్టమే. తవుడు శబ్దముగాని తవిడు అను శబ్దము లేదు. తవుడుశబ్ద మాంధ్రపత్రికము. అగుటచేఁ దవుటిగొట్టెయని సాధురూపము.

పేది ముదముఁ గక్కు «యెట్టులీ మోహ జలం
బీదుడు» ౪ ఆ ౪ శ్రవ.

మోహ జలము నీదుదు నని ప్రయోగించుటచే రస భంగమయినది. మోహ వారిధి యనిన బాగుండును. అట్లయిన మధుసూదనుని మోహ మపార మని స్ఫురించును. ఇప్పు డీ సారస్యము లేదు.

౧౫. చ. దొరకిన పెన్నిధానమును దొంగల కిచ్చిన రీతి నాతఁ డీ
వసనఁ బరుండి యుండ» ౪ ఆ ౪౪ శ్రవ.

«పెన్నిధిఁ గోల్పోయిన పేద చందమున» నని లోకోక్తి. కాని «దొరకిన పెన్నిధానమును దొంగల కిచ్చిన రీతి» నని యెందును లేదు. బుద్ధి పూర్వకముగ నేసును దొంగల కీరు. వీ రీ సామెత నెంత పాడు సేయవలయునో యంత పాడు సేసినారు.

౧౬. ఉ. ఇప్పటికైనఁ గాని మన కెంతయు సందియ ముండు చుండె నీ
తప్పుల నెప్డు నేసెఱుఁగఁ దన్వి! కొ? సిదు కలమ్మునం గదా!
యిప్పటి కిట్టి రీతి ఘటియించె మఱొక్కటి విన్మ నీ యెడం
దప్పెపు డబ్బెనో యపుడ తప్పఁజుమీ! మనస్నేహభావముల్»
౪ ఆ ౧౦౦ శ్రవ.

బాలామణి కోర లేదు. పైఁబడఁ బ్రయత్నింప లేదు. ఇంతవఱకును వైముఖ్యము గలిగియున్న యీ మహాకవి యగు మధుసూదనుఁ డిట్లు కక్కుఱితిగా మాట్లాడుటచే రసభంగమై పోయినది. మఱియు నిందు «ఘటియించె» నని ప్రయోగించుటచే నన్వయా భాసమైనది. «ఘటిల్లె» ననిన బాగుండును. వెనుక పద్యమున---

౧. అనిన నతఁ డిట్టులను నింద్య మనియుఁ బాప
మనియు నే మానితిని గాని యన్య మెఱుఁగఁ
జేతునని చెప్పియును జెడ్డ సేయరాదు

చేయనని చెప్పియును మంచి చేయవచ్చు ,,

౪ ఆ ౯౯ శ్రవ.

అని వ్రాయించిరి. ఇంతవఱకు నింగ్యమునియుఁ గాం మునియు మాని నాఁడఁట! ఇప్పుడు కాముకాండ్రోలు! చేయనని చెప్పి మంచి చేయవచ్చునఁట! వారి కొంతెనుంచికొనుట మంచిదే గా? ఇంతకన్న దుర్నీతి యుండునా?

## అపార్థములు.

### పాణిగృహీతి

౧ ఉ. నాఁటినగస్యపుల్ దినమునన్ వెలహాన్నగు సేలు హోమలున్
నూట పదానులున్ మఱియు నూతన వస్త్రములున్ వరాలు నే
పాటి కలార్థ్యుఁ డేనియును బంచె నుదారనితంబ్రిణీ, ద్రవ్యముల్
గోటులు చేర్చఁగాక బుధకోటికి సీగతి నీయవచ్చునే? ,,

౧ ఆ ౯౭ పాణి.

ఈయవచ్చునే? యన నీయఁగూడదని యర్థము! ఎన్ని కోటులు సంపాదించినను నిట్లెవరైన నీయఁగలరా! యను నాశ్చర్యార్థము కర్త్ర వాంఛితము. అది నెఱవేఱినదిగాదు. మఱియునిందే "నూతన వస్త్రములున్" అనియున్నది వస్త్రములకు నూతనత్వమును వేఱుగఁ జెప్పనక్కఱలేదు. ఈ నూతన శబ్దము కేవలము వస్త్ర శబ్దమున కను ప్రయుక్తము సేయుటచే నాలువలు మున్నగునవి వ్రాఁతవను నపార్థము వచ్చుచున్నది.

౨ క. ఆ వ్రాఁటు డేగు డెంచి యటకే
గుట లేని చెప్పుటయు రగులొక్కను కోర్కెన్ ,,

౨ ఆ ౧౩౦ పాణి.

"రగులొ్కను" అనఁగా సంటుకొను, కామించునని రెండర్థములు గలవు గాని యతిశయించునని యర్థము లేదు.

౩. ఉ. మా లెతకన్న హీనులగు మానవతుల్ వ్యభిచార వృత్తికిన్
జాలక కట్టుకొంటునకు జంకుచు నొక్కనిని వరించుచున్
గాలము పుచ్చుచుండ" ౩ ఆ ౩౮ పాణి.

"వరించుచున్" అని శత్రర్థక చువర్ణమును బ్రయోగించుటచే గాక తే నొకని పిమ్మట నొకనినిగా ననేకులను వరించుచునని యపార్థము వచ్చుచున్నది. వరించియు యనిన నీ యవస్థ తటస్థింపకపోవును.

౪. చ. అయినను నా లతాంగి హృదయంబున కొంత భవత్సమాగము
ప్రియమని కొన్ని చేష్టల నెఱింగితి నంతెఁడనంత నిమ్మెఁద
గ్గయిఁ గతినాగ్ని యయ్యెడల తల్లియు నయ్యెడ కేఁగుదెంచె"
౩ ఆ ౮౯ పాణి.

తల్లియు ననుచో "యు" అను సముచ్చయ మనవసరము. అదియుండుటచే జలజాక్షి తల్లిగాక మఱియొక వ్యక్తికూడ వచ్చెనను నపార్థము వచ్చుచున్నది.

౫. ఉ. వేడుక కాఁడటంచు మది వెక్కసమించుక లేక "యొంపొరుం
గూషఁగఁ దెచ్చె" టంచు ననఁ గూడునె?" ౪ ఆ ౨౧ పాణి.

వెక్కసమున దుస్సహత్వము, దుస్సహ వచనములు, దుస్సహము, దుర్లభము, అధికము, అను నర్థములున్నవి. సందియమింత లేక యని కర్త్రభిప్రాయము. అది వెక్కసమైపోయినది.

౬. ఉ. హెచ్చెడి యౌత్సుక్యమున కెద్దిగఁ బారము గాక"
౪ ఆ ౬౦ పాణి.

హెచ్చెడిది యౌత్సుక్యమా? ఉత్సుకమా?

౭. ఉ. కావున నన్ను జాగతిగాఁ గయికొందువ యేనినొల్ల "భా

ర్యా విధిఁ జూచికొ" మ్మనుచు నప్పుడ చెప్పె మహాంబ"

౪ ఆ ౯౫ పాణి.

"నన్ను" అనుటచే జలజాక్షి తల్లి తనసే భార్యా విధిఁ జూచికొమ్మనె నని యపార్థము వచ్చుచున్నది. నన్ను అన జలజాక్షి నని కర్త్రభిప్రాయము.

---

## శ్రవణానందము.

౧ "ఉ. అంచితతుల్యలైన వారల విడి యారసి యీ రసముక్ గ్రహించి లా
లించినఁ జాలు" ౧ ఆ ౧౫ శ్రవ.

ఈ రస మనఁ బూర్వోక్త మని యర్థము. కాని యిందలి రస మను నర్థము రాదు.

౨ "క. ఆకాలము సౌశీల్యం
బే కాన్పతిఁ జెందె నట్టి లేనక మోనఁగ సు
శ్లోకుఁడు నతి లోకుఁడు నగు
నా కృష్ణయ భార్య పాప మాంబిక సతియై." ౧ ఆ ౨౪ శ్రవ.

పాప మాంబిక "సతియై" యెనక మోనఁగె ననుటలో నపార్థ మున్నది. సతియై యనుటలో నేమియు విశేషము లేనిదే వీనికి యపార్థమును గ్రహింప కుండఁ బ్రయోగించినారు.

౩ "చ. కోర్కెలొసఁగు రామచంద్రసగునీ నరసాధిపుఁ గూర్మిమంత్రియై"
౧ ఆ ౩౮ శ్రవ.

చెలమయ మంత్రి నరసాధిపుని కూర్మి మంత్రి యని గ్రంథకర్తల యభిప్రాయము. నరసాధిపుఁ గూర్మిమంత్రి యనుచో నరసున్న వేసి కకారమునకు గకారాదేశము చేసినారు. అగుటచే నర్థము చెడిపోయినది.

౪. చ. చెలమయమంత్రి కచ్చపుకు......గలిగిరి పుత్రులై సమాధికం బగు బుద్ధి బలంబు దంబునన్ " ౧ ఆ ౩౯ ప్ర. ఇందలి " బుద్ధి బలం బుదంబునన్ " అనునది ౬౧వ పద్యము నందలి " ఆయురారోగ్య భోగ భాగ్యములచే " నను పదముచే వలెఁ జెలమయ మంత్రి యెడల ననిర్వాచ్యమగు నపార్థమును గలిగించినది.

౫. గీ. భర్త కనుకూల యతిథులపాలి యన్న
పూర్ణ సకల సుగుణముల పుట్టినిల్లు
నన్నుహాలక్ష్మి సాటి కామమ్మ తనకు
ధర్మపతిగాఁగ నచ్చమా తనయుఁ డలరె? " ౧ ఆ ౪౩ ప్ర.

తనకు (వేంకటరాయ మంత్రికి) ధర్మ పతియైన కామమ్మ భర్త కనుకూల యఁట! కట్టా! ఎంతటి యపార్థము! సత్యాగ్రాహుల కింత కన్న విచారకరమగు వ్రాఁత యుండఁ జాలదు. కృతిపతి వంశవర్ణనమున లజ్జాకరమును విచారకరము నగు నింతటి యపార్థమును గలిగించుట శోచనీయము! మన సరస తిరుపతి వేంకట కవు లిందలి యపార్థమును గ్రహింప లేక పోయిరి. పాపము శాంతించును గాక. కామమాంబకు వీరి వ్రాఁత వలన నే దోషము నంట కుండును గాక.

౬. సీసగీతము. ఒక్కొకరి కొక్కొక విశేష మున్న దంతె
కాని యన్ని విశేషముల్ గలుగ లేవు
కలిగెఁ బో యివి యన్ని యఖండుఁ డైన
మహిత వ్రాదేవు చెలమ యామాత్య మణికి " ౧ ఆ ౫౯ ప్ర.

చెలమయ మంత్రి యఖండుఁ డఁట! అనఁగా ముక్కలు గాని వాఁడని యర్థము. విద్యాఖండుఁ డని గాని, సంపదఖండుఁ డని గాని ప్రయోగింపక కేవల మఖండుఁ డనుటచే నీ యపార్థము వచ్చినది.

౭ ఉ. వేసవి మల్లె మొగ్గలకు విచ్చ్యాపు రాలు రదాళి నానలో

వీసము గాదు గంధఫలి" ౩ ఆ ౫౭ శ్రవ.

బాలామణి నాస సొబగులో సంపంగి పూవు సొబగు వీసమును గాద
ని కర్త్రభిప్రాయము. కాని సంపంగి బాలామణి నాసలో వీసమును గా
ననులచే బాలామణి ముక్కు డొల్ల ముక్కను నపార్థము వచ్చుచున్నది.

౮ ॥సీ. చెలియరో! నీదు కౌఁగిలి యొక్క తృటినైనఁ
బడసిన రస ముట్టి పడక యున్నె?" ౩ ఆ ౬౧ శ్రవ.

శృంగార రస ముట్టి పడునని కర్త్రపేక్షితము గావలయును.
అది యట్లు గాక యపార్థమును గలిగించినది.

౯ ॥ఉ. కానయి కోరుటన్నఁ గదుఁ గప్పితమౌఁ గద? వారకాంత కెం
దేనియు నద్దియుం గలిగె నేని సెబా! సనిపించు కొన్న మే
లా నది యట్లు గాక యిటులైనను వేటికిఁ జెప్ప నున్నదే!" ౩ ఆ ౮౫ శ్రవ.

అయినను నన నైనప్పటికి నని యపార్థము వచ్చుచున్నది. కాని
యేనాడ నని చేసర్థకము కర్త్రపేక్షితము. దిద్దుకొందురు గాక.

౧౦ ॥సీ. సూనబాణుని కేళిఁ జొక్కి యుక్కన వ్రాలు
ప్రియురాండ్రఁ బైటచే విసరు వారు" ౪ ఆ ౮౨ శ్రవ.

మన్మథ కేళిలోఁ జొక్కి యుక్కన వ్రాలుచున్న ప్రియురాండ్రను వి
టులు పైటలచే విసరుచున్నారఁట! విటులకుఁ బైట లున్నవి కాఁబో
లు! అదిరా! వర్ణనా వైదగ్ధ్యము!

౧౧ ॥మ. చనవొప్పన్ జనపాల సేవక నమస్కారమ్ములం గొంచుఁ ద
ఘ్నస సౌధమ్ముల ద్వార సీమలను నిత్యమ్ముంగ బ్రవర్తించు న
న్నును" ౫ ఆ ౨౧ శ్రవ.

జనపాల సేవక నమస్కారము లన జనపాలురయు సేవకులయు నమ
స్కారము లని కర్త్రభిప్రాయము. కాని జనపాలుర యొక్క సేవకుల న

మస్కారము లను నర్థము వచ్చుచున్నది. మఱియుఁ దగ్ఘన సౌధమ్ముల ద్వార సీమలను నన సౌధమ్ముల యందును ద్వారసీమలయందు నని కర్త్రభిప్రాయము. కాని సౌధమ్ముల యొక్క ద్వారసీమ లను నర్థము వచ్చుచున్నది. అనఁగా మధుసూదనుఁడు జనపాలుర నౌకరులచే మాత్రము నమస్కరింపఁ బడుచు రాజుల మేడల ద్వారముల యందు మాత్రమే సంచరించు నను యర్థము గలుగుచున్నది. మధుసూదనున కెప్పుడును రాజ దర్శనము కాలేదని యభిప్రాయము తేలుచున్నది. ద్వారసీమలను నను వాక్య మీ యర్థమును స్థిరీకరించుచున్నది. రాజులచే నమస్కరింపఁ బడుచు రాజసభలలోఁ జరియించుచున్న నన్న అను నభిప్రాయమును వీరింత చక్కఁగా విశదీకరించినారు.

౧౩. సీ. సురతమ్మునం దనాదరము గల్గియు నాద
రమ్ము లేదని చెప్పరాని దాని" ౫ ఆ ౩౮ శ్రవ.

చెప్పరాని దన చండాల స్త్రీ యను నర్థము వచ్చుచున్నది. ఆంధ్ర దేశమున మాల మాదిగలకుఁ జెప్పరాని వాండ్రను నభిధ గలదు.

## పు న రు క్తు లు.

## పా ణి గృ హీ త.

౧ ఉ. ఎలనీటిం బుణించు నీ ర్గలిగి తా మే కాల మం దింక క
ప్పులతో నిండియు" ౧ ఆ ౫౯ పాణి.

అరవింద నగరము నందలి బావులు లేఁత టెంకాయ లోని తియ్యని నీళ్లవంటి నీరు గలిగి యప్పులతో నిండి యున్నవఁట! అప్పు లన నీళ్లని యర్థము. ఋణము లని శ్లేష. ఈ శ్లేష వచ్చుటకు నీ రప్పులతో నిండి

యు నని ప్రయోగించినారు. కాని యిటుఁ బునరుక్తి దోషము గలిగినది. "ఎలనీటికై" అను పదమును బ్రయోగింపక కేవల మప్పులతో" నని ప్రయోగించినచో నీ పునరుక్తి కవకాశ ముండదు. రచనయుఁ బ్రౌఢముగ నుండి యుండును. శ్లేషయుఁ జక్కఁగ నుండి యుండును.

౨ "ఉ. చామన చాయయుం మిగులఁ జక్కని చన్గవ" ౨ఆ౨౩ పాణి.

౨౦ వ పద్యమునఁ జనులు చంకల దూరె నని చెప్పుటచే మఱల ౨౨ వ పద్యమున గబ్బి గుబ్బ దోయిని వర్ణించుటచేఁ బునరుక్తము. అంతటితో నూరకుండక మఱల నీ ౨౩ వ పద్దెములోఁ జెప్పుట పునరుక్తమునకుఁ బునరుక్తము.

౩ "మ. ...తనకై తా నట కేగ నూహ గొనుచుం దర్కించుచుం"

౩ ఆ ౧౫ పాణి.

ఊహ, తర్కము సమానార్థకములు. "అధ్యాహార స్తర్క ఊహః" యని యమరకోశము.

౪ "శా. సంసార స్థితిఁ జక్కఁబెట్టుకొనుచుం జాయం దగంజూచు దా
శంసాపాత్రముగాఁ బ్రవర్తనము మెచ్చం జేయుచున్నంత"

౪ ఆ ౫౦ పాణి.

ఆశంసాపాత్రముగా, మెచ్చం, అనునవి సమానార్థకములు! ఒకటే చాలును!

---

## శ్రవణానందము.

౧ "ఉ. చిన్నతనమ్మునందు సమశీల వయస్కులఁ బిన్నవారలం"

౧ ఆ నా శ్రవ.

చిన్నవారికి సమశీల వయస్కులు చిన్నవారే యగుదురు. మఱలఁ బి

స్నవా రనవక్కఱలేదు. అట్లనుటచేఁ బునరుక్తి యైనది.

౨ "సీసగీతము. లీలఁ గీల్జెడఁ జుట్టి చొల్లెమ్ము వెట్టి "

౨ ఆ ౧౦ శ్రవ.

చొల్లెమన జడలోఁ జుట్టిన చుట్ట. కబరీబంధ విశేషము. కీల్జడ యని నను నదియే యర్థము. అగుటచేఁ బునరుక్తి దోషము. మఱియు నిందలి "కీల్జెడ" యనునది యపరూపము. "కీల్జడ" సాధురూపము.

౩ "పీఠికానగర కీర్తి మందిర,.....సుకవి బాంధవ సంయుత సౌధభూమికా!" ౨ ఆ ౧౧౬ శ్రవ. గృహమును రెండుమాఱులు చెప్పినారు.

౪ "ఉ. ముక్కర ముక్కునం గదిసి ముద్దులు గుల్క బులాకి మోవిపై
చక్కనటింప" ౫ ఆ ౩౪ శ్రవ.

ముక్కర, బులాకి రెండును బర్యాయపదములు.

## ప డి క ట్టు రా ళ్లు.

## పా ణి గృ హీ త.

౧ "గీ. అవధరింపు మనంతరం బంత సకల" ౨ ఆ ౨ పాణి. అనంతరంబు అంత. అని యేకార్థమున రెండు శబ్దముల నుపయోగించినారు. అందొకటి పడికట్టు రాళ్లలోఁ జేరినది.

౨ "క. ఆ యానీచులతో వేశ్యల
వైన గృహమ్ములకు నేగు" ౨ ఆ ౬ పాణి.

ఇందలి ఐన శబ్దము పట్టెడ.

౩ "చ. ధానినడలత చందమున వినుతునిక్కము మీమనమక్కఱంపడన్"

౨ ఆ ౭౬ పాణి.

ఇందలి ‹‹ నిక్కము ›› నిక్కముగ యతి పూరణమునకు వచ్చినదే.

౪‹‹గీ. ఈ ప్రబుద్ధుఁ డెలమి ని వ్వాన్నెలాఁడికి వలపు మగఁడు ››
౨ ఆ ౧౦౫ పాణి.

ఇది యెందుకువచ్చిన యెలమి? ( సంతసము? )

౫‹‹గీ. ఏటి కిద్దాని నీవలయించె దింక
నీవు చెప్పిన దంతయు నిక్కమయ్యె ›› ౩ ఆ ౨౫ పాణి.

ఇందలి యొక నీవు పడికట్టురాయి.

౬‹‹ఉ. ......ఇది త్రిశుద్ధిగ ని మరణంపు వేళ నీ
వీ పసివానికి న్నిచట నించుక యేని వ్యయింపక ››
౪ ఆ ౧౦౨ పాణి.

‹‹ ఇచట ›› యనునది యిట నిరర్థకము. ‹‹ పాదపూరణార్థ మయం పటాటోపః››

౭‹‹క. సరసాంతఃకరణా! సు
స్థిర గానాభరణ ›› ౫ ఆ ౧ పాణి.

గానము సుస్థిరమా? అదిరా! వింత!

౮‹‹చ. కళవళ మందుచుఁ వెతలఁ గందుచుఁ గుందుచునున్న బోటి య
వ్వాల వలపుఁ మగండటకు వచ్చినయంతన ›› ౬ ఆ ౮౩ పాణి.

ఇందలి ‹‹ అవ్వాల ›› అనునది నిరర్థకము.

---

## శ్ర వ ణా నం ద ము.

౧‹‹క. కారుపులిఁజూచి సక్కయు
నారూఢిగ వాతె లిడిన వల్లగుసేమో ›› ౧ ఆ ౨౦ శ్రవ.

ఇందలి ‹‹ కారు ›› ‹‹ ఆరూఢిగ ›› అను పదములు నిరర్థకములు.

౨॥చ. చెలఁగెడి శిష్టకోటికిఁ బ్రసిద్ధ మనంత పురాభిధానముఁ ”

౧ ఆ ౬౪ శ్రవ.

“పురాభిధానముఁ ” అనుచో సముచ్చయ మెందులకు?

౩॥గీ. ఇట్లు బాలామణియును గామేచ్ఛపట్టఁ జాలక” ౧ఆ ౯౪ శ్రవ.

బాలామణియును అను దాని యందు సముచ్చయ మెందులకు? బాలామణి తల్లి గూడఁ గామేచ్ఛఁ బట్టఁ జాలక యను నపార్థము గూడ వచ్చుటకా?

౪॥ఉ. చిన్నతనమ్మునందు సమశీల వయస్కులఁ బిన్నవారలఁ

గ్రన్ననఁ గూడి ” ౧ ఆ ౯౯ శ్రవ.

ఈ క్రన్నన శబ్ద ప్రయోగము వలనఁ గలిగిన విశేషమేమి?

౫॥గీ. తప్పఁగాఁ జూడరేని నే నిప్పు డొక్క

మనవిఁ జేసెద దేవర మనవి చిత్తగింపవలె ” ౨ ఆ ౨౦ శ్రవ.

ఇందొక మనవి వ్యర్థము. దేవరమనవి యన దేవర వారియొక్క మనవి యను నపార్థముగూడ వచ్చుచున్నది.

౬॥గీ. తగిన యన్నంబు లోనికిఁ దగిన కూర। దొరకదు ”

౨ ఆ ౨౧ శ్రవ.

అన్నమునకుఁ దగినకూర, యనినఁజాలును. తగిన యన్న మనన క్కఱ లేదు. దీని కుదాహరణము “ గంతకుఁ దగిన బొంత ” తగిన గంతకుఁ దగిన బొంత యని యేరైన నందురా?

౭॥శా. గా। నీ నీచుఁ వినఁబోరు చూడరు ధనంబీసీ ధనంబీయ కే పోసీ ”

౨ ఆ ౨౫ శ్రవ.

ఇందొక ధనము పాదమును బూరించినది.

౮॥క. పిల్లి చయ్యనఁ దన క। న్గవమూసి పాలు ద్రావిన ”

౨ ఆ ౬౩ శ్రవ.

ఇందలి చయ్యన, యనునది నిరర్థకము.

౯॥ఉ. జాలము చేసి రిచ్చట వెసంజనుదెంచు నఁటయ్య వారునన్ ”

౨ ఆ ౧౦౦ శ్రవ.

మధుసూదనుఁడు పెండ్లికి వచ్చునఁట, అనినఁ జాలును. త్వరగా నను టెందులకు?

౧౦॥సీ. ఒకచోట సకల వైదిక సంతతుల గోష్ఠి ”    ౩ ఆ ౪ శ్రవ.

సకల యను పద మిందు వ్యర్థము.

౧౧॥సీసగీతము. అ న్నదీతీర సౌభాగ్య మరసికొనుచు

మోదమందుచు న మ్మధుసూదనుండు ”

౩ ఆ ౨౪ శ్రవ.

“ అరసికొనుచు ” అను టెందులకు? అరయుచు ననినఁ జాలును.

౧౨॥గీ. పవలు చెయివట్టి పిలిచినఁ బలుక కట్టి

చాన నమవస చీఁకటిలోన నీలి

చీరఁ గట్టినతటి సన్నఁజేయు వెఱ్ఱి పగిది ”    ౩ ఆ ౬౨ శ్రవ.

ఇందలి “ నీలిచీర కట్టిన తటి ” నను ప్రయోగము నిరర్థకము. “ప గలు చెయివట్టిలాగిన రానిదాని నమవస చీఁకటిలోఁ గనుసన్న చేసెనఁట!” అని లోకోక్తి.

౧౩॥సీ. తనకుఁ దానై వండుకొని తిన్నదద్ది యీ

న్నంబు గాదద్ది సున్నంబు గాని ”    ౩ ఆ ౭౯ శ్రవ.

నాల్గు పాదముల యందు “ నది, యది ” యని రెండేసిసాఁడవ్వులు ప్ర యోగించినారు. అం దొక్కొక్కటి పడికట్టు రాళ్లలోఁ జేరుచున్నది.

౧౪॥చ. ...మఱవని ప్రేమలా? తలఁపుమర్మములా? వెలలేనిముద్దులా?

యెఱుపదిమందిదైనసరియా? మఱిమూకరియాన యానికన్ ”

౫ ఆ ౩౯ శ్రవ.

అఱువదిమంది యనునది పడికట్టు రాయి. మఱియుఁ గరియాన యూ నకు ననుదానిలోనొక యాన శబ్దము గూడ నట్టిదే.

## అ న ర్థ్య ము లు.

### పా ణి గృ హీ త.

౧ ,,ఉ. నా నిందన వీధి నేగు తఱి నిక్క గనుంగొని" ౨౫ఆ౧౫పాణి.

౨ ,,సీ. విబ్బోకవతి గబ్బి గుబ్బదోయినిఁ జూడ
మతిమాలి బతిమాలు యతియు రతికి" ౨౫ఆ౭౨పాణి.

౩ ,,గీ. ముగగు కాలున జాతిలోఁ బోడము పలుగులు" ౬౫ఆ౧౩పా.

### శ్రవణానందము.

౧ ,,తగునా? సిరి వాడ రేవు మా! వేంకట రత్న మంత్రికి" ౧ఆ౨శ్రవ.

౨ ,,ఉ. కాంతల మాట నమ్మికొని కంతునికిం గడు లోఁకువై తదీ
యాంతర భావముల్ దెలియ కైనరుబోజ్జయటంచు నుబ్బుచుం
గ్రొంత వివేకులైన మది నీ విషయంబు పరీక్ష సేయఁగా
నెంతయు బుద్ధ నమ్ముకొని యేఁటను బడ్డ విధమ్ము గాదొకో"
౩ ఆ ౭౫ శ్రవ.

౩ ,,చ. కవు లొనరించు గ్రంథములఁ గాంచిన వారలె మెక్కుడో నన
జ్ఞవరుల మించు నిక్కడరుగా!" ౪ ఆ ౩౦శ్రవ.

౪ ,,సీ. ,,మానుసేమొకో సిగ్గు చోటు" లఱచును మధ్య
మధ్యఁ గొంగటి కొక్కమాఱుఁ జేరుఁ

„గోపగించునో" యంచుఁ గుల్కు గుబ్బల మధ్య
మధ్యఁ జేతుల కొక్క మాఱొసంగుఁ
పరిహసించునో యంచుఁ బటురయమ్మున మధ్య
మధ్య నాఁపక యొక్క మాఱు పెనఁగు

* * * * * * *

గీ. ముద్దు లిడి యొడ లెఱుగమి మోవి గొఱుకు
బదులు తీర్చెనె యని చేతఁ బట్టు జొమ్ము
రాజ్య మిది నాది యంచు గర్వమ్ము చూపు" ౪ అ ౧౦౩ శ్రవ.

౫ „మ. నన్నును నిర్లజ్జునిఁ జేసి వేశ్యా గృహముం దూర్పంగ నీకొప్పనే?
౫ అ ౨౧ శ్రవ.

౬ „సీ. సురతమ్ము నం దనాగరము గల్గియు నాద
రమ్ము లేదని చెప్పరాని దాని" ౫ అ ౩౮ శ్రవ.

౭ „చ. „వ్రతమును బాడు చేసి నను వంచనఁ జేసితి వెంత దానవే?
యతివరొ"యన్నమాటకు హాహా!యని నవ్వుచు„ముద్ర వైచియుం
చితిరె? బిగింపు మాట లిఁకఁ జెప్పకుఁ డంచు వచించు నాఁటి నీ
చతురత నేఁటికిన్ మదిని జల్లని వేళఁ దలంతు గోమలీ!"
౫ అ ౪౩ శ్రవ.

౮ „చ. „అలదినమందు నాస్థలమునందల కేళి గృహమ్ము నందు నా
సలుగని వారసీసురత సౌఖ్యము దేలిన నాఁట నుండియున్
గులపతి మోము గన్గొనుటకున్ మన సొగ్గను „అంతసాగఁబెం
డిలి యిఁక నేల?" యంచును బలించెడి పెద్దల నోరు క్రొవ్వనే?
౫ అ ౪౪ శ్రవ.

౯ „చ. మమత దలిర్పఁగానుపరి మన్మథ కేళిని గూడు వేళ „నో
రమణిరొ నన్నుగూడి యిటు అంతులుసేయఁగ నీకుఁ జెల్లెగా

క మహిని దేనికో" యనిన "గాకమతేమిది నాదు పూర్వపు
ణ్యామని వేచిఁ చు నీను వచనంబులు నా మది నాటకుండునే?"

౫ ఆ ౪౮ శ్రవ.

౧౦. చ. సముఖమునఁ జేర వచ్చి బిగి చన్నులఁ గ్రుచ్చి కవుంగలించి ప్రా
యము తెమిఁ జూపుచుం దమలపాకుల చిల్కలు నోటఁ బెట్టుచున్
గమకము మీఱ నన్ను పరతల్పమున పోలఁగఁ జేయునట్టి భ
ర్గముగ నాటిరోజులిఁక రావిఁక రావిఁక రావు నెచ్చెలీ! "

౫ ఆ ౫౧ శ్రవ.

ఈ పద్యముల యందలి యసభ్యములను మేము వ్యాఖ్యానము సేయఁ జాలక చదువరులకుఁ దెలియుట కా యసభ్యముల క్రింద గీతలు గీసితిమి. వీరి కవనమునం దీ యసభ్యము లొక లెక్కలోనివి గావు. వీరొక మహా [illegible] త్మకూరు రాజాగారి చెంత—

సీ. చెప్పులునుం జవరాలి చిన్నారి పొన్నారి
ముద్దుపలుకులకున్నె మొగము వాచె
గన్నులారనఁబోడి చిన్ని వన్నెల మోము
మునుపు చెయ్వులకున్నె మొగము వాచె
జేతులా నాల్గంటి జిగ్గు బంగరు రంగు
పొగరు గుబ్బలకున్నె మొగము వాచె
నాలుకా వగలాడి డాలునుం జిగురాకు
మోవి తేనెలకున్నె మొగము వాచె
గీ. [illegible] నా ముద్దు సుద్దుల మించుబోడి
సొగసు కీల్జడ వేట్లకై మొగము వాచెఁ
బోయి వచ్చెదమయ్య నీ పున్నెమాయెఁ
బంపు [illegible] యాత్మకూరి స్వామి వేంక ౫౮ పు. నానారాజనం.

అనియు, మఱియొకసారి పోలవరము రాజుగారి చెంత—

శా. పాకన్ వాసమొనర్చు టొక్క టటుపై భార్యా సమాయోగ మె
ట్లో కాలమ్మును గడ్పుచుండుటకునై యూహింపఁగానంతి వ
ర్షా కాలమ్మరుదెంచె నిపయి నుపేక్ష జేసినన్ గోడలే
వీఁకన్ నిల్చును? కృష్ణరాయ నృపతీ! వేవేఁ గటాక్షింపవే!

౮౧వ పుట నానారాజ సందర్శనము.

అనియు, వేఱొకతఱి మందసా రాజుగారి చెంత--

శ్లో. దేశోదూరతరో యువావ్యహమహో! వృద్ధాగురూ గేహినీ
నూత్నాయంచ ఋతుర్హిమప్రచురపహోష్యత్రసీతిశ్శ్రమాత్ ।
పిద్యాజ్ఞాన వతశ్చ దేవభవతః కింవక్తు మీహామహే
భావ్యంబుద్ధి మతా పరేంగిత విదా శ్రీ మందసా భూపతే!

౧౬వ పుట నానారాజ సందర్శనము.

(దేశము దూరము. మేము యౌవనులము. తలిదండ్రులు వృద్ధులు. భార్య నూతన. (అనఁగాఁ గ్రొత్తగాఁ గాఁపురమునకు వచ్చినది) ఇది హేమంత ఋతువు. ఈ హేమంతమును గూడ శ్రమతో నిటఁ గడపితిమి. (మా కష్టమును) పరేంగిత జ్ఞాన ధురీణుఁ డగు బుద్ధిమంతు డూహింప వలెను గాని పండిత రాజులగు మీకు మేమేమి చెప్పఁగలము?)

అనియు వ్రాక్రుచ్చినారు. మహారాజుల పేరోలగమ్మున నిట్టి పద్యముల నిస్సంకోచముగాఁ జెప్పిన వీరికిఁ పై యసభ్యము లసభ్యములుగాఁ గాన్పింపక పోయినఁ బోవుఁ గాక. కాని సరస ద్విచార దక్షులగు వారికి మాత్ర మివి యసభ్యములై కర్ణపుట విదారణమును మనఃఫలక విభేదనమును గావింపక మానవు.

## ఔచిత్యభంగము.

ఔచిత్యమును గుఱించి వీ రించుకంతయైన శ్రద్ధ వహించినట్లు కనపట్టదు. బాగుగఁ బరిశీలింప నౌచిత్య మను దానిని గవిత్వము సెప్పుటలోఁ బాటింపవలయునని సంగతి వీ రెఱుంగ నట్లు తోఁచుచున్నది. ఈ రెండు గ్రంథములలోఁ బాణిగృహీత మిన్నయై యున్నది. దీని యందలి యౌచిత్యభంగములను మేము ప్రదర్శింపఁ జాలకున్నారము. ఈ గ్రంథమునందలి యౌచిత్యభంగములను బ్రదర్శింపఁ బూనుట గ్రామ్య భాషలో వ్రాయఁబడిన గ్రంథము నందలి వ్యాకృతి భ్రంశములను సవరింపఁ బూనుట వంటిది. కావున దీనియెడల నౌదాసీన్యమును వహించి నందులకుఁ బాఠక మహాశయులు మమ్ము మన్నింతురు గాతె.

## శ్రవణానందము.

ఇందలి కథానాయకుఁడు శ్రీవైష్ణవుఁడు. పండిత రాయఁడు. మహాకవిరాజు. "సమస్తరాజ మకుటీ మణి రంజిత పాదుఁడు" "వితతయశుండు" అతని నెంత పొగడవలెనో వీరంత పొగడినారు. కాని వెంటనే---

గీ. నక్క పొదరిల్లు పంచాననంబు కరణి
వారకామిని యిలు సొచ్చె వైష్ణవుండు
ఎన్ని చదువులు చదివిన నేమి? నీచు
లకు గురుత్వంబు వైష్ణవులకు సతంబు" ౧౭ ౧౧౧ శ్రవ.

అని యధోలోకమునకుఁ ద్రోసివేసినారు. అగ్రకులజుఁడును గథానాయకుఁడు నగు మధుసూదను నిట్లు నీచపఱచుట న్యాయ్యముగాదు. వారకాంతయైనను నూర్వశిని విక్రమోర్వశీయమున మహాకవి కాళిదాసుఁడు

వారకాంత యన లేక పోయినాఁడు. ఇది యిట్లుండ మధుసూదనుఁడు వారకామిని యిలు సొచ్చెననినపుడు చెప్పిన యుపమ సందర్భముగ లేదు. యుద్ధ సమయమున యోధుఁడు ప్రతియోధున కోడిపోయి నిచస్థలమున డాఁగినపు డుపయోగించిన యుపమయినది. కాని వీరీసంగతిని గమనింపఁ జాలక పోయిరి. మధుసూదనుఁడు విశిష్టాద్వైతియైనను పీ రాతనిని వర్ణించిన పట్టున,---

"క. ఎప్పుడు మనమునఁ దలఁచినఁ
దప్పక కడుపారఁ గన్న తల్లిం బలెఁ దా
నప్పరమేశ్వరి యాతని
కప్పుడె కనవొను బుణ్య మది యెట్టిదియో" ౧౮ ౭౩ ప్రశ్వ.

అని వ్రాయించినారు. ఇది యసంగతము.

"క. అ ప్పరమేశ్వరి యనుచో
న ప్పరమేశ్వరి యటంచు ననదర్థంబుల్
జెప్పెదరఁట! మాయురె! యటు
లెప్పలు వల్కింపనేకదా? మా తలఁపుల్ "

దీనినెట్లో విఱిచి లక్ష్మి యని యర్థము చెప్పిన నది యెట్లుండునో మేము చెప్పనక్కఱలేదు. ......లక్ష్మీ సహస్రనామ స్తోత్రాదుల యందుఁ గల యిట్టి శబ్దములు విశేషణ పర్యవసాయులు గాని విశేష్యములుగావు. విష్ణు సహస్రనామము లందు "శివాయనమః, శర్వాయనమః" అనికలదు. దానం జేసి శివశర్వ శబ్దములు విష్ణు పర్యాయములుగాఁ బ్రయోగించు వెఱ్ఱులుండరు గదా?"

౨౯, ౩౭ వ పుటలు. కవితా విమర్శన ఖండనము.

మఱియొకచో బాలామణి తల్లిచే,—

"క. నవనాగరికులు కొందఱు

మున గంధర్వుని బ్రవేశపెట్టినపుడు సైతము పెద్దన యెంత గడుసుద
నముగఁ బ్రవర్తించెనో పరిశీలింతురుగాత.

వీరు మఱియొకచో,—

“చ. రవిమెఱుఁగాయె నక్కలువ రాయనికన్న, నిదేమి పాపమో
పవనునికన్న నా మదికిఁ బావకుఁడే మెఱుఁగాయె, నక్కటా!
శివ శివ! వేయిమాటలికఁ జెప్పఁగ నేటికి! జిత్తజాత సం
భవమగు నా యవస్థ భగవంతుఁ డెఱుంగును నే నెఱుంగుదుర్.”

౪ ఆ ౩౩ శ్రవ.

వైష్ణవియగు బాలామణి మధుసూదనాచార్యున కుత్తరము వ్రాయుచు శివ శివా! యని వ్రాసినది. ఇదిన్యాయమా? మఱియు నిందలి “ భగవంతుఁ ” డను శబ్ద మీ సందర్భమున నప్రయోజ్యము. ఇది యిట నసభ్యమైనది.

వీరు శుద్ధ విశిష్టాద్వైతమతస్థుఁ డగు మధుసూదనుఁడు పరమేశ్వరోపాసకుఁ డనినారు. శివుని వినుతింపించినారు. అట్టియెడల నిదియొక గొప్ప వింతయా?

వీరి యన్యాయ్యపు వ్రాఁత లింక ననేకములున్నవి. కాని దిక్ప్రదర్శనముగఁ జూపిన యీ దోసములను బట్టి యవి యూహించుకొనుటకు సుగమములే. అయినను, ప్రకృతముతో సంబంధింపక పోయినను వీరి బంగారపు వ్రాఁత నింకొకదాని నుదహరించి యీ యౌచిత్య భంగ ప్రకరణమును విరమించెదము.

“సీ. ఎండ కోర్చిన పెద్ద యిల్లు చేరని బోటి
చేరివాకిలి తూరఁ జేయనేర్చె
నెంత వేఁడిన మొగం బెత్తనేరని చాన
తొత్తి చిర్నగవు పల్కొత్త నేర్చె

నింద మంచను విడెమ్మోయ నేరని లేమ
యిచ్చి వాతెఱ యాన నీయ నేర్చె
చెయి వట్టి లాగిన సెజ్జ యంటని గోల
యంటి తోఁ బన్నుంట యనియు నేర్చె
గీ. ముట్టినంతన ప్రాన్పుకు ముగ్ధ రాలు
ప్రాన్పడక వీలొసఁగ నేర్చె రతి కొకింత
యారా! యేరీతి మాటెఁ జేతోంతరంబు
నాతి కన్నరికమ్ము రెండవ దినమున.

3 ఆ ఉ 2 లక్షణా పరిణయము.

అని వీరు వ్రాయించినారు. ఈ నాతి మద్రపురాధీశ్వరుండును, క్షత్రియకుల శేఖరుండు నగు బృహత్సేన ధరాకాంతుని యనుంగుఁ గూఁతురు. భగవంతుఁడగు శ్రీకృష్ణుని ముద్దులభార్య. అగు లక్షణకు వీరు కన్నెరిక మాయెనని వ్రాసినారు. కటకటా! ఎంతఘోరము! ఏపద మెట్టి సందర్భముల యందుఁ బ్రయోగింప వలెనో వీరి కింత చక్కఁగఁ దెలియును.

# ప రి శి ష్ట ము.

పాఠక మహాశయులారా!

గ్రంథము ముగింపక పూర్వము మీతో నొక విషయమును గురించి యించుకంత చెప్పికొన వలసి యున్నది.

ఈ గ్రంథముల యందు దోషము లింతమాత్రమే కలవనియు వ్యాకరణాది దోషము లిన్నిమాత్రమే కలవనియు మీరు తలంపవలదు. అప్రస్తుత ప్రశంసలు, విభక్తి చ్యుతులు, వచన చ్యుతులు, ప్రక్రమ భంగములు. ఛందో భంగములు, గ్రంథ చౌర్యములు మున్నగున వనేకములు గలవు. కాని వాని నన్నిటిని విమర్శించిన గ్రంథమింకను బెద్దదియైపోవునని మానితిమి. వ్యాకరణా ద్యపభ్రంశములు పూర్ణముగాఁ బ్రదర్శింపమికిఁ గూడ నిదియే కారణము. వీరి కవిత్వము నందలి ముఖ్యదోషములను దిక్ప్రదర్శనముగ మాత్రము చూపితిమి.

కావ్యము వ్రాయుట యనినఁ బైపై పనిగాదు. దానిలోఁ జాలఁ గష్టమున్నది. మహా కవులు కాళిదాసాదులు కూడఁ బ్రమాదముల పాలయిరి. కాని వీరు మాత్రము,—

*" సత్కావ్య నిర్మాణ చాకచక్యంబన్న
షడ్రసోపేత భోజన " మనికొనిరి.

---

* ౧౧౭వ పుట. నానారాజ సందర్శనము.

శ్రీ

# కళాభివర్ధనీ గ్రంథమాల.

౧౯౧౯ లో స్థాపితము.

ఇందు నవలలు, దేశ చరిత్రములు, మహా పురుషుల జీవితములు వ్రాయుచు పరిమాణమునకు తక్కువ కూలికో బైండు చేయించి ప్రకటింపఁ బడును.

ఈ గ్రంథమాలలో నిదివఱలోఁ బ్రకటించిన గ్రంథముల నన్నింటిని గొనుచు నిఁక ముందు ప్రకటింపఁ బోవు గ్రంథముల నన్నింటిని గొనుటకు నొప్పుకొను వారు శాశ్వతపు చందాదారులు.

శాశ్వతపు చందాదారులకు నీ గ్రంథమాలలోని గ్రంథము లన్నియు నంచె కూలి మేమే భరించి నూరు పుటలకు ౦-౫-౦ చొప్పున నిచ్చెదము. ఇతరులకు నీ పుస్తకములు అంచె కూలి గాక నూరు పుటలకు ౦-౧౦-౦ చొప్పున నీయఁబడును.

అనుబంధ గ్రంథములను చందాదారుల కుచితముగ నిచ్చెదము.

శాశ్వతపు చందాదారులు సొమ్ము మొదట నీయ నక్కఱ లేదు. ఒక్కొక్క పుస్తక మచ్చు ముగియఁగనే అది వ్యాల్యూ పేబిలుద్వారా పంపఁ బడును.

చందాదారులు ప్రవేశ రుసుము క్రింద ౦-౪-౦ చెల్లింప వలెను. ప్రవేశ రుసుము తమ దరఖాస్తుతోఁ బంపవచ్చును. లేదా మొదటబంపు వి. పి. లోఁజేర్చి రాఁబట్టుకోఁ బడును.

ఇదివఱలోఁ బ్రకటింపఁబడిన నాల్గు గ్రంథములు దక్క నిఁక డెమ్మీలోఁ బ్రకటింపఁ బడవు.

మా గ్రంథమాలకు ౧౦ మంది చందాదారులను జేర్చువారికి నిదివఱలోఁ బ్రకటించిన నాల్గు గ్రంథములను నూరక యిచ్చెదము.

## ఇదివఱలోఁ బ్రకటించిన గ్రంథములు.

## వారకాంత. (ప్రతులు లేవు)

## వామదేవ విజయము. ౦-౬-౦.

ఇది రెండుక నాటకము. రెడ్ల చరిత్ర. కథా కల్పన మత్యద్భుతము. రఙ్గ సంభాషణము విని తీరవలెను. వీర రస పరిప్లుతము. రెడ్ల శౌర్య మిందుఁ జక్కఁగఁ బ్రదర్శింపఁ బడినది.

## సాహసిక రాజపుత్రిము. ౦-౬-౦.

ఇది యొక చరిత్ర విషయిక నాటకము. ఉదయపుర రాణా మీఁది కక్బరు దండెత్తి వచ్చుట. రాణీ యను రామాబాయి అక్బరుని యుద్ధమునకుఁ బిలిచినప్పుడు చదివిన పద్యము లెల్ల వినితీరవలయును.

## పాణిగ్రృహీతా శ్రవణానంద శృంఖల. ౦-౬-౦.

ఇది తిరుపతి వేంకట కవుల పాణిగృహీతకును శ్రవణానందమునకును విమర్శ గ్రంథము. నిష్పక్షపాతముగ వ్రాయఁబడినది. అనేక విధ దోషము లిందు ఖండింపఁ బడినవి. ఇవి విద్యార్థులకు నిర్దుష్టాంధ్ర సాహిత్యమును, కవులకు నిర్దుష్టమును సరసమును నగు మృదుశైలిని, బండితుల కపారామోదమును గలిగించును. ప్రతి దినము ను జెక్కు దరఖాస్తులు వచ్చుచున్నవి. మించిన దొరకదు.

## గుణమంజరి. ౦-౩-౦.

షండుఁ గామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యము లను షడ్గుణము లు వర్ణింపఁ బడినవి ఇట్టి గ్రంథ మేభాష యందును లేదు. ఇది కథా సంబంధ మింత మాత్రమును లేక పోయినను జక్కని యొక నవల వలె నుండును. మృదు మధుర శైలి. ఆ యా విషయము లతి స్వాభావసిద్ధముగను, నతి విస్పష్టముగను వర్ణింపఁ బడినవి. త్వరపడనిఁ గాని ప్రతులు చిక్కవు.

రు ౦-౬-౦ లకు తక్కువ వి. పి. చేయఁబడదు.

మా చందాదారులకు అంచె కూలితోఁ బై నాల్గు గ్రంథములు ౧-౦-౦.
ఇతరుల కంచె కూలి తో ,, ౧-౪-౦.

రాఁబోవు గ్రంథము.

## మిథునానురాగము.

ఇది యాత్మనృతి మగ్ని చరిత్ర విషయిక నవల. రంగుల పటము లుండును. చక్కని కాలికో బైండు. చదవ నారంభించిన దుద ముట్టు వఱకు విడువరు. అన్ని విధముల బంకించంద్రుని గ్రంథములతో సరితూఁగును.

తయారగుచున్న గ్రంథములు,—ఇంగ్లండు దేశచరిత్ర. భూగోళశాస్త్రము.

వలయువారు,— మానేజరు, కలాభివర్ధని,

రాయవరము, కోట రామచంద్రపురం పోష్టు, గోదావరి జిల్లా. (అని వ్రాయవలెను)

# ఆంధ్ర ప్రచారిణీ గ్రంథ నిలయము.

నిడదవోలు--కృష్ణా జిల్లా.

## ఇందు వెలువడిన నవలలు.

| | చందాదారులకు. | ఇతరులకు. |
|---|---|---|
| దుర్గేశనందిని | 0—12—0 | 1—0—0 |
| వసుమతీ వసంతము | 1—0—0 | 1—8—0 |
| లలిత చంద్రహాసము | 0—10—0 | 0—14—0 |
| మృణ్మయి | 1—0—0 | 1—5—0 |
| సీతారామ | 1—0—0 | 1—8—0 |
| నూర్జహాను | 1—0—0 | 1—8—0 |
| రాజసింహ | 1—0—0 | 1—8—0 |
| మాధవీలత | 1--0--0 | 1--5--0 |
| మృణాలిని | 1--0--0 | 1--5--0 |
| దురదృష్టవంతుఁడు | 1--0--0 | 1--8--0 |
| విష వృక్షము | 1--0--0 | 1--5--0 |
| రాధారాణి | 0--3--0 | 0--4--0 |
| యుగళాంగుళీయకము | 0--3--0 | 0--4--0 |

ఇందు రెండు మాసముల కొకటి చొ॥ కాలికో బైండుతో ముద్దుల మూటకట్టు గ్రంథములు వెలువడుచుండును. 100 పేజీలకు రు0—6—0 చొ॥ వెల యేర్పరచి చందాదారులకుఁ బంపుచుందుము. ఎంత పెద్ద గ్రంథమైనను రు 1—0—0 కు మించియుండదు. ఇందు శాశ్వత చందాదారులుగాఁ జేరు వారికి మా యనుబంధ గ్రంథమాలికా గ్రంథములన్నియు దిగువ వ్రాసిన రీతిని మిక్కిలి చౌకగానీయఁబడును.

## అనుబంధ గ్రంథమాల.

అతి మనోహరంబులును, రసవంతములును, నీతిదాయకంబులు నగు చిన్న చిన్న నవలలను ముద్రించి మన యాంధ్రప్రచారిణీ గ్రంథమాలిక కనుబంధములుగాఁ బ్రకటించుచున్నాము. ఈ నవలలన్నిటిని జనసామాన్యమునకంతకు నందుబాటుగా నుండునట్లు స్వల్పమూల్యమునకుఁ బంపుచున్నాము. ఇందును మా చందాదారుల కి

ఇతరులకిచ్చు వెలకంటె తగ్గించియిచ్చుచున్నాము. మా గ్రంథమాలికా గ్రంథములతోఁబాటు వీనినిగూడఁ బంపుటకనువుగానుండుటచే నీగ్రంథములకును మా చందాదారులు పోస్టేజి చెల్లింపవలసిన యావశ్యకత యెంత మాత్రమును లేదు. ఈ నవలలు రు 0—2—0 లు మొదలు రు 0—8—0లు వఱకును ఇతరులకును, రు0—1—6 మొదలుకొని 0—6—0 వఱకును మా చందాదారులకును దొరకుచుండును. చందాదారులు కానివారు పోస్టేజి ప్రత్యేకముగా భరింపవలసియుండును. ఈనవల లెన్నటికిని రు 0—8—0 లు వెలకుమించియుండవు. 200 పేజీలున్నను మా చందాదారులకు రు 0—6—0 ల వెలకుమించియుండవు. ఈ నవలలు క్రౌను 8 పేజీల సైజునను డెమ్మీ 12 పేజీల సైజునను వెలువడుచుండును.

మా చందాదారులలో నీ చిన్ని నవలలను కోరువారు మాకు ఆర్డరును పంపిన యెడల నప్పటికిఁ దయారైన యనుబంధములను పెద్దనవలలతోఁ గలిపి పంపుచుందుము. కాబట్టి కావలసినవారు మాకు వెంటనే ఆర్డరులు పంపించవలయును.

ఇందు ప్రకటింపఁబడిన నవలలు.

| | చందాదారులకు | ఇతరులకు |
|---|---|---|
| మాలతి | 0—1—6 | 0—2—0 |
| ప్రభావతి | 0—2—0 | 0—3—0 |
| కమలాకాంతుఁడు | 0—1—6 | 0—2—0 |
| లలిత | 0—2—0 | 0—3—0 |
| సాధన | 0—5—0 | 0—7—0 |
| నీరద | 0—5—0 | 0—7—0 |
| పరిమళ | 0—6—0 | 0—8—0 |
| కోహినూరు | 0—6—0 | 0—8—0 |
| ఉన్మాదిని | 0—2—0 | 0—3—0 |
| లీల | 0—3—0 | 0—4—0 |

తెలియవలయు,—

సెక్రటరీ. ఆంధ్రప్రచారిణీ గ్రంథ నిలయము,
నిడదవోలు, కృష్ణా జిల్లా.
అని వ్రాయవలయును.

N. RAMANUJASWAMI, B. A., B. L.,
*President.*

T. DHARMA ROW, B. A.,
*Editor.*

# "వేగుంచుక్క" గ్రంథమాల.

( Established on 12th December 1911 in honour of the Delhi Coronation Durbar. )

బరంపురము, గంజాం జిల్లా.

1. శాశ్వతపు చందాదారుల రీతిని గ్రంథము లమ్మఁబడును.

2. ప్రవేశరుసుముగ నాల్గణాలనిచ్చి, మేము ప్రచురించు గ్రంథములనెల్లఁ బుచ్చుకొనుచుండువారే శాశ్వతపు చందాదారులు. ఏదేని యొక్క గ్రంథము పుచ్చుకొననిచో, నట్టివారు శాశ్వతపు చందాదారులు కారు.

3. శాశ్వతపు చందాదారులకు వత్సరమునకు మూఁడు గ్రంథములును పోస్టేజీ కాక రెండు రూపాయలకును, మరియు నొక యనుబంధ గ్రంథమును ఉచితముగ ( వత్సరాంతమున ) నీయఁబడును.

4. శాశ్వతపు చందాదారులగువారు, వత్సరపు చందాయగు రెండు రూపాయలను ( పోస్టేజీలుకాక ముందుగ నీయవలెనను నిబంధనలేదు. మేము ప్రచురితగ్రంథముల వి.పి.గా నంపినప్పుడెల్ల వానిని తిరుగఁగొట్టక పుచ్చుకొనుచుండినఁ జాలు.

5. శాశ్వతపు చందాదారులు ప్రవేశరుసుము నాల్గణాలను ముందుగనీయనిచో, దానిని, వారికి వి పి పంపు మొదటి గ్రంథముల ఖరీదు, పోస్టేజీలతోపాటు, రాఁబట్టుకొందుము.

6. ఏదేని కొంతకాలము మా పుస్తకములఁ బుచ్చుకొని, పిమ్మటమాని, తిరుగఁ బుచ్చుకొనవలెనన్నచో వారుతిరుగఁ బ్రవేశరుసుమునిచ్చి, శాశ్వతపుచందాదారులై, మున్ను గైకొనని గ్రంథములఁ గొనవలెను.

7. శాశ్వతపు చందాదారులగు స్త్రీలుగాని, సమాజములుగాని ప్రవేశరుసుము నీయనక్కఱలేదు.

8. మా గ్రంథములకు వత్సరపుచందా మిక్కిలితక్కువగా రెండురూపాయలే యగుట పోస్టేజీలు వారే భరించవలెను.

## ఈ గ్రంథమాల స్థాపించుటలో మాముఖ్యోద్దేశములు.

1. ఆంధ్రభాష యిదివరకవలంబించని కొన్ని నూతన మార్గముల ననుసరించి, గ్రంథముల రచింపించి, భాషామతల్లికి నూతనాలంకారముల సమకూర్చుట.

2. అపూర్వకవికృత గ్రంథములఁ బ్రచురించుట.

3. ఆంగ్లేయభాషాగ్రంథరచనాసామర్థ్యము గలవారిచేతను, పండితకవులచేతను, గ్రంథములను వ్రాయించి యేతన్మాలయందు గ్రంథకర్తలకు ప్రోత్సాహము నొసగుట.

4. ఈ సమాజము యొక్క వత్సరలాభమునందు ౧౦ంత వేరు పఱచి, సహాయావశ్యములయిన యాంధ్ర సమాజములకు శక్తివంచన లేకుండ, మాకు సాధ్యమైనంతవరకు, ద్రవ్యసహాయము నొసగుట

## గ్రంథ రచనా నియమములు.

1. (i) ప్రకృతి వర్ణనలు (Description of Nature)
   (ii) స్వభావనిరూపణము (Charactersation)
   (iii) స్వభావోన్మీలనము (Developmnt of character)
   (iv) నూతనకల్పనలు (New ideas)
   (v) చరిత్రవిషయిక చిత్రములు (Historical Beauties)

మొదలగు విశేషములచే విరాజిల్లుచు జనబాహుళ్యమునకు ప్రయోగించు నవలలు, నాటకములు, ప్రబంధములు, జీవచరిత్రములు, భాషాంతరీకరణములు, మొదలగు గ్రంథములను ప్రచురింతుము.

2. సాధారణముగ గ్రంథమునందు దేదేని యొకానొక చమత్కారవిశేషము లేనిదే మేము ప్రచురింప సమకట్టజాలము.

## సాధనవిధానములు.

1. మా పుస్తకములుగొని చదువుచుండు శాశ్వతపు చందాదారుల సంఖ్య వృద్ధి కావలెను. 2. పోషకులును, రాజపోషకులును, దమ కర్తృత్వసృష్టిచే నభిమానించుచుండవలెను. 3. పండితకవులు, గ్రంథకర్తలు, దయయుంచి మాకు ప్రచురణార్థమై గ్రంథములొసగుచుండవలెను. ఈ మొదలగు సహాయము ప్రియమైనదికావలెను.

## శాశ్వతపు చందాదారుల నమకూర్చువారికి ప్రోత్సాహము.

1. మా గ్రంథమాలకు ఐదుగురు శాశ్వతపు చందాదారుల నమకూర్చువారికి వేయి జాక్కి యొక్క రెండవ మరీచియగు, "వాడే వీడు" అను రూపకనవల నుచితముగ నిత్తుము. పదుగురను జేర్చువారికి నొకవత్సరము ప్రచురించు గ్రంథముల నుచితముగ నిత్తుము. పదునైదుగురిను జేర్చువారు మా గ్రంథమాలకు శాశ్వతముగ నుచితపు చందాదారులగుచున్నారు.

2. ఇరువది యైదుగురుకన్న నెక్కువగ జేర్చువారికి, మేము వారు బహుమానమునిత్తుము.

3. ఏఁబదికి మించిన చందాదారులఁ జేర్చువారు మా సమాజమునకు, వారిష్టపడినచో పోషకు లగుచున్నారు.

4. శాశ్వతపు చందాదారులను సమకూర్చు సామర్థ్యముగలవారు, ఏజంట్లుగాఁ బనిచేయఁగోరినచో, వారికిఁదగిన కమీషను గాని, జీతముగాని, యీయఁబడును.

5. తాము సమకూర్చు శాశ్వతపు చందాదారులు మా గ్రంథములనెల్లఁ గొను వారుగా నుండవలెను.

## ప్రచురింపఁబడిన గ్రంథములు.

ఉషఃకాలము (The Dawn)--కలభాషిణి యనుపేర నాంధ్రభాష, స్వీయచరిత్రఁ జెప్పుచుండినటుల వ్రాయఁబడిన యాంధ్రభాషాచరిత్రి. సంపాదక ప్రణీతము. 282 పేజీలు గలిగి, "పెపర్ వైటు" కాగితముపై ముద్రింపఁబడిన వచనకావ్యము. వెల చందాదారులకు 0-14-0. ఇతరులకు 1-8-0. పోస్టేజీకాక.

వాఁడే వీఁడు (This is He)-అపూర్వమగు నిరూపక నవల. ఆంధ్రభాష యిదివఱకెన్నఁడెఱుంగదు. దీనిఁ జదువ బ్రారంభించినచో ముగించువఱకు మూయ వనసొప్పదు. కార్యదర్శి ప్రణీతము. కథా సందర్భానుసారము వేయఁబడిన 'హాఫ్ టోన్ బ్లాక్' కలిగి 272 పేజీలుగల చిత్రమగు వచన ప్రబంధము. వెల చందాదారులకు 0-12-0 ఇతరులకు 1-2-0 పోస్టేజీకాక.

ప్రేమము (Love)— ఇది యొక వాస్తవ విషయము ననుసరించి వ్రాయఁబడిన సవిషాదనాటిక. చరిత్రావిషయికమై, సంఘసంస్కార సంబంధికమై విరాజిల్లుచు, షేక్స్పియర్ మహాకవినాటకఫక్కీ ననుసరించి, వ్రాయఁబడిననాటకఁ బెక్కుండ్రచే వినుతి గాంచినది. (అచ్చులో నున్నది) వెల చందాదారులకు 0-6-0 ఇతరులకు 0-9-0 పోస్టేజీకాక.

## ఇతర విషయములు.

1. అన్యోన్యసహాయప్రకటనలకు తావొసంగుదుము. ఇతరుల ప్రకటనలకు స్థిరమగు ధరల కారుచౌక చేసి యేర్పరచినాము.

ఇట్లు, భాషాసేవకుఁడు

దేవరాజు వేంకట కృష్ణారావు.

కార్యదర్శి.

# వివేకవర్ధనీ గ్రంథమాల.

## నియమములు.

1. ఆంధ్రభాషామతల్లికి సేవఁజేయుటయే యీగ్రంథమాలయొక్క ముఖ్యోద్దేశము.

2. ఇందు ఆంధ్రభాషాభివృద్ధికిఁ దోడ్పడఁదగు నాలుగు గ్రంథములు వత్సరమునకుఁ బ్రకటింపఁబడును.

3. ఇందు ప్రబంధములు, నవలలు, నాటకములు, దేశచరిత్రలు, దేశోపకారులగు కొందరుమహనీయులచరిత్రలు మున్నగునవి ప్రకటింపఁబడును.

4. ఈగ్రంథమాలయందు ప్రకటింపఁబడు గ్రంథములనన్నింటి కొనుటకు నొప్పుకొనువారు శాశ్వతపు చందాదారులుగా నెంచుకొనఁబడుదురు.

5. శాశ్వతపు చందాదారులకు ఈగ్రంథమాలలోని గ్రంథములన్నియు పోస్టేజి మేమే భరించి నూరుపుటలకు రు 0-4-0 వంతున నిచ్చెదము ఇతరులకు ఈపుస్తకములు పోస్టేజి గాక నూరుపుటలకు రు 0-6-0 వంతున నీయఁబడును.

6. ఇందు సంవత్సరమునకు 800 పుటలకంటె నెక్కువపుటలుగల గ్రంథములు ప్రకటింపఁబడవు గాన చందాదారులకు వత్సరమునకు రు2-0-0 కంటె నెక్కుడుకాదు.

7. శాశ్వతపు చందాదారులు ప్రవేశరుసుము. రు 0-3-0 ల నీయవలెను.

8. ఈగ్రంథమాలయందుఁ బ్రకటింపఁబడు గ్రంథములన్నియు దళసరి కాగితములు, చక్కని యచ్చు, మంచి బైండు గలిగియుండును.

## ఇందు ప్రకటింపఁబడిన గ్రంథములు.

1. బుధకుమార చరిత్ర:— ఇది షట్చక్రవర్తులలో నాలవవాఁడగు పురూరవుని గురించి వ్రాయఁబడిన యైదంకముల చక్కని నాటకము. ఇందు నవరసములుఁ జక్కఁగా వర్ణింపఁబడినవి. ఇందలి పద్యచమత్కృతి చదివినగాని తనివిదీర నేరదు.

దీనివెల చందాదారులకు రు 0-7-0 ఇతరులకు రు 0-11-0.

గ్రంథకర్త వంగల చిన్నికృష్ణయ్యశాస్త్రి.

2. సత్యాబాయి:— ఇది యొక చరిత్రవిషయిక నవల. శిలాదేవుఁడను రాజద్రోహియొక్క మోసమును, సంగరాణా చక్రవర్తియొక్క ధైర్యస్థైర్యములును, సత్యానందయోగియొక్క కార్యనిర్వాహకత్వమును మొదలగు విషయములను విపులముగా వర్ణింపఁబడినవి. దీనినిఁ జదివిన పదునారవ శతాబ్ద ప్రారంభమందలి హిందూదేశము యొక్క రాజకీయ వ్యవహారములన్నియుఁ దెలియఁగలవు.

దీనివెల చందాదారులకు రు 0-6-0. ఇతరులకు రు 0-9-0.

గ్రంథకర్తలు. ఎర్. వెంకటప్పయ్య, టి. కేశవరావు.